
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 07-11-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 308 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



ట్రంప్ విజయం

ఉత్కంఠగా సాగిన అమెరికా అధ్యక్ష ఎన్నికలు

ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై స్పష్టమైన ఆధిక్యత



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి, దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై ఆయన స్పష్టమైన ఆధిక్యతను కనబరిచారు. దీంతో ట్రంప్ 47వ దేశాధ్యక్షుడిగా, రెండోసారి శ్వేతసౌధంలో అడుగు పెట్టబోతున్నారు. విజయానికి అవసరమైన 270 ఓట్లను ఆయన సునాయాసంగా సాధించారు. స్వింగ్ రాష్ట్రాలలో ట్రంప్‌దే పైచేయి అయింది. కడపటి వార్తలు అందేసరికి ట్రంప్‌కు 279, హారిస్‌కు 223 ఎలక్టొరల్ ఓట్లు వచ్చాయి. కాగా సెనెట్‌లో కూడా రిపబ్లికన్లు ఆధిక్యత సంపాదించారు. ట్రంప్ విజయంతో అమెరికా డాలర్ విలువ పెరిగింది. బిట్‌కాయిన్ రికార్డు స్థాయికి చేరింది. అనేక ఈక్విటీ మార్కెట్లు ముందంజ వేశాయి. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌ను పలువురు ప్రపంచ నేతలు అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్, జోర్డాన్ రాజు అబ్దుల్లా-2, జింబాబ్వే అధ్యక్షుడు ఎమ్మెర్సన్ మ్నాంగాగ్వా, ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ...6లో

యుద్ధాలు ఆపుతా

అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

ఫ్లోరిడా: యుద్ధాలపై తనకు ఆసక్తి లేదని, కొత్తగా యుద్ధాలు ప్రారంభించనని, వాటిని ఆపుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత మద్దతుదారులను ఉద్దేశిస్తూ ఆయన ప్రసంగించారు. తన రెండవ పరిపాలన అమెరికాకు స్వర్ణ యుగాన్ని తీసుకొస్తుందన్నారు. ఈ దేశానికి బలమైన, శక్తివంతమైన మిలిటరీ కావాలని, కానీ ఆ సైన్యాన్ని యుద్ధాలకు వాడకూడదని అన్నారు. తన మొదటి దశలో 2017 నుంచి 2021 వరకు యుద్ధాలు లేవని, అమెరికా ఎటువంటి కొత్త సమస్యల్లో తలదూర్చలేదని ...6లో

భారత్‌కు దెబ్బే

వాహన, వస్త్ర, ఫార్మాపై అధిక సుంకాలు

దేశీయ సరుకులకు తీవ్ర పోటీ

హెచ్1 బి వీసా నిబంధనలు కఠినతరమే

నిపుణుల అంచనా



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నిక కానున్న నేపథ్యంలో భారత పారిశ్రామిక రంగంలో ఆందోళన నెలకొంది. అమెరికా కొత్త ప్రభుత్వ తొలి ఎజెండాలో ఆటో మొబైల్స్, వస్త్ర, ఔషధ పరిశ్రమ వస్తువులపై దిగుమతి సుంకాలు భారీగా పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే భారతీయ ఎగుమతిదారులు అధిక కస్టమ్స్ సుంకాలను ఎదుర్కోవలసి ఉంటుందని వాణిజ్య నిపుణులు విశ్లేషిస్తున్నారు. హెచ్-1బి వీసా జారీ నిబంధనలను కూడా ట్రంప్ కఠినతరం చేయవచ్చు. అదే జరిగితే భారతీయ ఐటీ సంస్థల ఖర్చులు, వృద్ధిపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు. భారత ఐటీ ఎగుమతి ఆదాయాల్లో 80 శాతానికి పైగా యుఎస్ నుంచే వస్తున్నాయి. వీసా విధానాలను కఠినతరం చేస్తే ఈ రంగం ఒత్తిడిని ఎదుర్కోనుంది. భారత అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా అమెరికా ఉంది. ఐటి సేవల్లో 190 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యం నమోదవుతోంది. చైనా సహా భారత్‌పైనా ట్రంప్ అధిక సుంకాలను వేసే అవకాశాలున్నాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవా పేర్కొన్నారు. భారత్ అతిపెద్ద సుంకాల దుర్వినియోగ దేశమని 2020లో ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండో దఫా గెలుపొందిన ట్రంప్ మరోమారు వాణిజ్య భారాలను మోపే అవకాశం లేకపోలేదన్నారు. "ట్రంప్ ప్రభుత్వ ...6లో

నాణ్యమైన విద్యనందిస్తాం

అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాం : ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ప్రభుత్వ వసతిగృహాల విద్యార్థులు బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను కలిసి డైట్ చార్జీలు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ, అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇటీవలే 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్టు గుర్తు చేశారు. అలాగే కొత్తగా మెగా డీఎస్సీ నిర్వహించి 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మిస్తున్నాం. వచ్చే విద్యాసంవత్సరంలోపు వాటిని అందుబాటులోకి తీసుకొస్తాం.. చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయి. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణనందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. తెలంగాణ ప్రభుత్వం విద్యకు

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు

పెద్దపీట వేస్తోంది. విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకుని విద్యలో రాణించాలి" అని వారికి సూచించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నవంబర్ 14న వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయనీ, వాటికి దూరంగా ఉంటూ ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలని వారికి మార్గనిర్దేశం చేశారు సామాజిక న్యాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు, నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో సచివాలయంలో అడుగు పెట్టి, పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రామసాయం రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనగణనలో కులసర్వేను పరిగణనలోకి తీసుకోవాలి

కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్‌ను కోరిన సీఎం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశవ్యాప్తంగా 2025లో చేపట్టబోయే జనగణనలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పరిగణనలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ ...13లో

సామాన్యుల సంగతేంటి?

ధరల నియంత్రణలో బీజేపీ విఫలం



బహుళజాతి కంపెనీలకు దోచిపెడుతున్న కేంద్రం

హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరణ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం.. గతంలో అనుసరించిన ఆర్థిక విధానాలనే అమలు చేస్తూ సామాన్య ప్రజలను పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్నత విద్యా సంస్థ అయిన ఐఐటీ, పారిశ్రామిక ప్రగతికి చెందిన కంపెనీలు, వ్యవసాయానికి జీవనాధారమైన సింగూర్ ప్రాజెక్టు చిహ్నాలతో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల 'లోగో'ను తయారు చేసినట్టు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేస్తూ బహుళ జాతి సంస్థల దోపిడీకి కాపలా కాస్తున్న పరిస్థితి ఉందన్నారు. నైపుణ్యం పేరిట అప్రెంటిషిప్ విధానం అంటూ కార్పొరేట్లకు దోచి పెట్టాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ధరల పెరుగుదల భరించలేని స్థితికి ...13లో

మొదటి రోజు ఇండ్లకు స్టిక్కర్లు

సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



గ్రామాల్లో, పట్టణాల్లో సందడి వాతావరణం

కొన్ని చోట్ల సమాచారమూ సేకరణ

ప్రారంభించిన మంత్రులు, కలెక్టర్లు

అనుమానాలు అక్కర్లేదు

ఆదిలాబాద్‌లో అధికారులకు షోకాజ్ నోటీసులు

అందరికీ సామాజిక న్యాయం

అందుకే కులగణన

బీఆర్ఎస్ సర్వే ఎవరి కోసమో?

ఎందుకోసం చేసిందో? :

డిప్యూటీ సీఎం భట్టి 13లో

నవతెలంగాణ- విలేకరులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైంది. మొదటి రోజు బుధవారం ఇండ్లకు స్టిక్కర్లు అంటించారు. 9వ తేదీ నుంచి సమగ్ర సమాచారం సేకరించనున్నారు. 75 ప్రశ్నలతో 80వేల మంది సిబ్బంది రంగంలోకి దిగారు. దాంతో గ్రామాలు, పట్టణాల్లో సందడి వాతావరణం నెలకొంది. సర్వేలో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ప్రజల నుంచి సామాజిక, ఆర్థిక వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. నెలరోజుల్లో సర్వే పూర్తవుతుంది. కాగా, కొన్నిచోట్ల స్టిక్కర్లు అంటించిన వెంటనే సమాచారం ...13లో



మత విద్వేషాలు రెచ్చగొట్టారు

జార్ఖండ్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు

మోడీ, షాలపై చర్యలు తీసుకోండి : సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ డిమాండ్ 3లో..

ప్రజలపై మోడీ సర్కార్‌కు ఆసక్తి లేదు

కార్పొరేట్లకు తలొగ్గిన కేంద్రం



వ్యవసాయ చట్టాల వెనుక అభివృద్ధి చెందిన దేశాలు

దేశ వ్యవసాయ మార్కెట్ స్వాధీనానికి బహుళజాతి సంస్థల ప్రయత్నం : పి. సుందరయ్య స్మారకోపన్యాసంలో ప్రముఖ ఆర్థిక వేత్త ఉత్స పట్నాయక్

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

దేశ ప్రజలపై మోడీ సర్కార్‌కు ఆసక్తి లేదని, ఎంతసేపూ కార్పొరేట్లు, బహుళజాతి సంస్థల సేవలోనే ఉన్నారని ప్రముఖ ఆర్థిక వేత్త, ప్రొఫెసర్ ఉత్స పట్నాయక్ అన్నారు. బుధవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి.సుందరయ్య రెండో స్మారకోపన్యాసం ప్రొఫెసర్ ఉత్స పట్నాయక్ చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల వెనుక అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాలే ఉన్నాయన్నారు. తమ పౌరులకు ఆహార భద్రత కల్పించే హక్కును భారతదేశం వంటి దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు నిరాకరించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయాన్ని వైవిధ్యపరిచే అవకాశం లేకపోవడంతో, భారతదేశంలో, ఇతర ప్రాంతాల్లో వారికి అవసరమైన పంటలను ఉత్పత్తి చేసి లాభాలు పొందాలని ...13లో

ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్

నిబంధన తెలుసా?

కాంగ్రెస్, బీజేపీలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటి ప్రశ్న



మంత్రికి చెందిన కంపెనీకి టెండర్లు ఎలా ఇస్తారు ?

గౌతమ్ అదానీతో పొంగులేటి చర్చలు జరిపారు

అందుకే కేసుల్లేవంటూ ఎద్దేవా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' అనే నిబంధన గురించి తెలుసా అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... కాంగ్రెస్, బీజేపీలను సూటిగా ప్రశ్నించారు. ఎలాంటి ఆశ్రిత పక్షపాతం లేకుండా పరిపాలన చేస్తామంటూ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ...6లో

సబ్సిడీ టార్పాలిన్లు అందేనా?

వర్షాలు కురుస్తుండటంతో ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వం చెప్పినా.. రాష్ట్రంలో పలు కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు ఉంచలేదు. కొన్ని కేంద్రాల్లో ఉంచినా అవి సరిపోవడం లేదు. కోతల సమయంలో ధాన్యాన్ని ఆరబెట్టేందుకు, వర్షాల భారీ నుంచి కాపాడుకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారు. దాంతో టార్పాలిన్లకు డిమాండ్ పెరిగింది. తప్పని పరిస్థితుల్లో రైతులు డబ్బులు చెల్లించి వాటిని అద్దెకు తెచ్చుకుంటూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఎక్కువ అద్దె చెల్లించాల్సి రావడంతో ప్రభుత్వం సబ్సిడీ రూపంలో టార్పాలిన్లు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వర్షం పడిన సమయంలో ఇక్కట్లు

కొన్నిచోట్ల ప్రభుత్వం ఏర్పాటు..

మరికొన్ని చోట్ల పట్టని అధికారులు

టార్పాలిన్ల డిమాండ్‌తో అద్దెకు తీసుకుంటున్న రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం మల్హర్‌రావు మండల వ్యాప్తంగా సుమారు 9500 మంది రైతులు ఉన్నారు. ఈ ఖరీఫ్‌లో 10700 ఎకరాల్లో వరి సాగు చేయగా 4850 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే ధాన్యం కోతలు ప్రారంభయ్యాయి. పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 22 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నారు. కొండంపేట గ్రామంలో గురువారం మంత్రితో కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నారు. సుమారు 5 వేల టార్పాలిన్లు అవసరమవుతాయని రైతులు అంటున్నారు. ఇప్పటి వరకు టార్పాలిన్లు మండలానికి వచ్చిన దాఖలాలు లేవని తెలిసింది. ఈ క్రమంలో ధాన్యాన్ని ఆరబెట్టేందుకు టార్పాలిన్లు అందుబాటులో లేక రైతులు అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై ఐదారేండ్ల క్రితం ఎనిమిది ఫీట్ల పొడవు, ఆరు ఫీట్ల వెడల్పుతో మందం ఉన్న టార్పాలిన్‌లను వ్యవసాయశాఖ తరపున రైతులకు సబ్సిడీపై అందజేసింది. వాటి విలువ మార్కెట్‌లో సుమారు రూ.2500 వరకు ఉండొచ్చని తెలుస్తోంది. కాగా, ఈ టార్పాలిన్లు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి ఎంతో సౌలభ్యంగా ఉండేవి. ఇప్పుడు వాటి సరఫరా నిలిచిపోవడంతో తాము ఆర్థికంగా ...13లో



పీఎం విద్యాలక్ష్మికి ఆమోదం

ఎఫ్‌సీఐ మూలధన పెట్టుబడికి రూ.10,700 కోట్లు ఈక్విటీ

కేంద్ర మంత్రివర్గం నిర్ణయం


నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉన్నత విద్యా సంస్థల్లో చేరే ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు 'పీఎం విద్యాలక్ష్మి' పథకానికి కేంద్ర మంత్రివర్గం ...13లో

ప్రత్యేక హోదా పునరుద్ధరించండి

జమ్మూకాశ్మీర్ శాసనసభ ఆమోదం

బీజేపీ నిరసన వివరాలు 13లో



మాటే మంత్రం

- వాయిస్ కల్చర్‌పై 'సురభి' వర్క్‌షాప్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పదిమందిలో మాట్లాడాలన్నా, పాట పాడాలన్నా, నచ్చిన ప్రొఫెషన్‌లో తమకంటూ ఒక మార్క్‌ని క్రియేట్ చేసుకోవాలన్నా కావాల్సింది మాటే. ఆ మాటను పలికించే గొంతుకి గాత్రధర్మం ఉంటుంది. అదే వాయిస్ కల్చర్. ఇప్పుడు మధురమైన స్వరం... మార్కెట్లో అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సెలబ్రిటీ గుర్తింపునూ తెస్తుంది. ఈ రంగంలో అనేక అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సురభి కళాక్షేత్రం వ్యవస్థాపకులు, రేడియో జాకీ, వాయిస్ అండ్ యాక్టింగ్ ట్రైనర్ డాక్టర్ సురభి రమేష్ బుధవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎవరి వాయిస్ కల్చర్ ఎలాంటిదో తెలుసుకుంటే ఆ రంగంలో ప్రతిభను నిరూపించుకోవచ్చన్నారు. దీనికోసం సురభి కళాక్షేత్రం ఆధ్వర్యంలో వాయిస్ అండ్ స్పీచ్ వర్క్‌షాప్ సీజన్-10 నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ 14 నుంచి సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ స్కూల్ రోడ్‌లోని ఆవర్ సాక్రిడ్ స్పేస్‌లో క్లాసులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 9490423885, 6309413885 సంప్రదించాలని కోరారు.

అన్ని విజ్ఞప్తులకు ముఖాముఖి పరిష్కారం

- మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించే వేదికంగా ముఖాముఖి కార్యక్రమం నిలుస్తోందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్లు, అటవీ భూములు, ఆరోగ్య, భూమి, ఉద్యోగ, ఉపాధి సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో మంత్రి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖాముఖి కార్యక్రామనికి ప్రజలు భారీగా తరలివచ్చి విజ్ఞప్తులు చేశారు. వాటిని మంత్రి పరిశీలించి కొన్నింటిని అక్కడిక్కడే పరిష్కరించారు. సంబంధిత అధికారులకు ఫోన్లు చేస్తూ సమస్యలను వివరిస్తూ పరిష్కారాలను సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు గత పదేండ్ల కాలంలో మంత్రుల అపాయిట్‌మెంట్ దొరికేది కాదన్నారు. టీపీసీసీ సూచనమేరకు కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు తాను గాంధీభవన్‌కు వచ్చానన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ మంచి సంప్రదాయానికి నాంది పలికారని తెలిపారు. బీజేపీ నేతలు రాహుల్‌గాంధీ కులం అడుగుతున్నారని చెప్పారు. దేశంలో కులగణన చేపట్టి, అందులో భాగంగా రాహుల్ ఇంటికెళ్లి ఆయన కులాన్ని అడగాలని సూచించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా మన దేశంలో కులం ఉందని చెప్పారు. కుల వివక్షను పోగొట్టేందుకే కులగణన సర్వే చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టి తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా నిలువబోతున్నదని చెప్పారు. ఆరు గ్యారంటీలకు సంబంధించి 30 వినతులు, వివిధ మంత్రులకు సంబంధించి 63, ఇతర దరఖాస్తులు 37 మొత్తంగా 130 ఫిర్యాదు వచ్చినట్టు తెలిపారు.

ఎస్‌హెచ్‌జీలకు రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు



- బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో సహకరించాలి
- గృహ రుణాలపై హైడ్రా భయం వద్దు :స్పెషల్ ఎస్ఎల్‌బీసీలో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని చెప్పారు. రాష్ట్రస్థాయి ప్రత్యేక బ్యాంకర్ల సమావేశం బుధవారం జరిగింది. దీనికాయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రయివేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉందనీ, ఎస్‌హెచ్‌జీలకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం 98 శాతానికి పైగా ఉందని వివరించారు. రాష్ట్రంలోని ఎస్‌హెచ్‌జీ సభ్యులు రూ.12 వేల కోట్లకుపైగా టర్నోవర్ చేస్తున్నారని చెప్పారు. కానీ గిరిజన ప్రాంతాల్లోని సంఘాలు దాదాపు రూ. 200 కోట్ల వరకు తీసుకున్న రుణాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారనీ, వాటిని మాఫీ చేయడం లేదా వన్ టైం సెటిల్మెంట్ చేసుకొనే అవకాశాలు పరిశీలించాలని బ్యాంకర్లను కోరారు. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి 13 శాతం వడ్డీ వసూలు చేస్తున్నాయనీ, బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ రుణ నిబంధనలు సరళ తరం చేయాలని సూచించారు. మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వమే బస్సులు కొనుగోలు చేసి వారికి లీజుకు ఇవ్వాలని యోచిస్తున్నదనీ, దీనికి బ్యాంకర్ల సహకారం అవసరమని చెప్పారు. స్వయం సహాయక సంఘాల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదనీ, దానిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, మధ్యతరహా పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేక కేటాయింపులు ఉంటాయన్నారు. అలాగే బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. హైడ్రా భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదనీ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని తెలిపారు. హైడ్రా కేవలం రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కులు, చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చూస్తుందేతప్ప, ఇష్టం వచ్చినట్టు కూల్చివేతలు చేపట్టబోదని స్పష్టం చేశారు. అందువల్ల బ్యాంకర్లు ఇచ్చిన, ఇవ్వనున్న గృహ రుణాల వసూళ్ల, మంజూరీపై ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. పారిశ్రామికాభివృద్ధి కోసం ఇలాంటి ప్రత్యేక ఎస్ఎల్‌బీసీ సమావేశాలు మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై తప్పుడు ప్రచారం సరికాదనీ, మహిళలు గౌరవ మర్యాదలతో జీవించేందుకు ఇది దోహద పడుతుందనీ, వారు బయట ప్రపంచాన్ని చూసి, అవకాశాలు తెలుసుకొని, వ్యాపారవేత్తలుగా ఆర్థికంగా ఎదిగేందుకు మహాలక్ష్మి చేయూత ఇస్తుందని చెప్పారు. మహిళ ఆర్థికంగా ఎదిగితే కుటుంబం స్థిరపడుతుందనీ, మెరుగైన సమాజం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాదులో రూ.మూడు వేలకోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించామనీ, వాటిని రూ.5వేల కోట్లకు తీసుకెళ్లేలా బ్యాంకర్లు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎఫ్ఎస్ఎమ్ఈ) జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రహదారులపైనా నెంబర్ ప్లేట్ రీడర్స్

- తద్వారా లీకేజీలు అరికట్టండి
- ఆదాయాన్ని పెంచండి
- 'రెవెన్యూ మొబిలైజేషన్' సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ రహదారులపై మాదిరిగానే రాష్ట్ర రహదారులపై కూడా ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రీడర్స్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులను ఆదేశించారు. తద్వారా లీకేజీలను అరికట్టాలని ఆయన సూచించారు. ఆదాయ పెంపుదలకు ఇది దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో రెవెన్యూ మొబిలైజేషన్‌పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శాఖల వారీగా నిర్దేశించుకున్న ఆదాయ లక్ష్య సాధనలో ప్రతీ నెలా పురోగతి సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే పన్ను ఎగవేతదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సిమెంట్, స్టీల్, స్క్రాప్ ట్రేడర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల విషయంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో పలు చోట్ల ఉన్న ఐరన్ మైనింగ్స్‌ను టీజీఎమ్‌డీసీకి రిజర్వ్ చేయాలంటూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన దరిమిలా ఆ ప్రక్రియను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని సూచించారు. ప్రతీ మండల కేంద్రంలో ఇసుక మార్కెట్ యార్డులు ఏర్పాటు చేయటం ద్వారా దాన్ని సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర, రవాణా ఛార్జీలు కలుపుకుని విక్రయించాలని చెప్పారు. దళారుల బెడద లేకుండా వినియోగదారులకు నేరుగా ఇసుకను సరఫరా చేయాలని సూచించారు. తద్వారా ప్రజలకు ఆర్థికంగా మేలు చేసిన వారమవుతామని భట్టి ఈ సందర్భంగా తెలిపారు. సమీక్షలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, గనుల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ పనితీరుకు ఏఐ తోడవ్వాలి



- 67వ సీపీఐ కాన్ఫరెన్స్‌లో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సూచన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆధునిక కాలంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను ఉపయోగించడం ద్వారా పార్లమెంట్ పనితీరు సమర్థవంతంగా, పారదర్శకంగా మారుతుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అభిప్రాయపడ్డారు. భారతదేశంతోపాటుగా కామన్వెల్త్ దేశాల్లో ఇప్పటికే ఏఐ వాడటం అనివార్యంగా మారిందని చెప్పారు. దాన్ని ఉపయోగించడం ద్వారా శాసన వ్యవస్థల సమాచారం పౌరులకు అందుబాటులోకి వస్తుందన్నారు. పార్లమెంటరీ ప్రక్రియలో ఏఐ ప్రవేశించి కొద్ది కాలమే అయినా వేగంగా విస్తరిస్తున్నదని చెప్పారు. చట్టసభల సభ్యులు పెద్ద ఎత్తున డాటాను సేకరించి సమస్యలను చక్కగా విశ్లేషిస్తున్నారని తెలిపారు. బుధవారం ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఐ) కాన్ఫరెన్స్‌లో 'పార్లమెంటరీ ప్రక్రియలో కృత్రియ మేధస్సు ఉపయోగం-ఆచరణకు అవకాశాలు, సవాళ్ళు' అనే అంశంపై స్పీకర్ ప్రసంగించారు. శాసన వ్యవస్థలో జరుగుతున్న మార్పులను, భవిష్యత్తు పోకడలను ఏఐ పసిగట్టుతుందని చెప్పారు. పార్లమెంటరీ వ్యవస్థలో కూడా ఏఐను అనుసరించడం ద్వారా పని నాణ్యత పెరుగుతుందన్నారు. ప్రస్తుత సవాళ్ళను కచ్చితత్వంతో ఎదుర్కొగలదని చెప్పారు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ఏఐని వినియోగం ద్వారా విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. ఏఐని ఉపయోగించడం ద్వారా సమయం, ఖర్చు తగ్గడంతోపాటుగా కచ్చితత్వం పెరుగుతుందని వివరించారు. చట్టసభల పారదర్శకత, సమర్థత పెరగడంతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతమై ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాయన్నారు. మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశమనీ, ప్రజలే ప్రభుత్వాలను ఎన్నుకుంటాయని తెలిపారు. రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, సంపద లభించేలా చర్యలు తీసుకుందని చెప్పారు. చట్ట సభల ద్వారా చట్టాలను రూపొందించి, అధికారులతో సమన్వయం చేసుకుంటూ దేశాన్ని అభివృద్ధి చేసుకొంటున్నామని వివరించారు. భారత దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాలయ అన్నపాత్రుడు శాసనమండలి చైర్మెన్ కోయ మోషన్ రాజు, సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ లతో స్పీకర్, చైర్మెన్‌తోపాటు డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్,అసెంబ్లీ కార్యదర్శి డా. వి. నరసింహాచార్యులు భేటీ అయ్యారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టారు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ నేతలు జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో మతపరమైన ప్రసంగాలు చేశారని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమే అవుతుందని, రాజకీయ పార్టీలకు ఈసీ జారీ చేసిన మార్గదర్శకాలను కూడా వారు బేఖాతరు చేశారని సీపీఐ (ఎం) ఆరోపించింది. మతపరమైన ప్రసంగాలు చేసిన మోడీ, షా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్ సహ బీజేపీ నేతలకు నోటీసులు జారీ చేసి చర్యలు చేపట్టాలని ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేసింది. సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ ఈ నెల 3-5 తేదీల మధ్య న్యూఢిల్లీలో సమావేశమైంది. ఆ తర్వాత ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ వివరాలు...

ఈసీ చర్యలు తీసుకోవాలి

జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ నేతృత్వంలో పలువురు బీజేపీ నేతలు మతపరమైన ప్రసంగాలు చేస్తున్నారు. ఇది ప్రవర్తనా నియమావళిని, రాజకీయ పార్టీలకు ఈసీ జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రధాని తన ప్రసంగాలలో నేరుగా ముస్లింలను లక్ష్యంగా చేసుకొని అవమానిస్తున్నారు. వారిని 'చొరబాటుదా రులు'గా చిత్రీకరిస్తున్నారు. 'వారు గిరిజనుల ఆహారాన్ని, కుమార్తెలను అపహరిస్తున్నారు' అంటూ విద్వేషపూరిత, మతపరమైన ప్రసంగాలు చేశారు. వివిధ సమూహాల మధ్య విభేదాలు సృష్టించి ఓట్లను దండుకోవడానికే ఆయన ఇలా రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని స్పష్టమవుతోంది. అలాంటి ప్రసంగాలను ఎన్నికల కమిషన్ సుమోటోగా పరిగణనలోకి తీసుకోకపోవడం గర్హనీయం. ప్రధాని, హోం మంత్రి, ఇతర బీజేపీ నేతలకు ఈసీ నోటీసులు జారీ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్ తదితర నాయకులు కూడా ఇలాంటి ప్రసంగాలే చేస్తున్నారు.

మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభ ఎన్నికలపై

మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)తో సీట్ల సర్దుబాటులో భాగంగా సీపీఐ (ఎం) రెండు స్థానాలకు పోటీ చేస్తోంది. ఈ రెండూ గిరిజన స్థానాలే. థానే-పాల్ఘార్ జిల్లాలోని దహనూ (ఎస్టీ) స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ నికోలే పోటీలో ఉన్నారు. నాసిక్ జిల్లాలోని కల్వన్ (ఎస్టీ) స్థానం నుండి జేపీ గవిట్ రంగంలో నిలిచారు. ఈయన ఇదే స్థానం నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గత ఎన్నికలలో రెండో స్థానంలో నిలిచారు. వీటితో పాటు సోలాపూర్ సిటీ సెంట్రల్ స్థానంలో పార్టీ స్నేహపూర్వక పోటీకి దిగింది. అక్కడ సీనియర్ నేత, మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నరసయ్య ఆదాం పోటీలో ఉన్నారు.

జార్ఖండ్‌లో ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్న జేఎంఎం పార్టీ సీపీఐ (ఎం)తో చర్చలకు ఎలాంటి చొరవ చూపలేదు. ఈ నేపథ్యంలో పార్టీ తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను నిలిపింది. వీటిలో ఐదు ఎస్టీ, ఒక ఎస్సీ స్థానం ఉన్నాయి. మిగిలిన స్థానాలలో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించే సత్తా ఉన్న అభ్యర్థులకు పార్టీ మద్దతు ఇస్తుంది.

ఎరువుల కొరత

రబీ సీజన్‌లో రైతాంగ అవసరాల కోసం తగినంత డీఏపీ ఎరువును అందుబాటులో ఉంచాల్సి ఉండగా ఆ విషయంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. పెద్ద ఎత్తున డీఏపీ ఎరువుకు కొరత ఏర్పడడంతో రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. గత సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో 34.5 లక్షల టన్నుల డీఏపీని దిగుమతి చేసుకోగా ఈ ఏడాది అదే కాలంలో కేవలం 19.7 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి అయ్యాయి. ఇటు దేశీయ ఉత్పత్తి కూడా పడిపోయింది. అక్టోబర్ 1వ తేదీ నాటికి 15-16 లక్షల టన్నుల డీఏపీ మాత్రమే నిల్వ ఉంది. అప్పటికి 27-30 లక్షల టన్నులు అవసరమవుతాయని సిఫార్సులు ఉన్నాయి. అక్టోబర్ మధ్య నుండి డిసెంబర్ మధ్య నాటికి 60 లక్షల టన్నుల డీఏపీ ఎరువుకు డిమాండ్ ఉంటుందని అంచనా.

డీఏపీతో పాటు యూరియా, ఎంఓయూకు కూడా కొరత ఏర్పడింది. 50 కిలోల డీఏపీ బస్తాకు ప్రభుత్వం రూ.1,350 ధర నిర్ణయించగా రైతులు దానికి అదనంగా రూ.300-500 చెల్లించాల్సి వస్తోంది. వైఫల్యాన్ని అంగీకరించి, తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం నానో-యూరియా, నానో-డీఏపీ ఎరువులపై ప్రచారం చేస్తోంది. అయితే ఈ ఎరువుల సమర్థత ప్రశ్నార్థకంగానే ఉంది.

దేశీయంగా యూరియా, డీఏపీ ఎరువులను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నియంత్రణ ఎత్తివేయడం, పెట్టుబడి వ్యయం పెరగడంతో ఎరువుల ధరలు పెరుగుతుండడం ప్రధాన సమస్యగా ఉంది.

ఉపాధి కార్మికుల హక్కులపై దాడులు

నరేగా కార్మికులుగా పనిచేస్తున్న పేదల హక్కులపై డిజిటలీకరణ పేరుతో దాడి జరుగుతోంది. గత రెండు సంవత్సరాలలో ఎనిమిది కోట్ల మంది రిజిస్టర్డ్ కార్మికులను తొలగించి, వారికి పని ప్రయోజనాలను నిరాకరించారు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి జీడీపీలో శాతంగా కేటాయింపులు తగ్గించారు. సాంకేతికత పేరిట సమస్యలు సృష్టించడంతో పాటు బడ్జెటరీ కేటాయింపులు కుదించడం గ్రామీణ పేద కుటుంబాల చట్టబద్ధమైన హక్కులపై దాడి చేయడం తప్ప మరొకటి కాదు. ప్రస్తుతం సంవత్సరానికి 100 రోజుల పని కల్పిస్తుండగా దానిని కనీసం 150 రోజులకు పెంచాలని ఈ ఏడాది ప్రారంభంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేసింది. బడ్జెట్ కేటాయింపులు కూడా పెంచాలని సూచించింది. ఈ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాల్సి ఉంది.

జాతీయ మహాసభలకు సన్నాహాలు

గత 2022 ఏప్రిల్‌లో జరిగిన పార్టీ జాతీయ మహాసభలలో రూపొందించిన రాజకీయ-వ్యూహాత్మక ఎత్తుగడల అమలుపై కేంద్ర కమిటీ చర్చించి రాజకీయ సమీక్షా నివేదికను రూపొందించింది. వచ్చే సంవత్సరం ఏప్రిల్ 2 నుండి 6వ తేదీ వరకూ మదురైలో జరగనున్న పార్టీ 24వ మహాసభల కోసం రూపొందించే ముసాయిదా రాజకీయ తీర్మానానికి ఇదే ప్రాతిపదిక. పార్టీ మహాసభలకు రాష్ట్రాల వారీగా హాజరు కావాల్సిన ప్రతినిధుల కోటాను కూడా కేంద్ర కమిటీ ఖరారు చేసింది. రాబోయే రాష్ట్ర మహాసభలలో వీరిని ఎన్నుకుంటారు.



అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్

వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షుడిగా తెలుగింటి అల్లుడు జేడీవాన్స్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈయన భార్య ఉషావాన్స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాకు చెందిన వారు కావడం విశేషం. ఉషా చిలుకూరి తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి దంపతులు 1980లో అమెరికాకు వలసవెళ్లారు. వీరి ముగ్గురు సంతానంలో ఉషా ఒకరు. జేడీవాన్స్ ఒహాయో రాష్ట్ర సెనేటర్‌గా, అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థిగా ట్రంప్ ఎంపిక చేసుకుని ఎన్నికల్లో పోటీ చేశారు. చదువుకునే రోజుల్లోనే స్కూల్‌లో ఉషాకు వాన్స్ పరిచయమయ్యారు. ఒకరి నొకరు ప్రేమించుకుని 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం కెంటకీలో వివాహం చేసుకున్నారు. ఉషా యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ, కేంబ్రిడ్జి వర్సిటీ నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు.

అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ సరికొత్త చరిత్ర

132 ఏండ్ల తర్వాత ఆ ఘనత సాధించిన వ్యక్తిగా రికార్డు..!

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ ఎన్నికల్లో 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270ను దాటారు. ట్రంప్ మెజారిటీ సీట్లను సాధించినట్లు అమెరికా మీడియా పేర్కొంటోంది.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొంది రెండోసారి విజయం సాధించిన సందర్భాలు అనేకం. అయితే అధ్యక్ష పదవి చేపట్టి మళ్లీ రెండోసారి ఎన్నికల బరిలో దిగి పరాజయం పాలై మూడోసారి పోటీ చేసి గెలుపొందిన సందర్భాలు చాలా తక్కువ. గత 130 ఏండ్ల అమెరికా చరిత్రలో అలాంటి పరిణామం ఇప్పటి వరకూ చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ఆ రికార్డును ట్రంప్ సాధించారు. దాదాపు 132 ఏండ్ల తర్వాత సరికొత్త చరిత్రను లిఖించారు. అంతకుముందు గ్రోవెర్ క్లీవ్‌ల్యాండ్ 1884 ఎన్నికల్లో గెలుపొంది అధ్యక్ష పదవి చేపట్టారు. ఆ తర్వాత నాలుగేండ్లకు 1888లో మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. కానీ ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు. 1992లో మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. అయితే గెలుపొంది రెండోసారి అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత ఇప్పటి వరకూ అలాంటి పరిణామం చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ఘనత సాధించిన రెండో వ్యక్తిగా ట్రంప్ నిలవనున్నారు.

నా మిత్రుడికి అభినందనలు

ట్రంప్‌నకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా గెలుపొందిన రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.

"చారిత్రాత్మక విజయం సాధించిన నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ కు హృదయపూర్వక అభినందనలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు అనుగుణంగా.. భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పించడానికి నేను ఎదురుచూస్తున్నాను. ప్రజల అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ శాంతి, సుస్థిరత్వం కోసం కలిసి పనిచేద్దాం' అంటూ రాసుకొచ్చారు. ఈ ట్వీట్‌కు గతంలో పలు వేదికల్లో ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోడీ పంచుకున్నారు

ఎల్‌ఎంవీ లైసెన్స్‌దారులు లైట్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్ నడపొచ్చు



మరోసారి తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

లైట్ మోటర్ వెహికిల్స్ (ఎల్‌ఎంవీ) డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు లైట్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్ (7,500 కిలోల కంటే తక్కువున్న) వాహనాలు నడపొచ్చని సుప్రీంకోర్టు మరోసారి తేల్చి చెప్పింది. వారి వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగినట్టు ఎలాంటి డేటా లేదని పేర్కొంది. అందువల్ల గతంలో ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్టు సుప్రీం స్పష్టం చేసింది. 2017లో ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో ఎల్‌ఎంవీ లైసెన్స్ హోల్డర్లు లైట్ టాన్స్‌పోర్ట్ వెహికిల్ నడిపేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈ తీర్పును పున: సమీక్షించాలని పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఇందుకు సంబంధించిన ధర్మాసనం తరపున జస్టిస్ హృషికేశ్ రాయ్ 126 పేజీల తీర్పును వెలువరించారు. ప్రధానంగా మోటర్ వెహికిల్ (ఎంవీ) యాక్ట్‌లోని పలు అంశాలను ప్రస్తావిస్తు నాలుగు ప్రధాన అంశాలను పొందుపరిచారు. 'రహదారి భద్రత అనేది మోటర్ వెహికల్ యాక్ట్ ప్రధాన లక్ష్యం. అయితే... ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహలతో ఎల్‌ఎంవీ హోల్డర్లపై నెపం వేయలేం. వాస్తవానికి రోడ్డు ప్రమాదాలకు భిన్న కారణాలుంటాయి. అజాగ్రత డ్రైవింగ్, అతివేగం, రోడ్లు సరిగా లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటివి యాక్సిడెంట్లకు కారణం. దీనికి తోడు మొబైల్ ఫోన్ డ్రైవింగ్, అలసట, సీట్ బెల్ట్ - హెల్మెట్ నిబంధనలను పాటించకపోవడం వంటివి. మోటర్ వాహనాన్ని నడపడం అనేది స్కిల్, థియరేటికల్ నాలెడ్జ్‌కు సంబంధించింది. వేగం, మలుపులు, వివిధ రహదారుల పరిస్థితులతో డ్రైవింగ్ చేసే స్కిల్ ఉంటే చాలు.' అని పేర్కొంది. అంతేకానీ ఎల్‌ఎంవీ లైసెన్స్ హోల్డర్లు లైట్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్స్ నడపడం వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయనే అంచనాలు తప్పని తీర్పులో స్పష్టం చేసింది. ఇందుకు సరైన డేటాను కూడా పిటిషన్లు అందించలేకపోయారని గుర్తు చేసింది.

'ఆమె'కు అందని అమెరికా పీఠం

శతాబ్దాలైనా దూరమే

- ఓటు హక్కు పొందేందుకే ఏండ్లుగా ఎదురుచూపులు
- 1960లో అందరికీ న్యాయం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో 'ఆమె'కు అమెరికా పీఠం దూరంగానే ఉంటోంది. 248 ఏండ్ల ఆ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇప్పటి వరకూ 'వుమెన్ ప్రెసిడెంట్' పాలన లేదు. ఈ పీఠం కోసం కొందరు మహిళలు పోటీ పడినప్పటికీ విజయ తీరాలకు చేరుకోలేకపోయారు. తాజాగా భారత సంతతికి చెందిన కమలా హారిస్ కూడా డొనాల్డ్ ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చినా ఓవల్ ఆఫీస్‌కు దూరంగానే ఉండిపోయారు.

సింగపూర్, ఫిన్లాండ్ సహా అనేక దేశాల్లో మహిళలే సారథులుగా ఉండి దేశాన్ని నడిపిస్తున్నారు. కానీ, అమెరికాలో మాత్రం ఓటు హక్కు పొందేందుకే మహిళలు అనేక ఏండ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. 1920లో ఇక్కడి మహిళలకు ఓటు హక్కు లభించినా కొందరికే పరిమితమైంది. ఏండ్ల పోరాటం అనంతరం చివరకు 1960లో అన్ని వర్గాల మహిళలకు ఓటు హక్కు లభించింది. ఈ క్రమంలో రాజకీయ చైతన్యం పొందిన వారు.. చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ అధ్యక్ష పీఠానికి మాత్రం దగ్గర కాలేకపోతున్నారు.

పోరాడి ఓడిన హిల్లరీ, కమల

గతంలో మార్గరేట్ చేస్ స్మిత్, షెల్లీ చిసమ్ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడ్డారు. ఇక హిల్లరీ క్లింటన్, కమలా హారిస్ ఎన్నికల వరకూ చేరుకొని ఓటమి చవిచూశారు. 2016లో హిల్లరీ క్లింటన్ అధ్యక్ష పీఠానికి దరిదాపుల్లోకి వచ్చినట్టే వచ్చి ఓడిపోయారు. అప్పటి ఎన్నికల్లో ట్రంప్ కంటే 30 లక్షల ఎక్కువ ఓట్లే సాధించారు. కానీ కీలకమైన ఎలక్టోరల్ కాలేజీలో మాత్రం వెనుకబడిపోయారు. తాజాగా కమలా హారిస్ ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చారు. అయినప్పటికీ పాపులర్, ఎలక్టోరల్ ఓట్లలో ఆమె వెనుకబడిపోయారు.



అధ్యక్ష పీఠం కోసం మహిళల పోటీ

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మహిళలు పోటీ చేసేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. కొందరు అభ్యర్థిత్వానికి పోటీ పడి ఓడిపోగా.. మరికొందరు మాత్రం అధ్యక్ష బరిలో నిలిచి పరాజయం పొందారు. ఈ క్రమంలో గతంలో అధ్యక్ష పీఠం కోసం ప్రయత్నించిన మహిళా నేతలను పరిశీలిద్దాం.

- 1964లో తొలిసారి మార్గరేట్ చేస్ స్మిత్ అనే మహిళ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడ్డారు. కానీ ఆమెకు అభ్యర్థిత్వమే దక్కలేదు. కానీ ఆమే అధ్యక్ష పీఠానికి తొలి పోటీదారు.
- 1968లో... షెల్లీ చిసమ్ తొలి నల్లజాతి మహిళా సెనెటర్‌గా ఎన్నికయ్యారు. 1972లో ఆమె డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. కానీ ఆమెకూ చుక్కెదురే అయింది.
- 1980నాటికి అమెరికాలో ఫెమినిజం ఊపందుకుంది. ఫలితంగా 1984లో తొలిసారిగా డెమోక్రాటిక్ పార్టీ తరపున గెరాల్డిన్ ఫెరారో... అధ్యక్ష అభ్యర్థిగా నిలిచారు. కానీ ఓడిపోయారు. కానీ మహిళల తరపున మరో అడుగైతే ముందుకు పడింది.
- 2008లో.. హిల్లరీ క్లింటన్ డెమోక్రాటిక్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కానీ పార్టీ అభ్యర్థిత్వం సంపాదించుకోలేకపోయారు. 2016లో పోటీ చేసి ఓటమి చవిచూశారు.
- 2024లో అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన కమలా హారిస్.. చివరకు పరాజయం పాలవడంతో అధ్యక్ష పీఠాన్ని చేరుకోలేకపోయారు.



ఎత్తిపోతల పనులు ప్రారంభించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్

- పార్టీ నారాయణపేట జిల్లా మహాసభలో నూతనకమిటీ ఎన్నిక

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నారాయణపేట- మక్తల్ -కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్ అన్నారు. సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా ద్వితీయ మహాసభ మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 3, 4 తేదీల్లో జరిగింది. ఈ సందర్భంగా సాగర్ ప్రసంగించారు. ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సాగుకు నీరందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా జి.వెంకటరామిరెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులుగా గోపాల్, అంజలాగౌడ్, పుంజనూరు ఆంజనేయులు, బాలరామ్, జిల్లా కమిటీ సభ్యులుగా గోవింద్ రాజ్, జోషి, కాశప్ప, నరహరి, అశోక్, బాలప్ప, దస్తప్ప, బొమ్మన్‌పాడ్ బలరామ్, మహ్మద్ అలీ, శివకుమార్‌ను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మరాఠా పీఠం ఎవరిదో...!?

నువ్వా నేనా అంటున్న మహాయుతి, ఇండియా బ్లాక్

- ప్రభావం చూపనున్న శివసేన, ఎన్సీపీ చీలికలు
- ప్రభుత్వాన్ని కలవరపరుస్తున్న ఉల్లి, చక్కెర రైతుల ఆందోళనలు

దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికల సమరం సాగబోతోంది. ఈ ఎన్నికలలో ఆరు కీలక పార్టీలు తలపడుతున్నాయి. వీటిలో కాంగ్రెస్, బీజేపీ జాతీయ పార్టీలు కాగా శివసేన, శివసేన (యూబీటీ), ఎన్సీపీ, ఎన్సీపీ (శరద్ పవార్) ప్రాంతీయ పార్టీలు. అధికారంలో ఉన్న మహాయుతిలో బీజేపీ 152, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 78, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ 52 స్థానాలలో అభ్యర్థులను నిలిపాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో కాంగ్రెస్ 102, సేన (యూబీటీ) 96, ఎన్సీపీ (ఎస్పీ) 87 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. ఈ రెండు కూటములూ తమ మిత్రపక్షాలైన చిన్న చిన్న పార్టీలకు కొన్ని స్థానాలను వదిలేశాయి. ప్రస్తుతానికి ఇరు పక్షాలకూ విజయావకాశాలు సమానంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకుడు అభయ్ దేశ్‌పాండే చెప్పారు.

ముంబయి : మహారాష్ట్రలో ఆరు ప్రాంతాలు, 36 జిల్లాలు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం శాసనసభ స్థానాలు 288. ఏ ఒక్క పార్టీకీ రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లేదు. ఒక్కో పార్టీకి ఒక్కో ప్రాంతంలో బలం ఉంది. ఈ ఎన్నికలలో పలు అంశాలు ప్రభావం చూపబోతున్నాయి. మరాఠాలు-ఓబీసీల మధ్య వివాదం, ఉల్లి రైతుల డిమాండ్లు, చెరకు పండించే ప్రాంతాలలో ఆందోళనలు...ఇవన్నీ ఓటర్లపై ప్రభావం చూపే అంశాలే. రాష్ట్రంలోని ఆరు ప్రాంతాలలో నెలకొన్న ఎన్నికల వాతావరణాన్ని ఒకసారి సింహావలోకనం చేసుకుంటే...

ముంబయిలో...

కొన్ని దశాబ్దాలుగా ముంబయి, దాని పరిసర జిల్లాలలో అవిభక్త శివసేనకు మంచి పట్టుంది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌పై శివసేన పాతిక సంవత్సరాల పాటు అప్రతిహతంగా ఆధిపత్యం చెలాయించింది. ముంబయి జనాభాలో 28-30 శాతం మంది మరాఠీలే. గుజరాతీలు 19 శాతం ఉండగా యూపీ, బీహార్, కర్నాటక, రాజస్థాన్ నుండి వలస వచ్చిన వారు మరో 40 శాతం వరకూ ఉంటారు. ఈ ప్రాంతంలో 36 శాసనసభ స్థానాలు ఉన్నాయి. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పేరుతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రతిపక్ష ఎంవీఏకు ధారవి పునరభివృద్ధి ప్రాజెక్ట్ ఎన్నికల అస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు కాంట్రాక్టును అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం తెలిసిందే. ధారవిలో ఉండే వారికి పునరావాసం కల్పించే పేరుతో నగరంలోని ప్రభుత్వ భూమిని మహాయుతి సర్కారు అదానీ గ్రూపుకు ధారాదత్తం చేసిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

మరాఠీలు, మరాఠీ యేతరుల మధ్య నెలకొన్న రగడ కూడా ఎన్నికల అంశంగా మారుతోంది. రాష్ట్రంలో కొత్తగా చేపట్టిన పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రభుత్వం పొరుగున ఉన్న గుజరాత్‌కు కట్టబెడుతోందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో ముంబయి ప్రాంతంలో ఎంవీఏ 4 స్థానాలు గెలుచుకోగా బీజేపీ, షిండే సేన ఒక్కో స్థానానికి మాత్రమే పరిమితమయ్యాయి.



థానే, కొంకణ్‌లో...

ఐదు జిల్లాలలో విస్తరించి ఉన్న కోస్తా ప్రాంతంలో 39 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ బాల్ థాకరే నేతృత్వంలోని అవిభక్త శివసేన ప్రభావం ఎక్కువే. థానే ప్రాంతంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు పట్టుంది. ఈ ప్రాంతంలో కూడా మహాయుతి ప్రభుత్వం భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ఆశలు పెట్టుకుంది. అయితే ఆయా ప్రాజెక్టులపై స్థానికులలో నెలకొన్న అసమ్మతిని సొమ్ము చేసుకోవడానికి ఎంవీఏ ప్రయత్నిస్తోంది. రాజ్‌కోట్ కోటలో ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటనపై ప్రతిపక్షం మండిపడుతోంది. దీనిని ఎన్నికల ప్రచారాంశంగా వాడుకోవాలని అది భావిస్తోంది. గతంలో శివసేనకు కంచుకోటలుగా ఉన్న కొంకణ్, రత్నగిరి, సింధుదుర్గ్‌లో కాలూనాలని బీజేపీ తాపత్రయ పడుతోంది.

పశ్చిమ మహారాష్ట్రలో...

ఈ ప్రాంతంలో చెరకు తోటలు అధికంగా ఉన్నాయి. అవిభక్త ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలకు ఇక్కడ మంచి ఆదరణ ఉంది. ఈ ప్రాంతంలోని ఆరు జిల్లాలలో 70 శాసనసభ స్థానాలు ఉన్నాయి. పశ్చిమ మహారాష్ట్ర రాజకీయాలపై సహకార రంగం ప్రభావం ఎక్కువ. 1960 నుండి మహారాష్ట్రను పాలించిన 20 మంది ముఖ్యమంత్రులలో ఐదుగురు ఈ ప్రాంతం వారే. సీనియర్ నేత శరద్ పవార్‌ది కూడా పశ్చిమ మహారాష్ట్రే. 2014 వరకూ ఇక్కడ కాంగ్రెస్-ఎన్సీపీ కూటమిదే హవా. గత శాసనసభ ఎన్నికలలో అవిభక్త ఎన్సీపీ 27, కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా బీజేపీకి 20, శివసేనకు ఐదు స్థానాలు వచ్చాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో ఈ ప్రాంతంలోని మొత్తం 10 స్థానాలలో ఎంవీఏకు 8 సీట్లు లభించాయి. ఇప్పుడు శరద్ పవార్, ఆయన మేనల్లుడు అజిత్ పవార్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బీజేపీ నుండి సీనియర్ నేతలను ఆకర్షించడంలో శరద్ పవార్ విజయం సాధించగలిగారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ ఏ మేరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సి ఉంది.

విదర్భలో...

ఈ ప్రాంతంలో 62 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మరాఠాలు, ఓబీసీలు, గిరిజనులు, దళితుల సంఖ్య గణనీయంగానే ఉంది. 11 జిల్లాలు ఉన్న విదర్భ ప్రాంతం ఒకప్పుడు కాంగ్రెస్‌కు పెట్టని కోటగా నిలిచింది. అయితే 1990 ప్రాంతంలో బీజేపీ తన ప్రాభవాన్ని చాటుకోవడం మొదలు పెట్టింది. అప్పటి నుండీ విదర్భ బీజేపీ-సేన కూటమికి పట్టం కడుతూనే ఉంది. ప్రత్యేక విదర్భ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ వ్యూహాత్మకంగా మద్దతు ఇవ్వడం ఆ పార్టీకి బాగా కలిసొచ్చింది. అయితే శివసేన వ్యతిరేకించడంతో ఆ ప్రతిపాదన ఎన్నడూ ముందుకు రాలేదు. విదర్భను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానంటూ బీజేపీ కొత్త పల్లవి అందుకుంది. 2019 శాసనసభ ఎన్నికలలో బీజేపీకి 29, శివసేనకు 7 సీట్లు వచ్చాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో విదర్భలోని 10 స్థానాలలో ఎంవీఏకు 7 సీట్లు లభించాయి. ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర కార్యాలయం ఈ ప్రాంతంలోని నాగపూర్‌లోనే ఉంది. బీజేపీకి చెందిన గడ్కరీ, ఫడ్నవీస్ వంటి ప్రముఖ నేతలు ఇక్కడి వారే. సోయాబీన్, పత్తి పండించే రైతులకు పెట్టుబడి వ్యయం అధికంగా ఉండడం ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



మరట్వాడాలో....

కరువుతో విలవిలలాడుతున్న మరట్వాడా ప్రాంతంలోని ఎనిమిది జిల్లాలలో 46 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ మరాఠాలు, ఓబీసీలతో పాటు ముస్లింలు కూడా ఎక్కువగానే నివసిస్తున్నారు. మరాఠాలు, ఓబీసీల మధ్య నెలకొన్న విభేదాలు ఈ ఎన్నికలలో ప్రభావం చూపే అవకాశం ఉంది. ఒకప్పుడు మరట్వాడా కాంగ్రెస్‌కు కంచుకోట. ఈ ప్రాంతం రాష్ట్రానికి నలుగురు ముఖ్య మంత్రులను అందించింది. మరట్వాడా యూనివర్సిటీకి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడంపై ఇక్కడ పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగాయి. 1980వ దశకంలో శివసేన, బీజేపీ పార్టీలు ఈ ప్రాంతంలో తమ ఉనికిని చాటుకున్నాయి. ఓబీసీ కేటగిరీలో మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ గత సంవత్సరం ఇక్కడ ఆందోళన మొదలైంది. అయితే దీనిని వ్యతిరేకించే వారంతా సంఘటితమయ్యారు. గత శాసనసభ ఎన్నికలలో ఈ ప్రాంతంలో బీజేపీ, అవిభక్త శివసేన కూటమి 28 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్, ఎన్సీపీలు చెరో 8 స్థానాలతో సంతృప్తి పడాల్సి వచ్చింది. లోక్‌సభ ఎన్నికలలో మాత్రం మొత్తం 8 స్థానాలలో ఎంవీఏకు 7 లభించాయి.


ఉత్తర మహారాష్ట్రలో...

ఈ ప్రాంతంలోని నాలుగు జిల్లాలలో కలిపి 35 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ గిరిజనులు, ఓబీసీలు అధికంగా ఉంటారు. ఓబీసీల ఓట్లు సంఘటితం కావడంతో గతంలో బీజేపీ లబ్ది పొందగలిగింది. అయితే ఉల్లి పండించే రైతులలో పెల్లుబుకుతున్న ఆగ్రహం మహాయుతిని దెబ్బతీసే అవకాశాలు కన్పిస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికలలో బీజేపీకి కేవలం రెండు స్థానాలు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్‌కు రెండు, ఎన్సీపీ (పవార్), శివసేన (యూబీటీ)లకు ఒక్కో స్థానం దక్కాయి. గత శాసనసభ ఎన్నికలలో బీజేపీకి 13 సీట్లు లభించాయి. ఎన్సీపీ 7, సేన 6, కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకున్నాయి. ఉత్తర మహారాష్ట్రలో మజ్లిస్ పార్టీకి రెండు స్థానాలు వచ్చాయి.

గత సంవత్సరం డిసెంబరులో ఉల్లి ఎగుమతులపై విధించిన నిషేధాన్ని ఈ మేలో తొలగించారు. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుండి 20 శాతానికి తగ్గిస్తూ కేంద్రం గత సెప్టెంబరులో నిర్ణయం తీసుకుంది. ఈ అంశాలు ఓటర్లపై ప్రభావం చూపవచ్చు. గిరిజన ఓటర్లు...ముఖ్యంగా నాసిక్‌లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికలలో వీరంతా ఎంవీఏకు బాసటగా నిలిచారు.

సంపాదకీయం

అది వారి హక్కే...



ఉత్తరప్రదేశ్‌లోని మదర్సాలలో చదువుకునే 17లక్షలమంది విద్యార్థులకు భారీ ఊరట లభించింది. ఆ రాష్ట్రంలో ఏర్పాటైన 16 వేలకుపైగా మదర్సాలు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు మంగళవారం తేల్చిచెప్పింది. ఈ పాఠశాలలు లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. చట్టం రూప కల్పనలో లోపాలున్నాయని నిరూపించినప్పుడు, ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగ నిబంధనలకు భంగం కలిగినట్టు నిర్ధారించినప్పుడు మాత్రమే ఆ చట్టాన్ని రద్దు చేయగలరని తెలిపింది. యూపీ ప్రభుత్వం 2004లో ముస్లిం మైనారిటీ విద్యాసంస్థలను నియంత్రిస్తూ మదర్సా విద్యామండలి చట్టాన్ని తీసుకొచ్చింది. రాజ్యాంగంలోని 25వ ప్రవేశికకు అనుగుణంగానే ఈచట్టం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భాష, మతపరమైన అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకుని, నిర్వహించుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందన్న విషయాన్ని సైతం న్యాయస్థానం గుర్తుచేసింది. అయితే, మదర్సా విద్యాసంస్థలు జారీచేసే 'ఫాజిల్ (డిగ్రీతో సమానం)', 'కామిల్ (పీజీతో సమానం)' స్థాయి పట్టాలపై ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. యూజీసీ నిబంధనలకు ఇది విరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది.

> **స్వాతంత్య్రం తరవాత మదర్సాలు చట్టబద్ధంగానే ఏర్పాటయ్యాయి. వీటి నిర్వహణ రహస్య వ్యవహారం ఏమీకాదు. తొలినుంచి వీటిని వ్యతిరేకించే బీజేపీ తాను అధికారంలోకి వచ్చింది మొదలు తమ విద్వేష రాజకీయాల్లో వీటిని భాగం చేశాయి. మదర్సాలలో కేవలం ఇస్లాం మత బోధనలే కొనసాగడం లేదు. దానితో పాటు హిందీ, ఇంగ్లీషు లాంటి భాషలు, కంప్యూటర్ విద్య లాంటివీ ఉంటాయి. అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత ఈ విద్యాలయాల్లోని ఉపాధ్యాయులను, విద్యార్థులను మామూలు విద్యాలయాల్లో చేర్పించాలనుకున్నారు. దానికి అనేక శక్తులు ఎన్నో అవాంతరాలు కలిగించాయి. ఆ విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకం చేశాయి.**

ఉత్తరప్రదేశ్ తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ "మదర్సాల్లో బోధనా కోర్సుల్లో గణితం, సైన్స్, సామాజికశాస్త్రం వంటి సబ్జెక్టుల ప్రమేయం వుండదని, సెక్యులర్ సబ్జెక్టులను చదవడమనేది పూర్తిగా మన ఇష్టం" అని లాజిక్‌ను తీసుకువచ్చారు. ఆ లాజిక్‌ను తిప్పికొడుతూ సర్వోన్నత న్యాయస్థానం "మదర్సాలా బోర్డు చట్టాన్ని కొట్టివేయడంలో పరిష్కారం లేదు. మదర్సాల్లో చదువుకునే విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర విద్యాసంస్థల్లో అందచేసే నాణ్యత కలిగిన విద్యను పొందేలా చూసేందుకు తగిన ఆదేశాలు జారీచేయాలి" అని వ్యాఖ్యానించింది. మదర్సాల్లో చదివే వారితో సహా మొత్తంగా విద్యార్థులందరి పట్ల 'చట్టబద్ధమైన ప్రభుత్వ ప్రయోజనం' రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లయితే, జీవితంలో వారు మంచి స్థానాల్లో నెలకొనేలా నాణ్యతా ప్రమాణాలు కలిగిన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని కూడా స్పష్టం చేసింది సర్వోన్నత న్యాయస్థానం. ముస్లింలు విద్యాసంస్థలు నిర్వహిస్తే దాన్ని అనుమాన దృష్టితో చూడటం అలవాటైన రోజుల్లో సుప్రీంకోర్టు తాజా తీర్పు మతోన్మాదులకు ఒక చెంపపెట్టు. మదర్సాలలో విద్యాభ్యాసం చేసే వారు ఒక ఉత్తరప్రదేశ్‌లోనే కాదు దేశమంతటా ఉన్నారు.

స్వాతంత్య్ర పోరాటంలో మదర్సాలు ప్రముఖమైన పాత్ర పోషించిన వాస్తవాన్ని విస్మరించకూడదు. వీటిలో చదువుకున్న అనేక మంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. స్వాతంత్య్రం తర్వాత మదర్సాలు చట్టబద్ధంగానే ఏర్పాటయ్యాయి. వీటి నిర్వహణ రహస్య వ్యవహారం ఏమీకాదు. తొలినుంచి వీటిని వ్యతిరేకించే బీజేపీ తాను అధికారంలోకి వచ్చింది మొదలు తమ విద్వేష రాజకీయాల్లో వీటిని భాగం చేశాయి. మదర్సాలలో కేవలం ఇస్లాం మత బోధనలే కొనసాగడం లేదు. దానితో పాటు హిందీ, ఇంగ్లీషు లాంటి భాషలు, కంప్యూటర్ విద్య లాంటివీ ఉంటాయి. అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత ఈ విద్యాలయాల్లోని ఉపాధ్యాయులను, విద్యార్థులను మామూలు విద్యాలయాల్లో చేర్పించాలనుకున్నారు. దానికి అనేక శక్తులు ఎన్నో అవాంతరాలు కలిగించాయి. ఆ విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకం చేశాయి.

ఒక మతంవారు ప్రత్యేకంగా విద్యాలయాలు నడపకూడదని వాదించడం ప్రారంభిస్తే అది క్రమంగా ఇతర మతాలు నడిపే విద్యాలయాలకు కూడా వర్తింపచేసే ప్రమాదముంది. హిందూ సంస్థలు కూడా పాఠశాలలను నడుపుతున్నాయి. ఆరెస్సెస్ సరస్వతీ శిశు విద్యామందిరాల లాంటివి నడుపుతూనే ఉన్నాయి. అందులో చేయించే ప్రార్థనలూ సైతం భిన్నంగానే ఉంటాయి. కాని దీన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోరు. అదే మదర్సాల దగ్గర కొచ్చేసరికి బోలెడు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంటారు. మదర్సా విద్యను మరింత మెరుగు పరచవలసిన అవసరం ఉండొచ్చు. ఆపని చేయడానికి రాష్ట్రాల ప్రభుత్వాలు ఆ మతానికి చెందిన ప్రతినిధులతో చర్చించి సముచిత నిర్ణయం తీసుకోవచ్చు. ఒక మతంవారు, ముఖ్యంగా విద్యాలయాలను నెలకొల్పితే వక్ర దృష్టితో చూడవలసిన అగత్యమేమి లేదు. ఎవరికి నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను జాతి, మతాలతో నిమిత్తం లేకుండా రాజ్యాంగం అందరికీ కల్పించింది. అదే సమయంలో మతం మారే హక్కునే కాదు... ఏమతాన్ని అనుసరించకుండా ఉండే హక్కును సైతం ఇచ్చింది. అలాంటప్పుడు ఒక మతాన్నే వెలేసినట్టు చూడటమే నిజానికి రాజ్యాంగ విరుద్ధం.

అక్టోబరు విప్లవ ప్రాసంగికత



ఆర్. సుధాభాస్కర్

సోవియట్ విప్లవం ప్రపంచవ్యాపితంగా ఉన్న పెట్టుబడిదార్ల, భూస్వాముల గుండెల్లో ప్రకంపనలు సృష్టించింది. జాతీయ విముక్తి ఉద్యమాలకు బాసటగా నిలిచింది. ప్రస్తుత భారతదేశ పరిస్థితుల్లో దాని ప్రాసంగితను రేఖామాత్రంగానైనా అర్థం చేసుకునేందుకే ఈ వ్యాసం.

(జూలియన్ క్యాలెండర్ ప్రకారం) అక్టోబరు విప్లవం రష్యాలోనే సంభవించి ఉండచ్చు. అది రష్యాకే సంబంధించినది ఎంతమాత్రం కాదు. ఆ విధంగా వ్యాఖ్యానించిన వారి నోళ్లు మూయించడానికా అన్నట్టు స్టాలిన్ "అక్టోబర్ విప్లవం ఒక జాతీయ సరిహద్దుల మధ్య జరిగిన ఘటనగా చూడకూడదు. ప్రాథమికంగా ఇది అంతర్జాతీయ ప్రాధాన్యతున్న విషయం. ప్రపంచ మానవాళి చరిత్రను ఒక మలుపు తిప్పిన ఘటన. గతంలో జరిగిన విప్లవాలన్నీ ఒక దోపిడీ చేసే ముఠా స్థానంలో మరో దోపిడీ ముఠా అధికారాన్ని హస్తగతం చేసుకున్నవే. దోపిడీ యథాతథంగా ఉండింది. కానీ, అక్టోబర్ విప్లవం దోపిడీనే అంతం చేసింది. వర్గరహిత సమాజాన్ని ఆవిష్కరించింది" - (స్టాలిన్ ఏరిన రచనల నుండి)

ప్రపంచ పరిణామాల దశనూ, దిశనూ మార్చిందా విప్లవం. వలస రాజ్య వ్యవస్థ బీటలు వారడానికి బీజాలు పడ్డాయి. జాతీయ విమోచనోద్యమాలకు మద్దతుగా 1920లో లెనిన్ కోమిన్‌టర్న్ 2వ కాంగ్రెస్‌లో ప్రతిపాదించిన తీర్మానం వలస వ్యవస్థలపై పోరాడే శక్తులకు వెయ్యేనుగుల బలమిచ్చినట్లయింది. ఎక్కడిదాకో ఎందుకు? భారత జాతీయోద్యమ నేతలందరిపై, లాలా లజపతిరాయి నుండి నెహ్రూ వరకు బాగా ప్రభావం చూపింది. 8 గంటల పనివిధానం కోసం ప్రపంచవ్యాపితంగా సాగే పోరాటాలకు అక్టోబర్ విప్లవానంతర నిర్ణయాలు ఉత్ప్రేరకాలయ్యాయి. అధికారంలోకొచ్చిన మరుక్షణం ఆ కార్మికవర్గ రాజ్యంలో 8 గంటల పని విధానం అమల్లోకొచ్చింది.

రష్యా ఫ్యూడల్ వ్యవస్థలో తాము సాగుచేస్తున్న భూమిపై ఏ హక్కులూ లేక అర్థాకలితో చనిపోతున్న రైతాంగానికి అక్టోబర్ విప్లవం జయప్రదమైన మరుక్షణం విడుదలైన 'భూ డిక్రీ' (ఆ దేశంలోని భూమంతా ప్రభుత్వం జాతీయం చేయడం) పెద్ద ఊరటనిచ్చింది. మన దేశంలో భూ పోరాటాలకు ఊపునిచ్చింది. దున్నేవాడికే భూమన్న నినాదానికి బలం చేకూర్చింది. కీలక పరిశ్రమలన్నీ జాతీయం చేయడం కూడా మన వంటి దేశాల్లో ప్రభుత్వరంగ కాన్సెప్ట్ అనలు తొడిగేందుకు తోడ్పడింది.

లెనినిజం ప్రాధాన్యత

విప్లవం జయప్రదమయ్యేనాటికి రష్యా అనేక ఐరోపా దేశాలతో పోలిస్తే వెనకబడిన దేశం. బాగా అభివృద్ధిచెందిన పారిశ్రామిక దేశాల్లో, జర్మనీ, ఇంగ్లండ్, అమెరికా వంటి చోట్ల కార్మికవర్గం తిరగబడ్తుందని, పెట్టుబడి పాలనను కూలుస్తుందన్న అంచనా వేశాడు మార్క్స్. దానికి భిన్నంగా సాపేక్షంగా వెనుకబడ్డ దేశం రష్యాలో ఈ తిరుగుబాటు ఎలా సాధ్యమైంది? 'నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేయడమనే సూక్తిని లెనిన్ ఉటంకిస్తూ కూచోలేదు. రష్యాలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఏ మేరకు అభివృద్ధి అయిందో అధ్యయనం చేశాడు. 'భూ సమస్య' ఏమిటో అధ్యయనం చేశాడు. సామ్రాజ్యవాద దశలో నాటి రష్యా ఉందనీ, ఆ సామ్రాజ్యవాద గొలుసులో బలహీనంగా ఉన్న లింకును తెంపాలని, అప్పటికి రష్యానే ఆ లింకని గుర్తించి ఆ లింకుపై భారీ సమ్మెట దెబ్బ మోదాడు. దభేల్న బద్దలైంది. కష్టజీవులపై వెలుగులు ప్రసరించింది.



మరో కీలకాంశం రష్యాలోని జాతుల సమస్యను లెనిన్ పరిష్కరించిన తీరు. ఏండ్ల తరబడి రష్యన్ జాతి కింద అణిచివేయబడుతున్న జాతులను జారు పాలనను కూల్చేందుకు సహకరించాలని, 'జాతుల బంధిఖానా' కూలిపోయిన తర్వాత 'విడిపోయే హక్కు'తో సహా వారికి గ్యారంటీ చేసేసరికి దశాబ్దాల అణిచివేతకు వ్యతిరేకంగా ఆ జాతులన్నీ ఉవ్వెత్తున లేచి జారు పాలనను కూల్చడంలో బోల్షివిక్కులకు సహకరించాయి. ఆ విధంగా 'యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్' (యూఎస్ఎస్ఆర్) ఉనికిలోకి వచ్చింది.

అనేక యుద్ధాలతో విసిగిపోయి, చితికిపోయిన రష్యన్ సైన్యం యుద్ధాలు చేయలేక డస్సిపోయి ఉన్నది. ఈ సైనికులంతా రైతాంగ బిడ్డలే. అందుకే వీరిని 'యూనిఫార్మ్ వేసుకున్న రైతులు ("పెజెంట్స్ ఇన్ యూనిఫార్మ్") అన్నాడు లెనిన్. 1905 విప్లవం విఫలమైన తర్వాత 'సర్వాధికారాలు సోవియట్లకే' అన్న లెనిన్ నినాదం కోట్ల సంఖ్యలో రైతాంగాన్ని కదిలించింది. నవంబర్ 7న అధ్యక్ష భవనంపై దాడి చేసిన కార్మికవర్గానికి, సైనిక సోవియట్‌లకు అండగా నిలిచింది రైతాంగం. అధికారంలోకి వచ్చిన మరుక్షణం భూమిని, పరిశ్రమలను జాతీయం చేయడంతోపాటు తాము ఏ దేశంతో యుద్ధం కోరుకోవడం లేదు కాబట్టి, శాంతిని వాంఛిస్తున్నాం కాబట్టి అన్ని యుద్ధాల నుండి వైదొలగుతున్నాం అని లెనిన్ ప్రకటించేసరికి రైతాంగంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేయడమనే లెనినిస్టు సూత్రానికి నమూనాలివి. లెనినిజం ఒక మార్గదర్శి, విప్లవోద్యమానికి ఒక వేగుచుక్క అయ్యింది. ఆ విధంగానే మార్క్సిజం - లెనినిజం అనేమాట ప్రాచుర్యంలోకి వచ్చింది.

కష్టజీవుల ఆశాజ్యోతి సోషలిజం

1886 తర్వాత 8 గంటల పనిదినంకై సాగుతున్న ప్రపంచ కార్మికవర్గ పోరాటాలకు బహుశా ఈ కార్మికవర్గ రాజ్యం సోవియట్‌లోనే పరిష్కారం దొరికింది. అధికారంలోకి రాగానే 8 గంటల పనిదినం చట్టపరంగా అమలుచేశారు బోల్షివిక్కులు (కమ్యూనిస్టులు). సామాజిక భద్రతా అంశాలు అనేకం అమల్లోకొచ్చాయి. వాటి రూపాంతరాలే నేడు మన దేశంలో అమలౌతున్న పిఎఫ్, ఇఎస్ఐ వంటివి. కార్మికుల సంక్షేమం కోసం యజమానులు ఖర్చుచేయడం అప్పటిదాకా పెట్టుబడిదారీ ప్రపంచంలోని కార్మికుల ఊహకందని విషయాలివి. అటు కార్మికవర్గ రాజ్యం ఆవిర్భవించడంతోపాటు 1918లో మొదటి ప్రపంచయుద్ధ పరిసమాప్తి తర్వాత సామ్రాజ్యవాద దేశాల మధ్య మళ్లీ యుద్ధాలు రాకుండా చూసేందుకు ఒక 'రిఫరీ'ని, 'నానా జాతి సమితి'ని ఏర్పాటు చేసుకున్నారు. దాని ఆధ్వర్యంలో నడిచే అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 1919లో ఆవిర్భవించింది. సోవియట్ ప్రభుత్వం చర్యలు చూసిన తర్వాత ఐఎల్ఓ సభ్య దేశాలన్నింటిలో 8 గంటల పనివిధానం అమలు చేయాలనే నిబంధన వచ్చింది. బ్రిటన్‌లో 8 గంటల విధానం అమల్లోకొచ్చినా వారే పాలిస్తున్న భారతదేశంలోగాని, మరే వలస దేశంలోగాని 8 గంటల పని అమల్లోకి రాలేదు. మరో ముఖ్యమైన అంశం ప్రణాళికాబద్ధ అభివృద్ధి. సోవియట్‌లో 1928లో స్టాలిన్ నేతృత్వంలో పంచవర్ష ప్రణాళికలు ప్రారంభమైనాయి. పెట్టుబడిదారీ దేశాలకు తెలియనిది ఈ ప్రణాళికాబద్ధ అభివృద్ధి. అక్కడ పెట్టుబడిదారులకు ఏ రంగంలో లాభమొస్తే అక్కడే పెట్టుబడులు కేంద్రీకరిస్తారు. ప్రజలకు ఏది అవసరమో అది కాదు. మొదటి నుండీ ప్రణాళికలను వ్యతిరేకించే నాటి జన సంఘం, నేటి బీజేపీ 2014 మే 26న ప్రమాణ స్వీకారం చేసి, ఆగస్టు 15 ఎర్రకోట ఉపన్యాసంలో 'ప్లానింగ్ కమిషన్'ను రద్దుచేస్తున్నట్టు మోడీ ప్రకటించేశారు. 2015 జనవరి 1న నిటిఆయోగ్ పుట్టినట్టు ప్రకటించారు.

నేడు సోవియట్ సోషలిస్టు వ్యవస్థ కుప్పకూలంగానే మన దేశంలో 12 గంటల పనిదినం, చట్టాల్లో మార్పురాకుండానే సర్వసాధారణమై పోయింది. ప్రధాని కాకముందే "ప్రభుత్వరంగం పుట్టిందే చావడానికి, కొన్ని ముందే చస్తాయి, కొన్ని కొంచెం ఆలస్యంగా చస్తాయి" అన్నారు మోడీ. ఆ విధంగా నేడు సైద్ధాంతికంగానే ప్రభుత్వరంగం అంటే గిట్టని బీజేపీ చేతిలో దేశ పాలనుంది. ఒక పక్క సోషలిస్టు నమూనా కూలిపోయింది. మరోపక్క ఇంగ్లండ్‌లో థేమ్స్ నది ప్రయివేటీకరణ దగ్గరి నుండి రైల్వేల ప్రయివేటీకరణ, క్యాలిఫోర్నియా విద్యుత్ ప్రయివేటీకరణ వరకు బయట జరిగే ఏదీ మన దేశంలో ఎవరికీ తెలియవన్నంత తేలిగ్గా దేశంలో 'మోడియా' ప్రచారహోరు సాగుతోంది. ప్రయివేటీకరణల జోరు తగ్గట్లేదు.

నాడు సోవియట్‌లో సోషలిస్ట్ వ్యవస్థే లేకుంటే తూర్పుకి నాజీల దండయాత్ర విజయం సాధించివుంటే భారతదేశ స్వాతంత్య్రం మనకి కలగానే మిగిలిపోయేది. ప్రపంచంలో వలస వ్యవస్థ యథాతథంగా ఉండి వుండేది. దాదాపు రెండు కోట్ల మంది సోవియట్ పౌరులు ప్రాణత్యాగం చేసి హిట్లర్ సైన్యాన్ని అడ్డుకున్నారు. వాడి చావుకు కారణమైనారు. రెండవ ప్రపంచ యుద్ధంలో అక్షరాజ్య కూటమి ఓటమిపాలు కావడం సోవియట్ ప్రజల అసమాన త్యాగాల ఫలితమే.

భారత జాతీయోద్యమంపై ప్రభావం

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ తన చుట్టూ జరిగే విషయాలను లోతుగా అధ్యయనం చేసేవారు. ఆయన 1930లో మాస్కో నుండి రాసిన లేఖలో "నేను ప్రస్తుతం రష్యాలో ఉన్నాను. నేను ఇక్కడికి రాకుంటే నా జీవిత గమ్యం అసంపూర్తిగా ముగిసేది. మొత్తం ప్రపంచం వారికి వ్యతిరేకంగా వున్నా లక్షపెట్టక ఒక నూతన ప్రపంచాన్ని ఆవిష్కరించడానికి వారు చేస్తున్న కృషి నన్ను మంత్రముగ్ధుణ్ణి చేసింది. నా కళ్లతో నేను చూడకపోయుంటే తరతరాల పీడన వలన అజ్ఞానంలో, న్యూనతతో కుమిలిపోతున్న లక్షలాది ప్రజలను అక్షరాశ్యులను చేయడం, గౌరవంగా జీవించే మానవులుగా తీర్చిదిద్దడం సాధ్యమని నేను నమ్మేవాణ్ణి కాదు. ఆ వ్యవస్థను ఆ ప్రజలే కాపాడుకోగలరు" - అన్నారు ఠాగూర్. నెహ్రూ తన కుమార్తె ఇందిరాగాంధీకి రాసిన లేఖలో మొదటి ప్రపంచయుద్ధం సంగతి ఎలా ఉన్నా ఆ (అక్టోబర్) విప్లవమే ఒక అసాధారణ ఘటన. అది ప్రపంచ చరిత్రలో అసమాన్యమైనది. అప్పటికి ఆ విప్లవం మొదటిదే అయినప్పటికీ ఎంతోకాలం అది ఒంటరిగా ఉండదు. ప్రపంచవ్యాపితంగా విప్లవకారులకు ఆదర్శంగా ఉంటుంది" అని పేర్కొన్నారు.

ఆయన అక్కడే ఆగిపోలేదు. ఒక కాంగ్రెస్ మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ "ప్రపంచ, భారతదేశ సమస్యలకు సోషలిజమొక్కటే పరిష్కారమని నేను విశ్వసిస్తున్నాను. సోషలిజం అనే మాటను అస్పష్టమైన మానవతావాద దృష్టిలో నేను వాడలేదు. శాస్త్రీయపరమైన, ఆర్థికపరమైన అర్థంలోనే వాడుతున్నాను. సోషలిజం ద్వారా తప్ప మన దారిద్ర్యాన్ని, విపరీతమైన నిరుద్యోగాన్ని రూపుమాపలేము" - అన్నారు. అతివాద నాయకులైన లాలాలజపతిరాయ్ 1920 ఎఐటీయూసీ ప్రారంభ సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ "సామ్రాజ్యవాదం, మిలటరీయిజం ఈ రెండూ పెట్టుబడిదారీ వటవృక్షానికి పుట్టిన కవలలు. దీనికి ఆలస్యంగానైనా రష్యాలో విరుగుడు కనుగొనబడింది. అదే రష్యా కార్మికవర్గ విప్లవం. ఏనాటికైనా సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థలకన్నా సోషలిజం, అందులోనూ బోల్షివిక్కులు నిర్మిస్తున్న వాస్తవమే నమ్మదగినది. మానవీయమైనది. ఉన్నతమైనది" అని స్పష్టం చేశారు.

ఆ విప్లవ ప్రభావం భారతదేశంపై పడకుండా 1920-28 మధ్య బ్రిటిష్ పాలకులు మూడు పెషావర్ కుట్రకేసులు, కాన్పూర్ కుట్రకేసు, బొంబాయి నుండి కలకత్తా వరకు కార్మికోద్యమంలో పనిచేస్తున్న 33 మందిని ఏరి మీరట్ కుట్ర కేసు బనాయించి జైళ్లలో కుక్కారు. అయినా, కమ్యూనిస్టు ఉద్యమం దేశవ్యాపితమైంది.

ముగింపు



నాజీయిజం అంతం

కృశ్చేవ్ రూపంలో పుట్టిన రివిజనిజం 'వేరు పురుగై' మొత్తం వృక్షాన్ని తొలిచింది. చివరికి మిహాయిల్ గోర్బచేవ్ వంటి కుక్కమూతి పిందెలు 'పెరిస్త్రోయికా", "గ్లాస్‌నాస్త్" అంటూ 1991లో ఆ సోషలిస్టు మహా వృక్షాన్ని కూల్చేశారు. సోషలిజం కూలిపోయిందని కొందరు పండగ చేసుకున్నారు. కాని 1998 ఆసియా పులుల ఆర్థిక సంక్షోభం, 2001లో డాట్ కామ్ సంక్షోభం, 2008లో బద్దలైన అమెరికా హౌసింగ్ బుడగ సంక్షోభం నేటి వరకు పెట్టుబడిదారీ దేశాలను పట్టిన సంక్షోభాలు వదలడం లేదు. అందుకే పెట్టుబడిదారీ విధానమంటేనే సంక్షోభం, యుద్ధాలు, లాభాలకై వెంపర్లాట!

కష్టజీవులందరికీ నేడు సోవియట్ విప్లవం ఒక చెదిరిన కల. "చరిత్ర ఎప్పుడూ గెలిచిన వారి ఆస్తి" అనే మాట గుర్తుపెట్టుకుంటే నేటి యుద్ధంలో గెలిచిన సామ్రాజ్యవాదం వండివార్చిన కథలే ప్రచారంలో వున్నాయి. నాటి అక్టోబర్ విప్లవ నేపథ్యమేమిటి? దాని ప్రభావం ఏమిటి? వంటి అంశాలను తవ్వి తెలుసుకోవడమే మన కర్తవ్యం.

> **రష్యాలో ఈ తిరుగుబాటు ఎలా సాధ్యమైంది? 'నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేయడమనే సూక్తిని లెనిన్ ఉటంకిస్తూ కూచోలేదు. రష్యాలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఏ మేరకు అభివృద్ధి అయిందో అధ్యయనం చేశాడు. 'భూ సమస్య' ఏమిటో అధ్యయనం చేశాడు. సామ్రాజ్యవాద దశలో నాటి రష్యా ఉందనీ, ఆ సామ్రాజ్యవాద గొలుసులో బలహీనంగా ఉన్న లింకును తెంపాలని, అప్పటికి రష్యానే ఆ లింకని గుర్తించి ఆ లింకుపై భారీ సమ్మెట దెబ్బ మోదాడు. దభేల్న బద్దలైంది. కష్టజీవులపై వెలుగులు ప్రసరించింది.**

> **కృశ్చేవ్ రూపంలో పుట్టిన రివిజనిజం 'వేరు పురుగై' మొత్తం వృక్షాన్ని తొలిచింది. చివరికి మిహాయిల్ గోర్బచేవ్ వంటి కుక్కమూతి పిందెలు 'పెరిస్త్రోయికా", "గ్లాస్‌నాస్త్" అంటూ 1991లో ఆ సోషలిస్టు మహా వృక్షాన్ని కూల్చేశారు. సోషలిజం కూలిపోయిందని కొందరు పండగ చేసుకున్నారు. కాని 1998 ఆసియా పులుల ఆర్థిక సంక్షోభం, 2001లో డాట్ కామ్ సంక్షోభం, 2008లో బద్దలైన అమెరికా హౌసింగ్ బుడగ సంక్షోభం నేటి వరకు పెట్టుబడిదారీ దేశాలను పట్టిన సంక్షోభాలు వదలడం లేదు. అందుకే పెట్టుబడిదారీ విధానమంటేనే సంక్షోభం, యుద్ధాలు, లాభాలకై వెంపర్లాట!**

ధరల మంటల్లో మోడీ సర్కారు మొద్దు నిద్ర

ఈ ఏడాది సెప్టెంబరులో సగటు ధరల పెరుగుదల తొమ్మిది నెలల్లో లేనట్టుగా 55 శాతానికి చేరింది. మరీ ముఖ్యంగా ఆహార వస్తువుల ధరలు 9.2 శాతం దాటాయి. భారతీయుల్లో అత్యధికులు తమ ఆదాయంలో అర్ధభాగం ఆహారంపైనే ఖర్చుపెడతారు. అందువల్ల ఆహార ద్రవ్యోల్బణం మరీ దారుణంగా దెబ్బతీస్తుంది. ఆహార వస్తువుల లోనూ ప్రత్యేకించి కూరగాయల ధరల పెరుగుదల దిగ్భ్రాంతి కలిగించేంత తీవ్రంగా పెరిగింది. ఏడాది కేడాది చూస్తే టమోటాల ధర 42.4 శాతం, ఉల్లిపాయలు 66.2 శాతం, బంగాళా దుంపలు 65.3శాతం పెరిగాయి. దేశ వ్యాపితంగా అత్యధికంగా వినియోగించే కూరగాయలు ఈ మూడే. ప్రభుత్వం దానికి వంతపాడే ఆర్థికవేత్తలు షరా మామూలుగా ఇది వాతావరణ మార్పుల వల్ల వచ్చిన సమస్య అని సాకులు చెప్పడానికి తంటాలు పడినా వాస్తవం మారిపోదు. ప్రతియేటా కొన్ని కూరగాయల ధరలు భరించలేని స్థాయిలో మండిపోతాయి. అప్పటికే బరువుల మయంగా వున్న కుటుంబాల బడ్జెట్‌ల నుంచి ఈ కారణంగా వేల కోట్లు గల్లంతవుతుంటాయి.

ప్రజలపై భారాలు

మరికొన్ని వినియోగ వస్తువులకు సంబంధించి కూడా ధరల పెరుగుదల విపరీతంగా వుంది. వంటనూనెలు కూడా ఆ పెరిగే వాటిలో భాగమే. గత మూడు నెలల్లో ముడి పామాయిల్ ధరలు 45శాతానికి పైగా పెరిగిపోవడం కూడా ఇందుకు కొంత కారణం. ముడి పామాయిల్‌ను కేవలం ఆహార పదార్థాల తయారీలోనే గాక సబ్బులు సౌందర్య సాధనాల తయారీలోనూ ఉపయోగిస్తారు. ఈ భారాలు కూడా నిస్సహాయులైన వినియోగ దారులపైకి కంపెనీలు బదలాయించాయి. బడా కంపెనీలకు లాభాలు కట్టబెట్టే తమ విధేయతను ఏ మాత్రం దాచిపెట్టుకోకుండా నిస్సిగ్గుగా ప్రదర్శించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం కొన్ని అత్యవసర మందుల ధరలు యాభైశాతం పైగా అంటే సగానికి సగం పెంచుకోవడానికి అనుమతినిచ్చింది. ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వును ఇందుకోసం వినియోగించింది. ఆస్తమా, టిబి, తలసేమియా వంటి వ్యాధుల చికిత్సకూ అలాగే బ్యాక్టీరియా వ్యాప్తిని అరికట్టడానికి ఉపయోగించే యాంటీ బయాటిక్స్‌కూ ఇది వర్తిస్తుంది. ఈ విధంగా ధరలు పెంచుకోనివ్వకపోతే ఫార్మా కంపెనీలు లాభాలు రావడం లేదు గనక ఈ మందుల ఉత్పత్తి తమకు లాభదాయం కాదని మానేస్తారని వాదన చేసింది.



పెట్రోలియం ప్రహసనం

ఇదే సమయంలో పెట్రోలియం ఉత్పత్తులపైన హద్దూ అదుపు లేని విధంగా సుంకాలు విధించడం ద్వారా ప్రజలపై పడిన భారానికి అంతే లేదు. అంతర్జాతీయ మార్కెట్లో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ముడి చమురు ధర 18 శాతం పడిపోయినప్పటికీ మోడీ సర్కారు వాటి ధరలు తగ్గించకుండా అదే స్థాయిలో కొనసాగించింది. 2022-23లో వివిధ రకాల పన్నులు, సెస్సుల, సుంకాలు రాయల్టీల ద్వారా కేంద్రానికి 3.5 లక్షల కోట్ల రాబడి వచ్చిందంటే హడలి పోవలసిందే. 2014లో మోడీ ప్రభుత్వం ఇప్పటివరకూ ఒక్క పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల విధింపు ద్వారానే 26.74 లక్షల కోట్లు ఆదాయం పొందింది. కనీసం మనసం టూ లేకుండా విధించే ఈ భారం రవాణా ఖర్చులు పెంచేసి ఆహార ధాన్యాలు, కూరగాయల వంటి సరుకులపై అనేక రూపాల్లో ప్రభావం చూపిస్తాయి.

ఆర్‌బిఐ బూటకాలు

ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ఆర్‌బిఐ చేసే ప్రయత్నాల గురించి ఎంతగానో దృష్టి కేంద్రీకరిస్తుంటారు. అయితే అదంతా బూటకంగానే కనిపిస్తుంది. 2016 మే నుంచి గడిచిన 102 నెలలో చూస్తే వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ నిర్దేశించుకున్న నాలుగు శాతం 28శాతం దాటిపోయిందని ఆర్థికవేత్తల ఒక అంచనా వెల్లడించింది. ఇకపై గరిష్ట పరిమితి ఆరు శాతంగా వుండాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ఆర్‌బిఐ 28 శాతం సందర్భాల్లో అందుకోలేకపోయింది. ద్రవ్యోల్బణం నియంత్రణ అంటూ కావాలని ఆర్‌బిఐ చేసే హడావుడి కార్పొరేట్ సంక్షేమం కోసం ఉద్దేశించింది తప్ప ప్రజల ప్రయోజనాలతో ముడిపడింది కాదని తేలింది. ఈ చర్యలు బ్యాంకుల వడ్డీ రేట్లతోనూ ఇతర ఆర్థిక విధాన బేహారులతోనూ ముడిపడి వుండటమే ఇందుకు కారణమవుతుంది. ఎన్నిసార్లు వాగ్దానాలు గుప్పిస్తున్నా-ధరల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వ విధానం ఈ విధంగా పూర్తిగా కుప్ప కూలి పోవడం-అనివార్య ఫలితమే. ఎందుకంటే ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే జరుగుతున్నది.

వనరులు పెంచుకోవడానికి పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు పెంచుకోవడం వంటి మోసపూరిత పథకాలకు దిగడంతో పాటు ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ పటిష్టతపైన, విస్తరణపైన దృష్టి పెట్టి వుండాల్సింది. బహిరంగ మార్కెట్‌లో ధరల మంత్రజాలాన్ని అదుపు చేసేందుకు అది విరుగుడుగా పనిచేసి వుండేది. ప్రత్యేకించి కూరగాయలు (ఉల్లిపాయల వంటివి), ఆహారధాన్యాల (పప్పుధాన్యాలు తదితరాలు) వంటి అత్యవసర సరుకుల అక్రమ నిల్వదారులను చీకటి బజారు వ్యాపారాలను ఆట కట్టించేందుకు ఇప్పుడున్న చట్టాలను కఠినంగా అమలు చేయాల్సింది. ఒక విస్తృత పరిధిలో చూస్తే అత్యవసరమైన మందులను ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి వేగ వంతం చేయ వలసి వుంటుంది. ధరలు విపరీతంగా పెరగడానికి కారణమైన విద్య వైద్య సేవల ప్రయివేటీకరణకు ముగింపు పలకాలి. వంటనూనెలు, పప్పు ధాన్యాలతో సహా ముఖ్యమైన వివిధ ఆహార పదార్థాల ఉత్పత్తి స్వయం సమృద్ధి సాధించే దిశలో ముందుకు సాగాలి. అంతేగాని గారడీలు, ఎన్నికల ఊకదంపుడు ప్రచారాలు మాత్రమే ధరలను తగ్గించలేవు. మరింత కార్యాచరణ అవసరం.

(అక్టోబరు 29 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

> **ఇదే సమయంలో పెట్రోలియం ఉత్పత్తులపైన హద్దూ అదుపు లేని విధంగా సుంకాలు విధించడం ద్వారా ప్రజలపై పడిన భారానికి అంతే లేదు. అంతర్జాతీయ మార్కెట్లో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ముడి చమురు ధర 18 శాతం పడిపోయినప్పటికీ మోడీ సర్కారు వాటి ధరలు తగ్గించకుండా అదే స్థాయిలో కొనసాగించింది. 2022-23లో వివిధ రకాల పన్నులు, సెస్సుల, సుంకాలు రాయల్టీల ద్వారా కేంద్రానికి 3.5 లక్షల కోట్ల రాబడి వచ్చిందంటే హడలి పోవలసిందే. 2014లో మోడీ ప్రభుత్వం ఇప్పటివరకూ ఒక్క పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల విధింపు ద్వారానే 26.74 లక్షల కోట్లు ఆదాయం పొందింది. కనీసం మనసం టూ లేకుండా విధించే ఈ భారం రవాణా ఖర్చులు పెంచేసి ఆహార ధాన్యాలు, కూరగాయల వంటి సరుకులపై అనేక రూపాల్లో ప్రభావం చూపిస్తాయి.**

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

మామునూర్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి

రెండేండ్లలో భూసేకరణ పూర్తిచేయాలి

మంత్రి కోమటిరెడ్డి ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

వరంగల్‌లోని మామునూర్ ఎయిర్‌పోర్టు కోసం భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాత్కాలిక ఏర్పాట్ల కన్నా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని విమానాశ్రయాన్ని నిర్మించాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మామునూర్ ఎయిర్‌పోర్టుపై ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ 15 రోజులకోసారి పనుల పురోగతిపై తాను సమీక్షిస్తానని చెప్పారు. విమానాశ్రయాన్ని నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టి పెట్టాలని ఎయిర్‌పోర్టు అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. ఆ ఎయిర్‌పోర్టును ఉడాన్ పథకంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలన్నారు. యూనెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యి స్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతోపాటు టెక్స్‌టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్‌పోర్టును తీర్చిదిద్దాలని మంత్రి స్పష్టం చేశారు.

స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్ ఎయిర్‌పోర్టు స్థితిగతులను పరిశీలిస్తా నని మంత్రి చెప్పారు. ఈ సమీక్షలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఏవీయేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్, ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, ఈఎన్సీలు మధుసూదన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయండి
ఆధునాతన విధానాలు అలవర్చుకోవాలి
అధికారులపై మంత్రి ఆగ్రహం

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను రిపేర్లు చేయడంలో ఎందుకు ఆలస్యం జరుగుతున్నదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అంచనాలు, టెండర్లని కాలం వెల్లదీస్తారా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిపార్ట్‌మెంట్‌లో సర్వీస్ రూల్స్ కావాలంటే తెచ్చా, ట్రాన్స్‌ఫర్లు చేసుకుంటామంటే అనుమతించా, మీరు ఏదడిగితే అది చేస్తున్నప్పటికీ మీ పనితీరు మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. మన పక్కరాష్ట్రాల్లో రోడ్ల రిపేర్లకు జెట్ ప్యాచ్ వర్క్ మెషిన్లు, వెలాసిటీ ప్యాచింగ్ వంటి అధునాతన పద్ధతులతో పాట్ హెూల్స్ పడిన వెంటనే పూడుస్తూ ప్రజలకు మెరుగైన రోడ్లను అందిస్తున్నారని గుర్తు చేశారు. దేశంలో అభివద్ధి చెందిన రాష్ట్రంగా ఉన్న మన దగ్గర మాత్రం ఇంకా పురాతన పద్ధతుల్లో పాట్ హెూల్స్ రిపేర్లు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రూ. 500 కోట్లు ఖర్చు చేస్తే దాదాపు నాలుగు నుంచి ఐదు వేల కోట్ల విలువ చేసే రోడ్లను రిపేర్ చేయవచ్చన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఆవైపుగా పనులు జరగడం లేదని రోడ్ల సీఈ మోహన్‌నాయక్‌ను ప్రశ్నించారు. మంత్రివర్గ సమావేశంలో చర్చించిన పీపీపీ మోడల్ రోడ్ల గుర్తింపుపై స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్‌రాజ్‌ను అడగ్గా, ఇప్పటి వరకు 1787.06 కిలోమీటర్లు కలిగిన 20 రోడ్లను గుర్తించామని చెప్పారు. కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో ఆర్డీసీ అనుసరిస్తున్న రోడ్డు నిర్మాణ పద్ధతులను అనుసరిస్తున్నామని అధికారులు మంత్రి దష్టికి తెచ్చారు. నాలుగు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో ఇప్పటిదాక ఒక్క పురోగతిని చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ప్రాథమిక అవసరమైన ఆస్పత్రుల నిర్మాణంలో ఇంత నిర్లక్ష్యం దేనికని ప్రశ్నించారు. ప్రభుత్వ దవాఖానాలు అందుబాటులోకి రాకపోతే పేద ప్రజలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో లక్షలకు లక్షలు ఖర్చు పెట్టే పరిస్థితి లేదన్నారు. ప్రజల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రితో, ఉప ముఖ్యమంత్రితో మీ ముందే మాట్లాడి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నా కూడా మీ పనితీరు మెరుగుపడలేదన్నారు. ఇప్పటికైనా అధికారులంతా కలిసికట్టుగా పనిచేసి వచ్చే జులై, 2025 నాటికి టిమ్స్ ఆస్పత్రులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

సర్వీసు రూల్స్ అమలు చేయాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి పీఆర్టీయూ తెలంగాణ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం (2025-26) ప్రారంభం నాటికి సర్వీస్ రూల్స్ అమలయ్యే విధంగా ప్రతిపాదనలు రూపొందించాలని పీఆర్టీయూ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంతోపాటు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. దానిపై సమీక్షించి ప్రతిపాదనలు తయారు చేస్తామంటూ వారు హామీ ఇచ్చారని తెలిపారు. రూ.398 స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. సమగ్ర శిక్ష, కేజీబీవీ సిబ్బందికి మినిమం టైంస్కేల్‌ను ఇవ్వాలని పేర్కొన్నారు.

ఒకేషనల్ కాలేజీల గుర్తింపునకు దరఖాస్తుల ఆహ్వానం

తుది గడువు జనవరి 30 : ఇంటర్ విద్యా కమిషనర్ శ్రీదేవసేన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో షార్ట్‌టర్మ్ ఒకేషనల్ కోర్సులు నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీలతోపాటు ఎన్జీవోలు నడిపే సంస్థల యాజమాన్యాలు 2024-25 విద్యాసంవత్సరానికి అనుబంధ గుర్తింపు పొందాలని ఇంటర్ విద్యా కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం నోటిఫికేషన్‌ను జారీ చేశారు. గురువారం నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్ (ఞఞఞ.౦ఙఐవ్.వశ్రీఖఅస్రుఖఖ.స్రశీఐ.ఱఅ) లో సమర్పించాలని కోరారు. దరఖాస్తుల సమర్పణకు వచ్చే ఏడాది జనవరి 30 వరకు గడువుందని తెలిపారు. అనుబంధ గుర్తింపు పొందడంతోపాటు అదనపు సెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. కనీసం రెండు, గరిష్టంగా తొమ్మిది కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. షార్ట్‌టర్మ్ ఒకేషనల్ కోర్సులు 53 వరకు ఉన్నాయని వివరించారు. దరఖాస్తు, తనిఖీ ఫీజు ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీలకు రూ.200, ప్రయివేటు కాలేజీలకు దరఖాస్తు ఫీజు రూ.500, తనిఖీ ఫీజు రూ.2,500, గుర్తింపు ఫీజు రూ.ఐదు వేలు (ఒక్కో కోర్సుకు), గుర్తింపు పునరుద్ధరణ ఫీజు ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీలు రూ.200, ప్రయివేటు కాలేజీలు రూ.ఐదు వేలు (ఒక్కో కోర్సుకు), కాలేజీ తరలింపు, సొసైటీ, కాలేజీ పేరు మార్పునకు ప్రయివేటు కాలేజీలు రూ.పది వేలు చెల్లించాలని కోరారు.

జైలు నుంచి భాను కిరణ్ విడుదల

మద్దెల చెరువు సూరి హత్య కేసులో జీవిత ఖైదు 12 ఏండ్లుగా జైల్లోనే..

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన.. హైదరాబాద్‌లో 2011లో సంచలనం రేపిన మద్దెల చెరువు సూరి హత్య కేసులో జైలు శిక్షను అనుభవిస్తున్న ప్రధాన నిందితుడు భాను కిరణ్ బుధవారం సాయంత్రం బెయిల్‌పై విడుదలయ్యాడు. సీఐడీ ఆర్మ్స్ యాక్ట్ కేసులో భాను కిరణ్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సూరి హత్యకేసులో భాను కిరణ్ శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే తాను దాదాపుగా 12 ఏండ్ల నుంచి శిక్షను అనుభవిస్తున్నానని, బెయిల్ మంజూరు చేయాలని భానుకిరణ్ సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానిక కోర్టులోనే చూసుకోవాలని స్పష్టం చేసింది. దాంతో అతను నాంపల్లి కోర్టులో పిటిషన్ వేయగా.. న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు. ఇక భాను కిరణ్ జీవిత ఖైదుపై విచారణ నవంబరు 11వ తేదీన కోర్టు ముందుకు రానుంది.

లైంగికదాడి ఘటనలో నిందితుల అరెస్ట్

- ముగ్గురికి రిమాండ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి మహిళపై లైంగికదాడికి ఒడిగట్టిన ముగ్గురు నిందితులను 24 గంటల్లోనే పోలీసులు అరెస్టు చేశారు. మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వర్మ వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన చందు, అజయ్, ఆరిష్ పెయింట్ పని చేసుకుంటూ హోంనగర్‌లో రూమ్ అద్దెకు తీసుకొని ఉంటున్నారు. సోమవారం హైటెక్ సిటీ వద్ద ఇండ్లలో పని చేసే మహిళను తమ రూమ్‌లో బట్టలు ఉతకాలని, రూ.500 ఇస్తామని చెప్పి ముగ్గురూ ఆమెను ఆటోలో ఎక్కించుకున్నారు. హోంనగర్‌లోని రూమ్‌కు తీసుకొచ్చి ఆమెపై లైంగికదాడి చేశారు. అనంతరం పరారయ్యారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు వెంటనే మూడు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలించారు. గచ్చిబౌలిలోని బయోడైవర్సిటీ వద్ద ముగ్గురిని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించారు. పోలీసు బృందాలను ఇన్‌స్పెక్టర్ అభినందించారు. గుర్తు తెలియని వారితో మహిళలు ఎక్కడికీ వెళ్లొద్దని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

రైతుల సమస్యలు పరిష్కరించడంలో సర్కారు విఫలం

పోతినేని సుదర్శన్‌రావు, టి. సాగర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి. సాగర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని (ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్) ఆ సంఘం కార్యాలయంలో రాష్ట్ర ఆఫీస్‌బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం పట్ల రైతాంగంలో వ్యతిరేకత ప్రారంభమైందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని చెప్పారు. పంట రుణాలు 2024-25 వానాకాలానికి రూ.81,477 కోట్లు ప్రణాళిక రూపొందించి నేటి వరకు ఆరు లక్షల మందికి రూ.10 వేల కోట్లు మాత్రమే రుణ పంపిణీ చేశారని తెలిపారు. రైతులు వ్యవసాయ తరుణంలో ప్రయివేటు రుణాలను అధిక వడ్డీకి తెచ్చి అప్పులౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వానాకాలం రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. రైతు భరోసాను యాసంగితో కలిపి వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని గుర్తు చేశారు. కాలయాపనను నివారించి భూమాత సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రంలో ఏటా ఆరు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయనీ, ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. సన్నవడ్లకే కాకుండా దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షానికి ధాన్యం కొట్టుకుపోతుందని చెప్పారు. పత్తి కొనుగోలు కేంద్రాలను సీసీఐ పెంచాలనీ, తేమ పేరుతో రైతాంగానికి నష్టం చేయవద్దని కోరారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, బొంతల చంద్రా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంఎల్ఏలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహ్మారెడ్డి, పి.జంగారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, మాదినేని రమేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు మూడ్ శోభన్, లెల్లెల బాలకష్ణ, కందాల ప్రమీల, అన్నవరపు సత్యనారాయణ, బొంతు రాంబాబు, మాటూరి బాల్‌రాజ్ గౌడ్, ఈసంపెల్లి బాబు, శెట్టిపల్లి సత్తి రెడ్డి, యం శ్రీనివాసులు, పల్లపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధికోసమే కులగణన

- దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- బీసీ డిక్లరేషన్‌లోని 21 హామీలేమయ్యాయి?
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే : ఏలేటి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ పార్టీ కులగణనకు వ్యతిరేకం కాదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం కులగణన చేపట్టడాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నామని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. అసలు ప్రభుత్వానికి కులగణనపై స్పష్టత ఉందా? అని నిలదీశారు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన 21 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 21 హామీలు నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. గతంలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పి ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే బీసీ సామాజిక తరగతి క్షమించదని హెచ్చరించారు. రాష్ట్ర క్యాబినెట్‌లో బీసీ మంత్రులు ఎంత మంది ఉన్నారో సీఎం చెప్పగలరా? అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు తీరని అన్యాయం చేశారన్నారు. బీసీలకు నష్టం చేకూరుస్తున్న మైనార్టీల నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేసే దమ్ము సీఎం రేవంత్‌రెడ్డికి ఉందా? అని సవాల్ విసిరారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కులగణన చేపడుతున్నారని విమర్శించారు. రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. రాహుల్ గాంధీ తన కులం, మతం, వారసత్వం బయటపెట్టకుండా కులగణన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ముందుకు ఆయనది ఏ మతం, ఏ కులం ? అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణనపై బహిరంగ చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమేనా అని సవాల్ విసిరారు.

IL&FS | Engineering Services

IL&FS Engineering and Construction Company Limited
CIN: L45201TG1988PLC008624
Regd. Office: D.No.8-2-120/113, B-Block,1st Floor, Sanali Info Park, Road No. 2, Banjara Hills, Hyderabad - 500033
Ph: 040-40409333; Fax: 040-40409444; Email: cs@ilfsengg.com; Web: www.ilfsengg.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు ఆరు నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో, పేర్కొనపోతే తప్ప)

వివరములు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన ఆరు నెలలకు		ముగిసిన సంవత్సరం
	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	30-Jun-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-23 (ఆడిట్‌చేయనివి)	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)
1. ఆదాయం						
(ఎ) ఆపరేషన్ల నుండి రెవెన్యూ	6,589	8,552	7,199	15,141	12,687	25,854
(బి) ఇతర ఆదాయం	1,241	390	3,618	1,631	5,683	7,408
మొత్తం ఆదాయం	**7,830**	**8,942**	**10,817**	**16,772**	**18,370**	**33,262**
2. వ్యయాలు						
(ఎ) వినియోగించిన మెటీరియల్ ధర	1,992	2,088	1,693	4,080	2,169	6,838
(బి) సబ్‌కాంట్రాక్టింగ్ వ్యయాలు	3,640	5,009	3,824	8,649	5,635	12,122
(సి) ఎంప్లాయి బెనిఫిట్ వ్యయాలు	1,089	1,028	1,030	2,117	1,972	3,975
(డి) ఆర్థిక ఖర్చులు	62	91	364	153	1,054	1,347
(ఇ) తరుగుదల మరియు రుణ విమోచనం	147	146	172	294	376	744
(ఎఫ్) ఇతర వ్యయాలు	906	885	867	1,791	1,769	3,391
(జి) ఇంపేర్‌మెంట్ నష్టం మరియు ఇతర ఏర్పాట్లు	1,065	-	-	1,065	4,766	16,402
పూర్తి వ్యయాలు	**8,901**	**9,248**	**7,949**	**18,149**	**17,740**	**44,818**
3. మినహాయింపుగల ఐటంలు మరియు పన్ను ముందుకు లాభం/(నష్టం) (1-2)	**(1,071)**	**(306)**	**2,868**	**(1,377)**	**630**	**(11,556)**
4. మినహాయింపుగల ఐటంలు (నికర) (రిఫర్ నోట్ 13)	-	-	-	-	(667)	(3,837)
5. పన్నుకు ముందు లాభం/(నష్టం) (3-4)	**(1,071)**	**(306)**	**2,868**	**(1,377)**	**1,297**	**(7,719)**
6. పన్ను (వ్యయాలు)/ క్రెడిట్						
- ప్రస్తుత పన్ను	-	-	-	-	-	-
- వ్యత్యాస పన్ను	-	-	-	-	-	-
7. మినహాయింపుగల ఐటంలు & పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (5 +6)	**(1,071)**	**(306)**	**2,868**	**(1,377)**	**1,297**	**(7,719)**
8. ఇతర సమగ్ర ఆదాయం/ (వ్యయాలు) (నికర పన్ను)						
ఎ) డిఫైన్డ్ బెనిఫిట్ ప్లాన్ యొక్క రీమెజర్‌మెంట్స్	(5)	(7)	39	(12)	28	(28)
బి) ఐటంలకు సంబంధించి ఆదాయ పన్నును లాభ నష్టాలు రీక్లాసిఫైడ్ చేయబడవు	-	-	-	-	-	
9. కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (7 + 8)	**(1,076)**	**(313)**	**2,907**	**(1,389)**	**1,325**	**(7,747)**
10. చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (వాటాల ముఖ విలువ రూ.10/- చొప్పున)	13,112	13,112	13,112	13,112	13,112	13,112
11. ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ			-	-	-	(331,087)
12. వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (వార్షికం కానిది)						
ఎ.బేసిక్	(0.82)	(0.23)	2.19	(1.05)	0.99	(5.89)
బి. డైల్యూటెడ్	(0.82)	(0.23)	2.19	(1.05)	0.99	(5.89)
ఆర్థిక ఫలితాలకు సంబంధించి గమనికలను చూడండి						

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు ఆరు నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో, పేర్కొనపోతే తప్ప)

వివరములు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన ఆరు నెలలకు		ముగిసిన సంవత్సరం
	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	30-Jun-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-23 (ఆడిట్‌చేయనివి)	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)
1. ఆదాయం						
(ఎ) ఆపరేషన్ల నుండి రెవెన్యూ	6,589	8,552	7,199	15,141	12,687	25,854
(బి) ఇతర ఆదాయం	1,241	390	3,618	1,631	5,683	7,408
మొత్తం ఆదాయం	**7,830**	**8,942**	**10,817**	**16,772**	**18,370**	**33,262**
2. వ్యయాలు						
(ఎ) వినియోగించిన మెటీరియల్ ధర	1,992	2,088	1,693	4,080	2,169	6,838
(బి) సబ్‌కాంట్రాక్టింగ్ వ్యయాలు	3,640	5,009	3,824	8,649	5,635	12,122
(సి) ఎంప్లాయి బెనిఫిట్ వ్యయాలు	1,089	1,028	1,030	2,117	1,972	3,975
(డి) ఆర్థిక ఖర్చులు	62	91	364	153	1,054	1,347
(ఇ) తరుగుదల మరియు రుణ విమోచనం	147	146	172	294	376	744
(ఎఫ్) ఇతర వ్యయాలు	906	885	867	1,791	1,769	3,435
(జి) ఇంపేర్‌మెంట్ నష్టం మరియు ఇతర ఏర్పాట్లు	1,065	-	-	1,065	4,766	16,402
పూర్తి వ్యయాలు	**8,901**	**9,248**	**7,949**	**18,149**	**17,740**	**44,862**
3. మినహాయింపుగల ఐటంలు & పన్ను ముందుకు లాభం/(నష్టం) (1-2)	**(1,071)**	**(306)**	**2,868**	**(1,377)**	**630**	**(11,599)**
4. మినహాయింపుగల ఐటంలు (నికర) (రిఫర్ నోట్ 13)	-	-	-	-	(667)	(3,837)
5. పన్నుకు ముందు లాభం/(నష్టం) (3-4)	**(1,071)**	**(306)**	**2,868**	**(1,377)**	**1,297**	**(7,762)**
6. పన్ను (వ్యయాలు)/ క్రెడిట్						
- ప్రస్తుత పన్ను	-	-	-	-	-	
- వ్యత్యాస పన్ను	-	-	-	-	-	
7. జాయింట్ వెంచర్స్‌లో లాభాల వాటా ఈక్విటీ పద్ధతిలో ఉపయోగించుటకు లెక్కించబడినది	(2)	6	(3)	4	18	17
8. మినహాయింపుగల ఐటంలు & పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (5 +6 +7)	**(1,072)**	**(301)**	**2,865**	**(1,373)**	**1,315**	**(7,745)**
ఆట్రిబ్యూటబుల్ టు:						
కంపెనీ యొక్క షేర్‌హోల్డర్	-	-	-	-	-	-
నాన్ కంట్రోలింగ్ ఇంట్రెస్ట్	-	-	-	-	-	-
9. ఇతర సమగ్ర ఆదాయం/(వ్యయాలు) (నికర పన్ను)						
ఆట్రిబ్యూటబుల్ టు:						
ఐటంలు అనువది లాభం లేదా నష్టానికి రీక్లాసిఫైడ్ చేయబడినవి						
ఎ) డిఫైన్డ్ బెనిఫిట్ ప్లాన్ యొక్క రీమెజర్‌మెంట్స్	(5)	(7)	39	(12)	28	(28)
బి) ఐటంలకు సంబంధించి ఆదాయ పన్నును లాభనష్టాల రీక్లాసిఫైడ్ చేయబడదు	-	-	-	-	-	-
కంపెనీ యొక్క షేర్‌హోల్డర్	(5)	(7)	39	(12)	28	(28)
నాన్ కంట్రోలింగ్ ఇంట్రెస్ట్	-	-	-			-
10. కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (8 + 9)	**(1,077)**	**(308)**	**2,904**	**(1,384)**	**1,343**	**(7,773)**
ఆట్రిబ్యూటబుల్ టు:						
కంపెనీ యొక్క షేర్‌హోల్డర్	-	-	-			-
నాన్ కంట్రోలింగ్ ఇంట్రెస్ట్	-	-	-			-
11. చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	13,112	13,112	13,112	13,112	13,112	13,112
12. ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ						(331,540)
13. వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)						
ఎ. బేసిక్	(0.82)	(0.23)	2.18	(1.05)	1.00	(5.91)
బి. డైల్యూటెడ్	(0.82)	(0.23)	2.18	(1.05)	1.00	(5.91)
ఆర్థిక ఫలితాలకు సంబంధించిన గమనికలు చూడండి						

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు, స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com పై మరియు www.nseindia.com) వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.ilfsengg.com) నందు కూడా లభించును.
2) పై పేర్కొన్న స్టాండ్‌అలోన్/కన్సాలిడేటెడ్ ఫలితాలు, ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి, 4 నవంబర్, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For IL&FS Engineering and Construction Company Limited
సం/-
రాజీం రజా ఖాన్
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ప్రదేశం: నోయిడా
తేది: నవంబర్ 04, 2024

ADROIT INFOTECH LIMITED
CIN: L72300TG1990PLC011129
Registered office: Plot No. 7A, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad - 500 034
Tel: +91-40-23552284/85/86, Fax: +91-40-233552283,www.adroitinfotech.com, e-mail : cs@adroitinfotech.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

పూర్తి మొత్తం భారతీయ రూపాయలు లక్షల్లో, షేరడాటా మినహా

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	180.91	176.22	161.66	357.13	287.66	684.87	736.43	691.97	415.37	1,428.40	1,013.01	2,583.70
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	29.94	34.78	36.31	64.71	59.49	203.25	51.04	53.85	(123.64)	104.89	(75.59)	381.33
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	29.94	34.78	36.31	64.71	59.49	203.25	51.04	53.85	(123.64)	104.89	(75.59)	381.33
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	24.54	34.78	39.94	59.32	63.47	207.86	44.57	48.52	(72.44)	93.10	(29.02)	299.56
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	24.54	34.78	39.94	59.32	63.47	209.48	44.57	48.52	(72.44)	93.10	(29.02)	303.74
6	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-		-	-	-	-		-
7	ఈక్విటీ వాటా మూలధనం	2,400.51	2,332.07	2,112.29	2,400.51	2,069.51	2,123.40	2,400.51	2,332.07	2,112.29	2,400.51	2,069.51	2,123.40
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున) 1) బేసిక్	0.10	0.15	0.19	0.25	0.31	0.98	0.19	0.21	(0.34)	0.39	(0.14)	1.41
	2) డైల్యూటెడ్	0.06	0.11	0.19	0.15	0.31	0.98	0.12	0.15	(0.34)	0.24	(0.14)	1.41

గమనికలు: సెబీ (లిస్టింగ్ మరియు అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ముగిసిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్లు (ఫైలింగ్ యొక్క యుఆర్‌ఎల్: www.bseindia.com మరియు www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (https://www.adroitinfotech.com/investors.html) పై అందుబాటులో ఉంటాయి.

గమనికలు:
1) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించి& సిఫారసు చేసినవి మరియు 05 నవంబర్, 2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపైకి తీసుకోబడినవి. ఈ ఆర్థిక ఫలితాలపై సమీక్షను చట్టబద్దమైన ఆడిటర్లు నిర్వహించారు మరియు ఈ ఫలితాలపై మార్పులులేని రిపోర్టును జారీచేశారు.
2) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను ప్రచురించుటకు గ్రూప్ ఎంచుకుంది, ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలను ఇన్వెస్టర్లు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.adroitinfotech.com నందు చూడవచ్చును.
3) సెగ్మెంట్ రిపోర్టింగ్- సోల్ బిజినెస్ సెగ్మెంట్
ఐఎన్‌డి ఏఎస్ 108-ఆపరేటింగ్ సెగ్మెంట్స్‌లో వివరించినట్లు "మేనేజ్‌మెంట్ అప్రోచ్"పై ప్రాతిపదికన ఉంది, కంపెనీ సోల్ బిజినెస్ సెగ్మెంట్‌గా ఏదైతే మేనేజ్‌మెంట్ గుర్తించిన ఎస్ఏపి సపోర్టు సర్వీసుల యొక్క వ్యాపారంలో ప్రాథమికంగా నిర్వహిస్తున్నది. కావున, దాని అనుసరించి సెగ్మెంట్-వారీగా సమాచారం డిస్‌క్లోజర్ అవసరం లేదు, ఏర్పాటు చేయబడలేదు.
4) తేది.14 మే, 2024నాటి నాన్-ప్రమోటర్ గ్రూప్‌కు 31,00,000/- వారెంట్ల మార్పిడిపై 31,00,000/- ఈక్విటీ వాటాలను కంపెనీ కేటాయించింది. 15 జులై, 2024న వాటి ఆమోదం కొరకు బిఎస్ఇ మరియు ఎన్ఎస్ఇ ట్రేడింగ్ ఇచ్చినది. కంపెనీ యొక్క వాటా ఒక్కింటికి రాబడుల నిమిత్తం సదరు వాటాలు వర్తించునట్లుగా దామాషా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకోబడినవి.
5) అర్హతగల ఈక్విటీ వాటాదారులచే నిర్వహించిన ప్రతి 2 (రెండు) ఈక్విటీ వాటాలకు 3 (మూడు) ఈక్విటీ షేర్ల నిష్పత్తిలో హక్కుల ప్రాతిపదికన అర్హులైన ఈక్విటీ షేర్‌హోల్డర్లకు ఈక్విటీ షేరుకు రూ.15 చొప్పున (ఈక్విటీ షేరుకు రూ.5 ప్రీమియంతో సహా) ("ఇష్యూ ధర") నగదు కోసం అడ్రాయిట్ ఇన్ఫోటెక్ లిమిటెడ్ ("ఏఐఎల్" లేదా "కంపెనీ" లేదా "ఇష్యూయర్") యొక్క ముఖ విలువ రూ.10 చొప్పున ("ఈక్విటీ షేర్లు") యొక్క పాక్షికంగా చెల్లించిన ఈక్విటీ షేర్లు 3,25,01,068 వరకు కంపెనీ రైట్ ఇష్యూలను జారీ చేసింది మరియు కంపెనీ యొక్క డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి నిమిత్తం సదరు వాటాలు దామాషా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకోబడినవి. తేదీ నాటికి, కంపెనీ మొదటి కాల్ చేసింది, (షేర్ అప్లికేషన్ మనీ రూ.7.50తో సహా (షేర్ అప్లికేషన్ రూ.3.75 మరియు ఫస్ట్ కాల్ రూ.3.75). ఇందులో కంపెనీ 2,91,80,251 షేర్లపై రూ.7.50 పొందింది. డైరెక్టర్ల బోర్డు తేదీని నిర్ణయించిన తర్వాత మిగిలిన 33,20,807 షేర్లలో ఒక్కో షేరుకు రూ.3.75 బ్యాలెన్స్ మొత్తాన్ని కంపెనీ కాల్ చేస్తుంది.
6) గత కాలవ్యవధి/సంవత్సరం కొరకు అంకెలు పోల్చుటకు వీలుగా అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

బోర్డు కొరకు మరియు తరఫున
ADROIT INFOTECH LIMITED
సం/-
ఎస్. సుధాకిరణ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-11-2024

"బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్‌గైడ్‌తో అవగాహన

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పక్షుల గురించి భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ (హెచ్‌బీపీ) సభ్యులు రూపొందించిన "బర్డ్స్ ఆఫ్ తెలంగాణ" పాకెట్ గైడ్ ఉపయోగపడుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం ప్రజా భవన్‌లో ఆయన పాకెట్ గైడ్‌ను ఆవిష్కరించారు. ఈ పుస్తకం అవసరాన్ని హెచ్‌బీపీ కోర్ కమిటీ సభ్యులు భట్టికి వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పాకెట్ గైడ్‌ను రూపొందించినందుకు హెచ్‌బీపీ సభ్యులను అభినందించారు.హెచ్‌బీపీ అధ్యక్షులు అడెపు హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పక్షుల ఆహారం, వలసలు, పరిరక్షణ స్థితి గురించి తెలుసుకోవటానికి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రత్యేక జీవ వైవిధ్యంతో కూడుకున్న తెలంగాణ ప్రకృతితో మమేకం కావటానికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. మొత్తం 252 ముఖ్యమైన పక్షి జాతులను కలిగి ఉన్న ఈ పాకెట్ గైడ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉచితంగా అందజేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీజీపీ తేజ్‌దీప్‌కౌర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ విజయం

(మొదటిపేజీ తరువాయి)

తదితర నేతలు ట్రంప్‌కు శుభాకాంక్షల సందేశాలు పంపారు.

ఏ రాష్ట్రం ఎవరికి ?

అమెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాలలో ఉత్తర కరోలినా, జార్జియా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్‌లలో ట్రంప్ విజయం సాధించారు. మరో మూడు రాష్ట్రాలలోనూ ఆయనే ఆధిక్యతలో ఉన్నారు. ఫ్లోరిడాలో ట్రంప్ విజయం సాధించడంతో ఆయనకు 30 ఎలక్టొరల్ కాలేజీ ఓట్లు లభించాయి. 2020 ఎన్నికలలో కూడా ఫ్లోరిడాలో ట్రంప్‌కే విజయం చేకూరింది. టెక్సాస్‌లో సైతం ట్రంప్ ఆధిక్యత కనబరిచారు. ఆయన వరుసగా మూడోసారి ఈ రాష్ట్రంలో సత్తా చాటారు. టెక్సాస్‌లోని మొత్తం 40 ఎలక్టొరల్ ఓట్లూ ట్రంప్‌కే దక్కాయి.

రిపబ్లికన్లకు గట్టి పట్టున్న దక్షిణ కరోలినా, ఇండియానాలో ట్రంప్ వైపే ఓటర్లు మొగ్గు చూపారు. డెమొక్రాట్ల ప్రభావం అధికంగా ఉన్న న్యూయార్క్, మాసాచూసెట్స్, ఇల్లినాయిస్‌లో కమలా హారిస్‌దే పైచేయి అయింది. వాషింగ్టన్, ఒరేగాన్, కాలిఫోర్నియా, కొలరాడో, న్యూ మెక్సికో, మిన్నెసోటా, ఇల్లినాయిస్, న్యూయార్క్, వర్జీనియా, న్యూ హాంప్‌షైర్, కన్నెక్టికట్, వెర్మంట్ రాష్ట్రాలలో హారిస్‌కు ఆధిక్యత లభించింది. ఇడాహో, ఉతా, మొంటానా, వ్యోమింగ్, నార్త్ డకోటా, సౌత్ డకోటా, నెబ్రాస్కా, కాన్సాస్, ఒక్లహోమా, లోవా, మిస్సోరీ, అర్కాన్సస్, లౌసియానా, విస్కాన్సిన్, ఇండియానా, ఒహియో, టెన్నెస్సీ, వెస్ట్ వర్జీనియా, నార్త్ కరోలినా, మిసిసిపీ, అలబామా, జార్జియా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా వంటి రాష్ట్రాలు ట్రంప్‌కే ఓటేశాయి.

యుద్ధాలకు ముగింపు పలుకుతా

ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగిస్తూ తనను ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాకు 45వ, 47వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని అన్నారు. తుదిశ్వాస విడిచే వరకూ ప్రజల కోసమే పోరాడతానని ప్రకటించారు. పటిష్టమైన, సురక్షితమైన, సౌభాగ్యవంతమైన అమెరికాను సాధించే వరకూ విశ్రమించబోనని చెప్పారు.

ప్రపంచంలోని కొన్ని దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంపై ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధాలకు ముగింపు పలికి, శాంతియుత వాతావరణం ఏర్పడేలా కృషి చేస్తానని చెప్పారు. అయితే ఆయన తన ప్రసంగంలో ఎక్కడా ఉక్రెయిన్, ఇజ్రాయిల్ పేర్లను ప్రస్తావించలేదు. తన హయాంలో యుద్ధాలే జరగలేదని, ఐఎస్ఐఎస్‌ను నామరూపాలు లేకుండా చేశానని చెప్పుకొచ్చారు.

అప్పుడేం జరిగింది ?

గత ఎన్నికలలో పరాజయం పాలైనా ట్రంప్ దానిని అంగీకరించలేదు. యూఎస్ కాపిటాల్‌లో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ద్రోహానికి పాల్పడ్డారన్న ఆరోపణపై ట్రంప్‌కు శిక్ష కూడా విధించారు. ఆయనపై రెండు సార్లు హత్యాయత్నాలు జరిగాయి. అయినప్పటికీ ట్రంప్ అసాధారణ రీతిలో విజయాన్ని చేజిక్కించుకున్నారు. విస్కాన్సిస్ రాష్ట్రంలో గెలుపుతో ఆయనకు విజయానికి అవసరమైన 270 ఎలక్టొరల్ ఓట్లు లభించాయి.

భారత్‌కు దెబ్బే

(మొదటిపేజీ తరువాయి)

ఫస్ట్ ఎజెండా భారతీయ వస్తువులపై మరింత సుంకాలను మోపవచ్చు. ముఖ్యంగా వాహన రంగం, మద్యం, వస్త్ర, ఔషధ రంగాల భారత ఎగుమతులుకు అడ్డంకులు వేయవచ్చు. టారీఫ్‌లను పెంచడం ద్వారా అమెరికా మార్కెట్‌లో మన ఉత్పత్తులు పోటీ పడలేవు. దీంతో ఆయా కంపెనీల ఆదాయాలు పడిపోనున్నాయి." అని శ్రీవాస్తవ విశ్లేషించారు. చైనాపై అమెరికా కఠిన వైఖరి భారతీయ ఎగుమతిదారులకు కొంత ఉపశమనం కలిగించవచ్చున్నారు. అమెరికా-భారత్ దేశాల మధ్య 2022-23లో ద్వైపాక్షిక వాణిజ్యం 129.4 బిలియన్ డాలర్లుగా, 2023-24లో 120 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది.

ఇప్పటికే అధిక పన్నులు

అమెరికా ఇప్పటికే దిగుమతి ఉత్పత్తులపై అధిక పన్ను రేట్లను అమలు చేస్తోంది. జీటీఆర్ఐ రిపోర్ట్ ప్రకారం.. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) టారీఫ్ 2023 ప్రకారం.. అమెరికా దిగుమతులు చేసుకుంటున్న పాల ఉత్పత్తులపై 188 శాతం, పళ్లు, కూరగాయాలపై 132 శాతం, తృణధాన్యాలపై 193 శాతం, నూనె గింజలు, కొవ్వులు, నూనెలలపై 164 శాతం, పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై 150 శాతం చొప్పున సుంకాలు అమల్లో ఉన్నాయి.

"మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' నినాదం ఇచ్చిన ట్రంప్ టారీఫ్‌లను పెంచనున్నారు. ట్రంప్ అధికారంలోకి రావడం వల్ల మేము రక్షణలో పడనున్నాము. ఎలక్ట్రానిక్స్ రంగంపైనా ఒత్తిడి నెలకొనడంతో దెబ్బ తిననుంది." అని అంతర్జాతీయ ట్రేడ్ నిపుణులు బిస్వజిత్ ధర్ పేర్కొన్నారు. ట్రాన్స్-పసిఫిక్ పార్టనర్‌షిప్ (టిపిపి) నుండి ఇంతక్రితం ట్రంప్ వైదొలిగినందున, ఇండో-పసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ప్రాస్పెరిటీ (ఐపిఇఎఫ్)పై చీకటి మేఘాలు కమ్ముకోవచ్చన్నారు.ఈపీఈఎఫ్ అంశంలో ట్రంప్ విధానం ఎలా ఉంటుందో వేచి చూడాలని ధార్ పేర్కొన్నారు. ఈ అంశంపై డబ్ల్యూటీఓ చొరవను ఏమీ ఆశించలేమన్నారు. ట్రంప్ మరింత సమతుల్య వాణిజ్యం కోసం ముందుకు వస్తారని తాము ఆశిస్తున్నామని.. అయితే సుంకాల చుట్టూ వాణిజ్య వివాదాలు తలెత్తవచ్చని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కఠినతరం చేసే అవకాశం ఉందన్నారు.ఆర్థిక సంవత్సరం 2019-20 నుంచి 2023-24 మధ్య అమెరికాకు భారత సరుకుల ఎగుమతులు 46 శాతం పెరిగి 53.1 బిలియన్ డాలర్ల నుంచి 77.5 బిలియన్ డాలర్లకు చేరాయి. కాగా అమెరికా నుంచి భారత్‌కు 2019-20లో 35.8 బిలియన్ డాలర్ల దిగుమతులు చోటు చేసుకోగా.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 42.2 బిలియన్ దిగుమతులు నమోదయ్యాయి.

ప్రత్యామ్నాయ మార్కెట్లను వెతుక్కోవాలి

అమెరికా అధిక పన్నుల విధానం చేపడితే భారత తయారీ, సరఫరాలపై ప్రతికూల ప్రభావం పడనుందని ఇవై ఇండియా ప్రతినిధి అగ్నేశ్వర్ సేన్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, కెమికల్స్, ఫార్మా, ఆటో, ఇంజనీరింగ్ ఉత్పత్తుల వంటి ఎగుమతులపై భారత్ అధిక సుంకాలను ఎదుర్కోవాల్సి రావొచ్చన్నారు. భారత్ ప్రత్యామ్నాయ మార్కెట్లను వెతుక్కోవాలని సూచించారు. అదే విధంగా అమెరికా ఎగుమతులపైనా భారత్ సుంకాలు పెంచడం ద్వారా ప్రయోజనాలను కాపాడుకోవాలన్నారు. భారత ఐటీ అవుట్‌సోర్సింగ్ ఎగుమతులను ప్రభావితం చేసే ట్రంప్ చర్యలను ఎదుర్కోవడానికి భారత్ సిద్ధంగా ఉండాలన్నారు. వీసా నిబంధనల కఠినతరం చేయడం వల్ల భారతీయ ఐటి నిపుణులపై ప్రతికూల ప్రభావం పడనుందన్నారు. అదే విధంగా ట్రంప్ భారత విదేశాంగ విధానాన్ని పరిమితం చేసే అవకాశాలూ లేకపోలేదన్నారు.

కేశవాపూర్ రిజర్వాయర్ కాంట్రాక్ట్ రద్దు

- త్వరలో నూతన టెండర్లు పిలిచేందుకు నిర్ణయం
- కొత్త రూట్‌మ్యాప్‌తో తగ్గనున్న ప్రాజెక్ట్ వ్యయం
- మూసీలో గోదావరి జలాలను నింపాలనే లక్ష్యంగా ప్రణాళిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి తాగునీటి అవసరాల కోసం హైదరాబాద్‌కు తరలించేందుకు వీలుగా గత ప్రభుత్వం డిజైన్ చేసిన పనులను నిలిపివేసింది. కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇంజినీరింగ్ విభాగం జీవో జారీ చేసింది. ఈ నిర్ణయంతో దాదాపు రూ.2 వేల కోట్లు ఖజానాకు మిగులుతాయని ప్రభుత్వం తెలిపింది. ఆ ఖర్చుతో గోదావరి ఫేజ్- 2 స్కీంను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, గ్రేటర్ సిటీ అవసరాలకు తాగునీటిని అందించేలా ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీలను పంపింగ్ చేయనున్నారు. ఈ కొత్త రూట్ మ్యాప్‌కు ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే టెండర్లు పిలవాలని జలమండలి అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించిన సంగతి విధితమే.. పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీటిని మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు, అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మిస్తారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీలను తాగునీటి అవసరాలకు సరఫరా చేయాల్సి ఉంది. అనాలోచితమైన అలైన్‌మెంట్, అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో ఆరేండ్లు గడిచినా పనులు ముందుకు సాగలేదని ఉత్తర్వుల్లో పేర్కొంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లను నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్‌మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో గోదావరి నీటిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలిగిపోనున్నాయి. కేశవాపురం రిజర్వాయర్ నిర్మాణానికి అయ్యే ఖర్చు తగ్గనుంది. అక్కడ ఆదా అయ్యే ఖర్చుతో ఇంతకాలం నిర్లక్ష్యానికి గురైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్లు పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తాయని ప్రభుత్వం పేర్కొంది. హైదరాబాద్ తాగునీటికి ఒక కిలో లీటర్ ఫర్ డేకు రూ.48 వరకు ఖర్చవుతుండగా, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఒక కిలో లీటర్ ఫర్ డేకు రూ.4లకే అందుబాటులోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది.

పేదలున్న భూములపై స్టేటస్‌కో

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలో శిల్పా లేఔట్‌లోని 99 వేల గజాల భూమిని శిల్ప పయనీర్, ఫీనిక్స్ ఇన్ఫోసిటీలకు క్రమబద్ధీకరణ చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వుల అమలును యథాతథంగా ఉంచాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఫీనిక్స్ కోరిన మేరకు ఆ భూమిని బ్యాన్డ్ లిస్ట్ నుంచి తొలగించాలని కలెక్టర్‌కు గతేడాది జులైలో ప్రభుత్వం మెమో ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ 150 మంది వేసిన పిటిషన్లను జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి బుధవారం విచారించారు. పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్న స్థలాన్ని ఇవ్వడానికి వీల్లేదని పిటిషనర్ల లాయర్ వాదించారు. జీవో 166, 58, 59ల కింద స్థలాల క్రమబద్ధీకరణకు అప్లికేషన్లు కూడా పెట్టుకున్నారని వివరించారు. పేదలను ఖాళీ చేయించి శిల్పా పయనీర్, ఫీనిక్స్ ప్రయివేటు లిమిటెడ్‌కు తా జాగా ఇవ్వడాన్ని అడ్డుకోవాలని కోరారు. ప్రభుత్వానికి నోటీసులిచ్చిన హైకోర్టు విచారణను వచ్చే నెల నాలుగో తేదీకి వాయిదా వేసింది.

సీఎంపై కేసు నమోదు చేయాలని ఆదేశాలివ్వలేం

సీఎం రేవంత్‌రెడ్డి గత నెల ఆరో తేదీన పాలమూరు జిల్లాలో జరిగిన సభలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై అనుచిత విమర్శలు చేశారనీ, సీఎంపై బంజారాహిల్స్ పీఎస్‌లో ఫిర్యాదు చేస్తే నమోదు చేయలేదంటూ బీఆర్ఎస్ నాయకుడు వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సభలు, సమావేశాల్లో నాయకులు మాట్లాడిన విమర్శల ఆధారంగా కేసు ఎలా నమోదు చేయగలమని ప్రశ్నించింది. సీఎం రేవంత్‌రెడ్డిపై అక్టోబరు 22న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ వేసిన పిటిషన్‌ను కొట్టేసింది. పిటిషన్ విచారణార్హత లేదని చెప్పి కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

స్పీకర్‌కు కోర్టులు ఆదేశాలివ్వజాలవు : ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ఏజీ వాదన

బీఆర్ఎస్ తరపున గెలుపొందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ దాఖలైన పిటిషన్లపై కోర్టులు న్యాయ సమీక్ష చేసేందుకు విధివిధానాలున్నాయనీ, స్పీకర్ నిర్ణయం తీసుకున్న తర్వాతే కోర్టులు న్యాయసమీక్ష చేసే వీలుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ ఏ.సుదర్శన్‌రెడ్డి, ఇతర సీనియర్ అడ్వకేట్లు బుధవారం హైకోర్టులో వాదించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లలో ఫలానా తేదీలోపు నిర్ణయం తీసుకోవాలని గడువు నిర్ణయించే అధికారం కోర్టులకు లేదన్నారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన పది రోజులకే బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిందని ఆక్షేపించారు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి కనీస గడువు కూడా ఇవ్వలేదన్నారు. దీనికితోడు తమ పిటిషన్లను స్వీకరించడం లేదంటూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నాలుగు వారాలు గడువిస్తున్నామనీ, అప్పటిలోగా విచారణ అంశంపై తగిన నిర్ణయం తీసుకోని పక్షంలో తామే ఉత్తర్వులు జారీ చేయాల్సి వస్తుందని సెప్టెంబర్ తొమ్మిదో తేదీన స్పీకర్ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాలను జారీ చేశారు. ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణను కొనసాగించింది. 'పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై చర్య తీసుకునే వ్యవహారం స్పీకర్ విధుల్లో భాగం. ఇందులో కోర్టుల జోక్యం చేసుకునే పరిధి పరిమితం. నిర్ణయం తీసుకోకముందే స్పీకర్ చర్యలపై న్యాయసమీక్షకు కోర్టులకు అధికారం లేదు' అని ఎమ్మెల్యేల తరపున సీనియర్ న్యాయవాదులు రవీంద్ర శ్రీవాత్సవ, పి.శ్రీరఘురాం వాదించారు. విచారణను గురువారానికి ద్విసభ్య ధర్మాసనం వాయిదా వేసింది.

మెడికల్ పీజీ అడ్మిషన్లలో లోకల్ కోటాపై వివరణ ఇవ్వండి

పీజీ మెడికల్ అడ్మిషన్లలో లోకల్ కోటా విధానంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీకి బుధవారం హైకోర్టు నోటీసులిచ్చింది. విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది. పీజీ మెడికల్ అడ్మిషన్ల నిబంధనలకు సవరణ తీసుకొస్తూ ప్రభుత్వం గత నెల 28న జారీ చేసిన జీవో 148ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారించింది. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను వాయిదా వేసింది.

9న మైటా దశాబ్ది ఉత్సవాలకు కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మలేషియా తెలంగాణ అసోసియేషన్ (ఎంవైటీఏ) దశాబ్ది ఉత్సవాలు ఈ నెల 9న జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి , ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్, బాల్క సుమన్ , పార్టీ ప్రతినిధులతో కలిసి హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో మలేషియాలోని ఈ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకోగా, దాన్ని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.తిరుపతి కేటీఆర్‌ను ఆహ్వానించారు.

'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' నిబంధన తెలుసా?

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి, మంత్రులు అడ్డగోలు అవినీతికి, దోపిడీలకు పాల్పడుతున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి వివిధ టెండర్లను ఎలా అప్పజెపుతారంటూ ఆయన నిలదీశారు. దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్టు పొంగులేటి, మేఘా కృష్ణారెడ్డి సంస్థలకు ముఖ్యమంత్రి రేవంత్ రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులను అప్పనంగా కట్టబెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి చాలవన్నట్టు అదానీకి రామన్నపేటలో అంబుజా సిమెంట్స్‌కు అనుమతులిచ్చారని దుయ్యబట్టారు. మంత్రి పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులు జరిగి, నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకూ చర్యలేవన్నారు. దీనిబట్టే కాంగ్రెస్, బీజేపీ బంధం ఎంత బలంగా ఉందో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఆ రెండు పార్టీల అపవిత్ర బంధాన్ని బయటపెడతామని హెచ్చరించారు.

బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ముఠాగోపాల్ తదితరులతో కలిసి కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మేఘా ఇంజినీరింగ్ సంస్థను 'ఈస్ట్ ఇండియా కంపెనీ' అంటూ విమర్శించిన సీఎం రేవంత్, ఇప్పుడు అదే సంస్థకు పనులు ఎలా అప్పజెపుతున్నారంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సైతం మేఘా కృష్ణారెడ్డి... ఒక పొలిటికల్ మాఫియా అంటూ ఆరోపణలు గుప్పించారని తెలిపారు. సీఎంకు, ఇతర కాంగ్రెస్ నాయకులకు అప్పుడు పనికిరాని సంస్థ ఇప్పుడు ముద్దొస్తోందా? అని ఎద్దేవా చేశారు.



దానిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని అడిగారు. హైదరాబాద్‌కు తాగు నీటి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టును, రేవంత్ సర్కారు పట్టించుకోవటం లేదని కేటీఆర్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మేఘా కంపెనీ క్రిమినల్ నిర్లక్ష్యం వల్ల అక్కడ రిటైనింగ్ వాల్ కూలిపోయిందన్నారు. ఈ విషయం బయటకు పొక్కకుండా ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు జాగ్రత్త పడ్డారని విమర్శించారు.

మేడిగడ్డ ఘటనతో లక్ష కోట్లు నీటి పాలయ్యాయంటూ ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతలు...సుంకిశాలపై ఇప్పటి వరకూ నోరెందుకు మెదపటం లేదని ప్రశ్నించారు. మేఘా కంపెనీని ఎందుకు బ్లాక్ లిస్టులో పెట్టలేదంటూ నిలదీశారు. మరోవైపు అదే సంస్థకు రూ.4,350 కోట్ల విలువైన కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని అప్పగించటం శోచనీయమన్నారు. ఎల్ అండ్ టీని, ఎస్సీపీని కాదని కేవలం మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీలకే పనులు అప్పజెప్పటంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఆయా సంస్థలతో ముఖ్యమంత్రి కుమ్మక్కై డబ్బులు దండుకుంటున్నారంటూ ఆరోపించారు. కాళేశ్వరం నీటిని గండిపేటలో కలిపి మూసీలోకి పంపిస్తామనే పేరుతో ప్రభుత్వ పెద్దలు మరో రూ.5,500 కోట్ల కుంభకోణానికి తెరలేపారని విమర్శించారు. ఈ ప్రాజెక్టును కూడా మేఘాకే ఇవ్వనున్నారని తెలిపారు. ఇలాంటి సంస్థల నుంచి దండుకున్న డబ్బును ఢిల్లీకి పంపనున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల కోసం ఇప్పటికే సంచులు పంపారంటూ విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గతంలో ఆయనే 'ఈస్ట్ ఇండియా కంపెనీ' అంటూ చెప్పిన మేఘా సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వ నగ్న స్వరూపాన్ని ప్రజల ముందు బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ప్రాజెక్టులు, టెండర్లు, పనులకు సంబంధించి ఇప్పుడున్న అధికారులు... రేవంత్ మాట విని ఆయన చెప్పినట్టు సంతకాలు పెడితే, రాబోయే రోజుల్లో ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న దందాలపై తెలంగాణకు నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రధాని మోడీ కూడా ఇతర రాష్ట్రాల పర్యటన సందర్భంగా... ఇక్కడి కాంగ్రెస్ నేతల గురించి మాట్లాడతారు, కానీ తెలంగాణకు వచ్చినప్పుడు మాత్రం వారిపై ప్రశంసలు కురిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్... తన బావమరిదికి అప్పజెప్పిన అమృత్ టెండర్ల గురించి మోడీకి తెలియదా? అని ప్రశ్నించారు. అవినీతిలో కూరుకుపోయిన మంత్రి పొంగులేటి కోహినూర్ హోటల్లో అదాని కాళ్ల మొక్కటం ద్వారా తనపై ఎలాంటి కేసులు లేకుండా చూసుకున్నారని ఎద్దేవా చేశారు. ఇందుకు సంబంధించి సీఎం రేవంత్ ఇంట్లోనే గౌతమ్ అదానీతో ఆయన నాలుగు గంటలపాటు చర్చలు జరిపారని అన్నారు. ఇవన్నీ మరిచి రాజకీయ బాంబులు, అరెస్టులంటూ పొంగులేటి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆ రకంగా జోష్యం చెప్పటానికి ఆయనేమైనా హోం మంత్రా? డీజీపీయా? అంటూ చురకలంటించారు.

థ్యాంక్స్...

- డిప్యూటీ సీఎంకు టీఐఎస్ఎమ్ఏ కృతజ్ఞతలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ ఛార్జీలు పెంచకపోవడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయమని ఐరన్ అండ్ స్టీల్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం అసోసియేషన్ ప్రతినిధిబృందం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రజాభవన్‌లో కలిసి కరెంటు చార్జీలు పెంచనందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచితే స్టీల్, ఐరన్ పరిశ్రమలు మూసివేసుకొనే పరిస్థితి ఏర్పడేదని ఆందోళన వ్యక్తంచేశారు. 24 గంటల నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా వల్ల తమ పరిశ్రమ ఇప్పుడిప్పుడే స్థిర పడుతున్నదని చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని పారిశ్రామిక రంగం వృద్ధి చెందాలని ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం కోరారు. పరిశ్రమలకు తక్కువ ధరలో వనరులు అందచేస్తామనీ, దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని వివరించారు. స్టీలు, ఐరన్ పరిశ్రమల్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని సూచించారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో అసోసియేషన్ జాయింట్ ప్రెసిడెంట్ ప్రమోద్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ నీరజ్ గొయెంక, జాయింట్ సెక్రెటరీ సుధాంశు శేఖర్, కోశాధికారి వినోద్ అగర్వాల్ తదితరులు ఉన్నారు.

సర్వేపై అపోహలొద్దు

- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి
- ఆటంకాలు కల్పిస్తే చట్టపరమైన చర్యలు : మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6 నుంచి 30 వరకు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, సర్వేపై ప్రజలు ఎలాంటి అపోహలూ పెట్టుకోవద్దని బీసీ సంక్షేమం, రవాణా శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని జిల్లాల్లోనూ బుధవారం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ చేసిందన్నారు. ఎన్యుమరేటర్ బ్లాక్‌గా గుర్తించిన మ్యాప్ ప్రకారంగా ఇండ్లను సర్వే చేసి స్టిక్కర్ వేసి ఇంటి యజమానులకు సమగ్ర కుటుంబ సర్వేపై సమాచారం ఇస్తారన్నారు. సర్వేపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇండ్ల సర్వేకు 88 వేల మంది ఎన్యుమరేటర్లను నియమించినట్టు తెలిపారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 ఇండ్లు కేటాయించారని, కుటుంబానికి సంబంధించిన అన్ని రకాల సమాచారం తీసుకుంటారని అన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకూ గురి కావద్దని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులు తెలుసుకునే ప్రయత్నమే ఈ సర్వే అని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న సమాచారంతో భవిష్యత్‌లో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వేతో ఎవరికీ అన్యాయం జరగదని, ఇబ్బందులు కలగవని, భవిష్యత్‌లో అందరికీ న్యాయం జరిగేలా దోహదపడుతుందని చెప్పారు. ఈ సర్వేతో రాష్ట్రం దేశానికే దిక్సూచి కాబోతుందన్నారు. ప్రజలను భ్రమ పెట్టి, భయపెట్టే విధంగా ప్రవర్తించకూడదని, అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. సర్వేకు ఆటంకాలు కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచార సేకరణ అధికారికి అన్ని వర్గాల వారు పూర్తిగా సహకరించి సమగ్ర సమాచారాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

యుద్ధాలు ఆపుతా

(మొదటిపేజీ తరువాయి)

ట్రంప్ తెలిపారు. నాలుగేండ్లు యుద్ధాలు లేవని, కేవలం ఐసీఎస్‌ను ఓడించామని, రికార్డు టైంలో ఐసీఎస్‌పై విక్టరీ సాధించినట్లు చెప్పారు. యుద్ధాలు ప్రారంభిస్తారని తనపై ఆరోపణలు చేశారని, తానేమీ కొత్త యుద్ధాలను ప్రారంభించడం లేదని, వాటిని ఆపబోతున్నానని వెల్లడించారు. అయితే తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే 24 గంటల్లోనే రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపనున్నట్టు ట్రంప్ పేర్కోన్న విషయం విదితమే. ఈ ప్రసంగంలో ట్రంప్ స్వదేశీ విధానాలపై అధిక ప్రాధాన్యతనిచ్చారు.

కంసన్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

- ఖాళీ బూడిదైన పరిశ్రమ
- ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది
- సుమారు రూ.30 కోట్ల ఆస్తి నష్టం



నవతెలంగాణ-కొత్తూరు

కంసన్ హైజెన్ కేర్ పరిశ్రమలోని డైపర్ తయారీ ప్లాంట్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ఖాళీ బూడిదైంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలో మంగళవారం అర్థరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ సమీపంలో ఉన్న కంసన్ హైజెన్ కేర్ పరిశ్రమలోని డైపర్ తయారీ ప్లాంట్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగి షెడ్డు మొత్తం మంటలు వ్యాపించాయి. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో పరిశ్రమలో సుమారు 50 మంది కార్మికులు పని చేస్తున్నారు. కార్మికులకు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని కంపెనీ నిర్వాహకులు తెలిపారు. మంటలను అదుపు చేసేందుకు షాద్‌నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ల నుంచి ఫైర్ ఇంజన్లను రప్పించారు. ఫైర్ సిబ్బంది, స్థానిక పోలీసులు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. అప్పటికే పరిశ్రమ మొత్తం కాలి షెడ్డు కూలిపోయింది. షెడ్డులోని సుమారు రూ.30 కోట్ల విలువ చేసే మిషనరీ, మెటీరియల్ పూర్తిగా కాలిపోయాయి. పరిశ్రమ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు నందిగామ పోలీసులు తెలిపారు.

సాగర్‌లో విద్యుత్ ఉత్పత్తిపై కేఆర్ఎంబీ ఆంక్షలు

- అవసరమైతే ఉత్పత్తి చేస్తామంటున్న జెన్కో

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్‌లో జల విద్యుత్ ఉత్పత్తిపై కృష్ణా రివర్ మేనేజిమెంట్ బోర్డు ఆంక్షలు విధించింది. ఈ విషయంలో ఇప్పటికే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని రెండు రాష్ట్రాలకు సంబంధించి రెండో పంటకు కూడా సాగునీరు ఇచ్చేలా, సరిపోయేంత తాగునీరు ఉండేలా చూసుకోవాలని తెలియజేసింది. దీని కోసం నాగార్జునసాగర్‌లో ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిపై ఆంక్షలు పెట్టింది. అయితే, ఈ విషయంలో నాగార్జునసాగర్ జెన్‌కో చీఫ్ ఇంజినీర్ మంగేష్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల మేరకు ఉత్పత్తి చేపడతామన్నారు. నాగార్జునసాగర్ జలాశయంలో 580 అడుగుల నీటిమట్టం ఉన్నంతవరకు జెన్‌కో విద్యుత్ ఉత్పత్తిని చేపట్టే వెసులుబాటు ఉందని తెలిపారు. ఏదైమైనా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము పని చేస్తామని చెప్పారు.



పడకేసిన పారిశుధ్యం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్
పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో జాతీయ రహదారి పక్కన చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. వచ్చిపోయేవారికి ఇబ్బందిగా మారడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ శానిటేషన్ అధికారులు స్పందించి ఈ చెత్తను తొలగించాలని పలువురు వేడుకుంటున్నారు.

మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ

నవతెలంగాణ-తుర్కయంజాల్
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కౌన్సిలర్ మేతరి అనురాధదర్శన్ బుధవారం తన నివాసంలో నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో పని చేసే కార్మికులు పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. తన వార్డులో పనిచేసే కార్మికులకు గత ఐదేండ్ల నుండి ప్రతీ యేట నూతన వస్త్రాలను అంద జేస్తున్నట్టు తెలిపారు.



సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహనా సదస్సు





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్
సైబర్ జాగృథ్ దివాస్‌లో భాగంగా శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్‌పై రాచకొండ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ సీఐ సూర్య నాయక్‌లు హాజరై మాట్లాడారు. సైబర్ క్రైమ్ ప్రపంచాన్ని వణికిస్తోందని, రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతూ వస్తున్నాయని సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కల్గి ఉండాలన్నారు. నేరాలను తగ్గించడం కోసం ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఆంటీ నార్కోటిక్ బ్యూరో వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు నేరాల జోలికి వెళ్లకుండా తమ భవిష్యత్‌ను కాపాడుకోవాలన్నారు. సెల్ ఫోన్‌ను చదువుకు/విజ్ఞానం కోసం మాత్రమే ఉపయోగించాల న్నారు. తల్లీదండ్రులు అందుకు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంట నే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ లేక cybercrime. gov.in రిపోర్టు చేయాలని సూచించారు. ప్రభుత్వం సైబర్ క్రైంకు ప్రత్యేకమైన వింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికీ సోషల్ రెస్పాన్సిబిలిటీ అవసరమని, డ్రగ్స్ రహిత సైబర్ రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు.

రోడ్ల మీదికి నీళ్లు వదలొద్దు : నగేష్ నాయక్



నవతెలంగాణ - ఎల్బీనగర్
వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ నుండి రైతు బజార్ వరకు ప్రధాన రోడ్ల పైకి టీ స్టాల్, టిఫిన్ సెంటర్, షాప్‌లు, ఇండ్ల యజమానులు విచ్చలవిడిగా నీళ్లు వదులుతున్నారని.. దీనివలన వాహనదారులకు, పాదచారులకు, స్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు అసౌకర్యంగా మారిందని ఎల్బీనగర్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ నగేష్ నాయక్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ వనస్థలిపురం కాంప్లెక్స్‌లో ఉన్న అనేక షాపులు, టీ స్టాల్ యజమానులు విచ్చలవిడిగా రోడ్లపైకి నీళ్లు వదిలి వేస్తున్నారని, దీంతో నీళ్లు వృథాగా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
స్కూలు విద్యార్థులకు, రోడ్లపై నడుచుకుంటూ వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్లపైకి నీళ్లు వదిలితే పెనాల్టీ వేస్తామని హెచ్చరించారు. జీహెచ్‌ఎంసీకి సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రోడ్లపైకి నీళ్లు వస్తున్నాయని అనేక మంది జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు రోజు రోడ్లను పరిశుభ్రపరడం ఇబ్బందికరంగా ఉందన్నారు. వనస్థలిపురం కాంప్లెక్స్‌లో అనేక షాపులు, టీ స్టాల్‌ను పరిశీలించినట్లు తెలిపారు. రోడ్లపైకి నీళ్లు వదులుతున్న అనేక మందిని గుర్తించినట్లు తెలిపారు. ఓ టిఫిన్ సెంటర్ యజమాని విచ్చలవిడిగా రోడ్లపైకి నీళ్లు వదులుతుంటే ఆ టిఫిన్ సెంటర్ యజమానికి పెనాల్టీ వేసినట్లు తెలిపారు. వ్యాపారస్తులు జీహెచ్‌ఎంసీకి సహకరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ -అబ్దుల్లాపూర్‌మెట్
అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ గ్రామపంచాయతీ పరిధిలోని జేఎన్‌ఎన్ యూఆర్‌ఎం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఈర్లపల్లి శ్రీనివాస్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు కేతారాజు నర్సింహ మాట్లాడుతూ జేఎన్‌ఎన్ యూఆర్‌ఎం కాలనీలోని బ్లాక్ నెం. 70, 182, 186, 169, 181 , 165 145, 143 నుండి డ్రైనేజీ రోడ్లపై ప్రవహించడం జరుగుతుందని, కాంట్రాక్టర్ చేపట్టిన నాసిరకం పనుల వల్ల డ్రైనేజీలు కృంగిపోయి అందులో చెత్త చేరి మురికి మీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుందన్నారు. కలుషిత నీరు, అపరిశుభ్రత వల్ల సీజనల్, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. డ్రైనేజీ వల్ల ప్రజలకు ఇబ్బందిగా మారి ఆరోగ్య సమస్యలు కలుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకుని డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు, శాఖ ఇంచార్జి కేతరాజు నరసింహ, శాఖ కార్యదర్శి నాగవల్లి యాదగిరి, సీనియర్ నాయకుడు ఐతరాజు భిక్షపతి, బీకేఎంయూ గౌరవ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ సాగర్, మహిళా సమాఖ్య శాఖ కార్యదర్శి కమిళ్ళ చందన, అధ్యక్షురాలు ఏనుగోటి లక్ష్మి, బీకేఎంయూ మండల అధ్యక్షులు పానుగంటి సాయిలు, వాసిరెడ్డి లక్ష్మి చిట్ల జంగయ్య, తెరల లక్ష్మి తదితరులు ఉన్నారు.

సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్
రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడం కోసం ఎంతో కృషి చేస్తుందని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు కొండ శ్రవణ్ కుమార్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సురేష్, రాజ్ కుమార్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం



నవతెలంగాణ-హయత్ నగర్
ఓ బాలుడు అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ సూర్య వంశీ కాలనీ.. రంగ నాయకుల గుట్ట నివాసి అయిన గుంజ ఆనంద్ అనే బాలుడు ఈ నెల 5న రేషన్ బియ్యం తెచ్చి ఇంటి వద్ద కూర్చున్నాడు. అప్పుడు ఓ గుర్తు తెలియని వ్యక్తి ద్వీ చక్ర వాహనంపై వచ్చి అతడిని చితకబాది ఎత్తుకెళ్లారని అతని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



నవతెలంగాణ - హయత్ నగర్
ఓ యువతి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఇబ్రాహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని తొర్రూర్‌లో రాజీవ్ గృహ కల్పలో నివాసం ఉంటున్న తిమ్మాయిపల్లి సంధ్యారాణి రామంతాపూర్‌లో ఉన్న ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. రోజు మాదిరిగా ఈ నెల 5న విధులకు వెళ్తున్నానని చెప్పి ఆఫీస్‌కు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె తల్లీదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విజిబుల్ పోలీసింగ్‌కు సహకరించాలి : ఏసీపీ కృష్ణయ్య



నవతెలంగాణ- హయత్ నగర్
విజిబుల్ పోలీసింగ్‌కు ప్రజలు సహకరించాలని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య అన్నారు. రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతీ రోజు ఎల్బీనగర్ డివిజన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా బుధవారం మన్సూరాబాద్‌లోని డబుల్ బెడ్ రూమ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్, వాహన ధ్రువ పత్రాలు తప్పనిసరిగా తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్రిబుల్ రైడింగ్, నిషేధిత సరుకులు రవాణా చేయకూడని వెల్లడించారు. ద్వీ చక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ లు వాడాలని, లేకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎల్బీనగర్ ఇన్ స్పెక్టర్ వినోద్ కుమార్ కూడా ఉన్నారు.

'సామాజిక న్యాయం కోసమే కుల గణన'



నవతెలంగాణ-ఎల్బీనగర్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే (కులగణన) నిర్వహణ గడ్డి అన్నారం డివిజన్‌లోని కోదండరాం నగర్ కాలనీ సీసాలబస్తీలో బుధవారం ప్రారంభించారు. ఈ సర్వేను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని తమ వద్ద ఉన్న సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఉప కమిషనర్ సుజాత, కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, రమేష్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, యాదాశంకర్, బైర శంకర్, విజయలక్ష్మి, వాణి, రాము, విక్కీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్
రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తున్న కుల గణనతో సామాజిక మార్పు జరగడం ఖాయమని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్‌లో ఉన్న కమ్యూనిటీ భవనంలో తెలంగాణ రాష్ట్ర కుటుంబ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కుల గణన సర్వేకి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నిన్న హైదరాబాద్‌లో బీసీ కులగణన పట్ల మేధావుల, సంఘాల సభ్యుల అభిప్రాయం తీసుకొని రానున్న రోజుల్లో దేశంలో మొత్తం నిర్వహిస్తామనడం మన రాష్ట్రానికి గర్వించదగ్గ విషయం అన్నారు.
ఈ కార్యక్రమంలో డీఈఈలు జ్యోతి రెడ్డి, నర్సింహరాజు, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బండారి మనోహర్, గూడెపు ఇంద్రసేన, బంగారు అనిత ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు బాలకృష్ణ, విజయ్, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




సమగ్ర సర్వేతో రిజర్వేషన్లు..
కులగణనతో అన్ని వర్గాలకు సమ న్యాయం

కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వే ద్వారా పేదలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వస్తాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కుల గణనను అధికార యంత్రాంగం ప్రారంభించిందన్నారు. ఈ నెల 30 నాటికి కుల గణన సర్వే పూర్తి అవుతుందన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో వెనుకబాటు లేకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణనపై దిశానిర్దేశం చేశారని... అందువల్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కుటుంబ సర్వేపై అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్టికర్స్ వేసిన ఇళ్లకు ముందుగానే సమాచారం ఇచ్చి ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు వస్తారని... అందువల్ల పూర్తి సమాచారంతో ప్రజలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కుల గణన పూర్తి చేశాక జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని...ఏ వర్గం నష్టపోకుండా ఉండేందుకే ఈ సమగ్ర సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు.

'కేంద్ర ప్రభుత్వం కూడా
జనగణనతోపాటు సమగ్ర కులగణన చేయాలి'



నవతెలంగాణ-హయత్‌నగర్
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2025లో చేపట్టబోయే జనగణనతో పాటు సమగ్ర కుల గణన చేపట్టాలని, అదేవిధంగా దేశ వ్యాప్తంగా ఓబీసీ కులాల జనాభా చట్ట సభలలో బీసీ రిజర్వేషన్లు కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కులగణన, సమగ్ర కుటుంబ సర్వే చేయడం యావత్ తెలంగాణ ప్రజలు హర్షించదగ్గ విషయమన్నారు. బీసీ కులాల ప్రజలు,యువకులు, ఉద్యోగస్తులు, మేధావులు, సంఘాల నాయకులు కుల గణన సర్వేకు సహకరించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల జనాభా లెక్కలు లెక్కించి వారి స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించి.. వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇస్తుంటే హిందూ సమాజం యొక్క ఐక్యత దెబ్బతింటుందని అనడం సిగ్గు చేటని దీనిపైన కేంద్ర, రాష్ట్ర బీజేపీ నాయకులు ఆలోచించాలని హితవు పలికారు.
తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణనకు ఆటంకాలు సృష్టించే ఆధిపత్య కులాల శక్తుల పట్ల బీసీ కులాల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసి 10 సంవత్సరాలు ఫామ్ హౌస్‌లో పడుకొన్న రాజకీయ అజ్ఞాతవాసి బీఆర్ఎస్ ప్రతిపక్ష నేత కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కుటుంబ పాలన నడిపి.. లక్షల కోట్లు కొల్లగొట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని విమర్శించారు. సమగ్ర కులగణనను వ్యతిరేకిస్తున్న బీజేపీని బీసీ కులాల ప్రజలు నిలదీయాలన్నారు. 2014 కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకముందు దేశవ్యాప్తంగా సమగ్ర కులగణనకు డిమాండ్ చేసిన బీజేపీ..పార్లమెంటులో ఆందోళన చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక కులగణన కాదు కదా పదిహేను శాతం ఉన్న అగ్రకులాలకు 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కల్పించిందని ఆరోపించారు. బీజేపీ దేశ వ్యాప్త కులగణనను ఎందుకు చేయడం లేదని మండి పడ్డారు. రాష్ట్ర బీజేపీ నాయకత్వం కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలను ప్రశ్నించడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు కుమ్మక్కైన విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

ఎక్కడికెళ్లినా వృత్తి ధర్మం మరవొద్దు

ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్

నవతెలంగాణ-హయత్‌నగర్
విధుల్లో భాగంగా ప్రభుత్వ అధికారులు గానీ, సిబ్బంది గానీ ఎక్కడికి వెళ్లినా తమ తమ వృత్తి న్యాయం మరువొద్దు అని ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ నుండి కానిస్టేబుల్ (రైటర్) సి. శివ గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించి.. మేడిపల్లి పోలీసుస్టేషన్‌కు బదిలీపై వెళ్తుండగా.. స్టేషన్ సిబ్బంది బుధవారం శివను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహలో ప్రతిభ కనబరిచి అందరితో సఖ్యతగా మెలిగి బదిలీపై వెళ్లడం కొంచం బాధాకరం అని అన్నారు. అయిన బదిలీలు సర్వ సాధారణం అని పేర్కొన్నారు.



చిన్నారులు ఎదగడానికి హక్కులు ఎంతో ముఖ్యం

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాసగుప్త



నవతెలంగాణ- నాగోల్
చిన్నారులు ఎదగడానికి హక్కులు వారికి ఎంతో ముఖ్యమని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో బాలల హక్కులు పరిరక్షణ పోస్టర్‌ను నాగోలులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం శ్రీనివాస్ గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ చిన్నారులు ఎదగడానికి వారికి హక్కులు ఎంతో ముఖ్యమైనవని, చదువు, స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ హక్కులను ఖచ్చితంగా అమలు చేసి.. వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని ఆయన అన్నారు. డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాల మూలంగా యువత భవిష్యత్ అంధకారం అవుతుందని, అందరం కలిసి యువతను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. యువతకు విచ్చలవిడిగా మద్యం అలవాటు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అలవాటు, చదువు, సంస్కారం కోల్పోవడం ఇలాంటి దుర్ఘటనల వలన మనం మన సమాజాన్ని ఒక హీన సమాజంగా చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సేవ అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ట్రంక్ లైన్‌తో డ్రయినేజీ సమస్యకు పరిష్కారం'



నవతెలంగాణ - తుర్కయంజాల్
ట్రంక్ లైన్ ఏర్పాటుతో కమ్మగూడలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించిందని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో రూ.కోటితో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మగూడ పరిధిలోని రాజ్ రంజిత్ ప్రైమ్ హోమ్స్ కాలనీ, నవభారత్ కాలనీ, ప్రగతి నగర్ కాలనీ ఫేజ్-3, సాయి ప్రియ నగర్ కాలనీ, వెంకటేశ్వర నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో ఎన్నో రోజులుగా మురుగు నీటి సమస్య ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సహకారంతో ట్రంక్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ నాయక్, రాజు నాయక్, డా.రాగ్యా నాయక్, వెంకటేష్ యాదవ్, వివిధ కాలనీల అధ్యక్షులు పాల్గొన్నారు.

మొదటి రోజు స్టిక్కరింగ్, హౌస్ లిస్టింగ్ చేశాం : కమిషనర్



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్
ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మొదటి రోజు పెద్ద అంబర్‌పేట మున్సిపల్‌లో ఇంటింటికి స్టిక్కరింగ్, హౌస్ లిస్టింగ్ చేపట్టినట్లు కమిషనర్ రవీందర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేలో భాగంగా పెద్ద అంబర్‌పేట పురపాలక సంఘం పరిధిలో మొత్తము 177 ఎన్యూమరేషన్ బ్లాక్స్ గా విభజించి సుమారుగా 26వేల కుటుంబాలను గుర్తించినట్టు తెలిపారు. బుధవారం 177 ఎన్యూమరేషన్ బ్లాక్స్‌కు గాను 10,350 కుటుంబాలకు స్టిక్కరింగ్, హౌజ్ లిస్టింగ్ చేసినట్లు వెల్లడించారు. ఈ సర్వేలో ప్రజలు భాగస్వాములై సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీ ఏ పీడీ, ప్రత్యేక అధికారిని, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి'



నవతెలంగాణ - బడంగ్ పేట్
వాహనదారులు ప్రయాణం చేసే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వనస్థలిపురం ట్రాఫిక్ ఎస్ఐ జీ.నర్సింగరావు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సేవ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా బుధవారం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని పాటించాలని సూచించారు. రోడ్డు దాటే సమయంలో ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, మీర్‌పేట్ ఎస్ఐ తరంగ పాణి, డీన్ మల్లికార్జున్, సి బ్లాక్ ఇంచార్జి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలందరూ సహకరించాలి: కార్పొరేటర్



నవతెలంగాణ - హస్తినాపురం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు డివిజన్ ప్రజలందరూ సహకరించాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరారు. డివిజన్ పరిధిలో గల తుల్జా భవాని నగర్‌లో కుల గణనపై బుధవారం జరిగిన సర్వేలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పటేల్, డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల గణన సర్వేలో ప్రతి కుటుంబం పూర్తి వివరాలను అధికారులకు వెల్లడించి నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



● బాలాజీ నగర్ ఏఈ సాంబ శివరావు

నవతెలంగాణ - జవహర్‌నగర్

విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు కత్తిరిస్తుండడంతో నేడు (గురువారం) విద్యుత్ 33/11కేవీ బాలాజీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ సాయిబాబా ఫీడర్‌లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సాంబశివరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్కెట్ రోడ్డు సిల్వర్ సీగల్లి, ముత్తుస్వామి కాలనీ, మోహన్ రావు కాలనీ, వెంకటేశ్వర కాలనీ, భక్త బాయి కాలనీ, వీరభద్ర కాలనీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, ఆనంద్ నగర్, ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం వినాయక్ నగర్‌లో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, ఎస్సై శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దొంగతనాలు, పోకిరీల బెడద అధికమమైందన్నారు. పోలీసులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికుల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య, పోలీసు సిబ్బంది, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా



● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబా నగర్ లో రూ.22 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చక్రిపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం కాలనీ రోడ్డు నెంబర్ -1లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ కాలనీవాసులతో కలిసి బుధవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినందుకు కాలనీవాసులు కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, ఏఈ స్వరూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, మహేష్ గౌడ్, కొండారెడ్డి, మాన్సింగ్, గంగిరెడ్డి, యాకయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్‌లో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-మేడ్చల్

శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం సందర్భంగా బుధవారం గుండ్లపోచంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌లో ఆయుష్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా కొంపల్లి జోన్ ఏజీఎం జీవీ రమణారావు హాజరై మాట్లాడుతూ.. శ్రీచైతన్య విద్యా సంస్థలు కొన్ని లక్షల మంది విద్యార్థులకు విద్యాదానం చేస్తూ ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తుందన్నారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతూ వివిధ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ నెంబర్‌వన్ స్థానాన్ని చేరుకుంటోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చక్రధర్, జోన్ కో- ఆర్డినేటర్స్ రవి కుమార్, సీతారామరెడ్డి, సీబీఎస్ఈ కో- ఆర్డినేటర్ రవి కుమార్, ప్రిన్సిపాల్స్ రాజేశ్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, డీన్ సోమేష్, అఖిల్, ప్రణదీప్, కొంపల్లి జోన్‌లోని ఇతర పాఠశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి బజరంగ్ స్టోర్ నుండి వందేమాతరం లైబ్రరీ మీదుగా రాజీవగాంధీ నగర్ వరకు రూ.2 కోట్ల వ్యయంతో చెప్పట్టిన బాక్స్ డ్రైన్ పనులను మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ బుధవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బాక్స్ డ్రైన్ పూర్తయినా రోడ్డును పునరుద్ధరించక పోవడంతో అధికారులపై, గుత్తేదారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డును జేసీబీతో చదును చేసి రోడ్డు వేయాలని అధికారులకు సూచించారు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్‌లో చెత్త సేకరణ పట్ల శ్రద్ధ వహించాలని శానిటైజేషన్ అధికారులను, గ్రీన్ వేస్ట్ ఎత్తాలని, చెత్త కొమ్మల్ని ట్రిమ్ చెయ్యాలని హార్టికల్చర్ అధికారులను, రోడ్డు ప్యాచ్ వర్కులు, స్ట్రీట్ లైట్స్ యుద్ధ ప్రాతిపదికన వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జీహెచ్ఎంసీ ఏఈ నవీన్, ఎలక్ట్రికల్ ఏఈ వెంకటేష్, ఏఈ శ్రీనివాస్, హార్టికల్చర్ సూపర్‌వైజర్ రాజు, వెంకటేష్, రమేష్, ఎస్ఎఫ్ఏ గిరి, ప్రదీప్, మహేందర్, చారీ, రవి, నాని, సంతోష్, గిరి, యూసుఫ్ పాల్గొన్నారు.

రూ.1.20 కోట్లతో ఆర్‌సీసీ పైప్ లైన్ పనులను ప్రారంభం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ న్యూ మిర్జాలగూడలోని జాతీయ సేవ సంఘ నుంచి చిన్మయి మార్గ్ వరకు రూ.1.20 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆర్‌సీసీ పైప్‌లైన్ పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌లు బుధవారం ప్రాంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌతమ్ నగర్ డివిజన్‌లోని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, గౌతమ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

● గోధుమకుంట, రాంపల్లి దాయర గ్రామాల్లో సర్వే పరిశీలన

నవతెలంగాణ-కీసర

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం కీసర మండలంలోని రాంపల్లిదాయర, గోధుమకుం టట, గ్రామాల్లో సర్వేను అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని అధికారులకు సూచించారు. ఇక్కడ ఇండ్లు ఉండి, ఇతర జిల్లాల్లో నివాసముంటున్న వారు ఎక్కడైన ఒక చోట మాత్రమే వివరాలు నమోదు చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వే ప్రొఫార్మాలను భద్రపరిచేందుకు ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు ఇవ్వాలన్నారు. అంతకుముందు కలెక్టర్ ఇంటింటికీ అతికించిన స్టిక్కర్లను పరిశీలించారు. సర్వే ప్రొఫార్మాలను పరిశీలించి ఎలా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో తదుపరి వివరాలను సేకరించేటప్పుడు కుటుంబ యజమానులు వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరవుతున్నారా అని ఎంపీడీవో గీన్యా నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టరు నేరుగా తెలుసుకొని, స్టిక్కర్ అతికించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, కీసర ఎంపీడీవో గీన్యా నాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తి, తహసీల్దారు అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కీసరలో..

కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి - ఎమ్మెల్యే మల్లారెడ్డి



కీసరలో..

ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం నాగారం పురపాలక సంఘ పరిధిలోసర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగారం మున్సిపాలిటీ ప్రజలు ఎన్యుమరేటర్లకు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ చంద్రకళ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ స్టాటిస్టిక్స్ ఆఫీసర్ అశోక్, స్థానిక నాయకులు,ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో..

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ కుల సర్వేను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ విలేజ్‌లో సర్వే స్టిక్కరింగ్ అంటించారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి , డీఈఈ బాల మురళీ, మేనేజర్ వెంకటేశం, మల్కాజిగిరి ఆర్డీవో శ్యాం ప్రకాష్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికే సమగ్ర కుటుంబ సర్వే : మేయర్ అజయ్ యాదవ్



బోడుప్పల్‌లో..

బోడుప్పల్‌లో..

సామాజిక అసమానతలను తొలగించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తోందని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ వెల్లడించారు. బుధవారం డిప్యూటీ మేయర్ కొత్త శ్రవంతి కిశోర్ గౌడ్, కమిషనర్ జి.రామలింగం, కార్పొరేటర్లతో కలిసి సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సర్వే స్టిక్కరు గోడకు అతికించి కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వేతో సామాజిక విద్య ఉపాధి, రాజకీయ, ఆర్థిక, కులగణన వివరాలు తెలుస్తాయన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని మేయర్ పిలుపునిచ్చారు. ఈ సర్వే భవిష్యత్ తరాలలో సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు దోహదపడుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.రామలింగం మాట్లాడుతూ.. సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సిబ్బంది ప్రతి ఇంటింటి వెళ్లి కుటుంబ వివరాలను సేకరిస్తారన్నారు. సర్వే సిబ్బందికి ప్రజలు తమ పూర్తి వివరాలను తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేంద్రబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బి.నారాయణ రెడ్డి. మాచర్ల కమలాకర్, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్యయాదవ్, కుంభం కిరణ్ కుమార్రెడ్డి, సింగిరెడ్డి పద్మా రెడ్డి ,చీరాల నర్సింహ, భూక్య సుమన్ నాయక్ ,బొమ్మకు కల్యాణ్ కుమార్, డిఈ చిరంజీవి, సీనియర్ నాయకులు బందారం శ్రీధర్ గౌడ్‌తో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డీసీ రాజు



నేరేడ్‌మెట్‌లో..

నేరేడ్‌మెట్‌లో..

సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని బుధవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి సర్కిల్ డీసీ జి రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేలో 56 ప్రశ్నలతో కూడిన ఫారంలో పూర్తి వివరాలను సేకరించడానికి ప్రభుత్వం ఎన్యుమరేటర్లను నియమించిందన్నారు. నవంబర్ నెలాఖరు వరకు సర్వేకు సంబంధించిన పూర్తి ఫలితాలను వెల్లడించేలా కసరత్తు చేస్తున్నామన్నారు. సర్వే చేయడానికి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఉద్యోగులతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ టీచర్లను ఎన్యుమరేటర్లుగా పని చేస్తున్నారని చెప్పారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో మొత్తం ఆరు (6) వార్డులకుగాను 1054 ఎన్యుమరేషన్ బ్లాకులు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సర్కిల్ సిబ్బంది, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి



జవహర్ నగర్‌లో..

జవహర్ నగర్‌లో..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు అధికారులకు సహకరించాలని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డితో కలిసి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాలను పరిశీలించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబ యజమానులు వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించాలన్నారు. ఇంటి యజమానుల వివరాలను మేయర్, డిప్యూటీ మేయర్ నేరుగా తెలుసుకొని స్టిక్కర్ అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చి నివాసముంటున్న వారు స్వచ్ఛందంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్ కుమార్, బల్లి రోజా శ్రీనివాస్, శారద మనోహర్ రెడ్డి, గొడుగు వేణు, పానుగంటి బాబు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, చింతల ప్రేమల శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి



మేడ్చల్‌లో..

మేడ్చల్‌లో..

కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి అన్నారు. బుధవారం వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కమిషనర్ బట్టు నాగిరెడ్డిలతో కలిసి కుల గణన సర్వేను ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ.. సర్వేకు వచ్చే ప్రతి అధికారికి ప్రజలు సహకరించాలని సూచించారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు వారికి కేటాయించిన ఏరియాలలో సర్వే చేస్తారని పేర్కొన్నారు. సర్వే ద్వారా సమాజంలోని ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి కులగణన సర్వే కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, గణేష్, హరికృష్ణ యాదవ్, నారెడ్డి రవీందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, నాయకులు మర్రి నర్సింహ్మా రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి రాకేష్, పాల్గొన్నారు.

సర్వేను ప్రారంభించిన వజ్రేష్‌యాదవ్



పోచారంలో..

పోచారంలో..

కుల గణన ద్వారా సామాజిక అసమానతలు లేకుండా చేసే అవకాశం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం పోచారం మున్సిపాలిటీ అన్నానగర్ పరిధిలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కుల గణన చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చామని తెలిపారు. ఆ హామీని నేర వేరుస్తున్నామని చెప్పారు. కుల గణనతో దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. ప్రజలు కుల గణనకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ గణేష్ యాదవ్, కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వల్లమల్ల ప్రవీణ్, ఉపాధ్యక్షులు బద్రి హేమంత్, ఎస్సీసెల్ అధ్యక్షులు ఎర్ర రాజు, పోచారం మున్సిపాలిటీ మహిళ అధ్యక్షురాలు ఎర్ర మాధవి, రెండోవ వార్డ్ అధ్యక్షులు సహదేవ గౌడ్, తదితరులున్నారు.

సర్వేను పరిశీలించిన మేడ్చల్ కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



శామిర్‌పేటలో..

శామిర్‌పేటలో..

తూంకుంట పురపాలక సంఘ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తూంకుంట మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, కౌన్సిలర్ సురేష్‌తో కలిసి హకింపేట, సింగాయిపల్లిలో ప్రారంభించగా మిగతా ఎమ్యునరేషన్ బ్లాకులలో అధికారులు ప్రారంభించారు. కాగా మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు అంతాయిపల్లిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ కుమారి రాధికా గుప్తాతో కలిసి పర్యటించారు. సర్వే తీరుపై మున్సిపల్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. 4వ వార్డులో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ స్థానిక కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డితో కలిసి సర్వేను పరిశీలించారు. అనంతరము మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మొత్తం తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని 16 వార్డులలో 66 బ్లాకులలో సర్వే ప్రారంభించామని తెలిపారు. దాదాపు 9191 పై చిలుకు కుటుంబాలు ఉన్నట్టు అంచనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కాప్రాలో..



సైనిక్ పూరిలోని ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో సామాజిక ,ఆర్థిక , ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఎన్యుమరేటర్లకు ఇంటింటి కుటుంబ సర్వే కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డీసీ జగన్,జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

సర్వేను ప్రారంభించిన బొంతు శ్రీదేవి

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవియాదవ్ తన ఇంటి వద్ద సర్వేను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీజగన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ జెర్రిపోతు ప్రభుదాస్ ఆధ్వర్యంలో..

సామాజిక ,ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌజ్ లిస్టింగ్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ప్రారంభినంచారు. ఇంటింటి కుటుంబ సర్వే ప్రశ్నపత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి షాహనవాజ్, బిల్ కలెక్టర్ నరేష్, సర్వే ప్రతినిధి అధికారులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌ను మురుగు రహితంగా చేస్తాం

● మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

● జెట్టింగ్ మిషన్‌కు పూజ



నవతెలంగాణ -జవహర్ నగర్

జవహర్‌నగర్‌ను మురుగు రహిత నగరంగా తీర్చిదిద్దుతామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డితో కలిసి జెట్టింగ్ మిషన్ వాహనానికి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బందికి పని భారం తగ్గించే విధంగా నూతన టెక్నాలజీని వినియోగిస్తున్నామని చెప్పారు. ఆధునిక యంత్రాంగంతో జవహర్ నగర్ పరిసరాలను శుభ్రపరిచి మురుగు రహిత నగరంగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్ కుమార్, బల్లి రోజా శ్రీనివాస్, శారద మనోహర్ రెడ్డి, గొడుగు వేణు, జమల్పూర్ నవీన్ కుమార్, పానుగంటి బాబు, నాయకులు మారగోని వెంకటేష్ గౌడ్, చింతల శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ నగేష్ బాబు, డీఈ మాధవ చారి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయ పునఃనిర్మాణానికి విరాళం



● రూ.1.50 లక్షలు అందజేసిన గంధం నాగేశ్వరావు

నవతెలంగాణ-ఉప్పల్

ఆపదలో అన్న అంటే.. మీకు అండగా నేనున్నానంటూ ధైర్యం చెప్పే నాయకులు, అనునిత్యం ప్రజల్లో ఉండే బీఆర్ఎస్ ప్రజా నాయకుడు గంధం నాగేశ్వర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రామంతాపూర్ డివిజన్‌లోని నల్ల పోచమ్మ ఆలయం పునఃనిర్మాణానికి విరాళంగా రూ.1,50,000 (ఒక లక్ష యాభై వేలు) గంధం నాగేశ్వరావు, రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నతో కలిసి బుధవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురం శంకర్, చాంద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ అన్న, తూట్ నరసింహ, చంబు సాయి, మనీష్, మద్దురి శ్రీనివాస్, సాగర్, ఆపిల్ శ్రీనివాస్, నందు ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

11 కేవీ 9.1 మీటర్స్ పోల్స్ పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీ, మల్కాజిగిరి డివిజన్ వద్ద నాలా పక్కన 11 కేవీ 9.1 మిటర్స్ పోల్స్‌ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎలక్ట్రిక్ అధికారులతో కలిసి పరిశీలించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, అధికారులు చంద్రశేఖర్, ఏఈ శ్రీనివాస్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్యదర్శి నాగరాజ్, కోశాధికారి వీవీఎస్‌న్ శర్మ, బీటీ నాయక్, రవీందర్, రాంచందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీనుద్దీన్, జనార్ధన్, సతీష్, భాగ్యానంద్, కోటేష్, కుమార్, కృష్ణ మూర్తి, శేఖర్ గౌడ్, వంశీ ముదిరాజ్, రవీందర్, జ్ఞానేశ్వర్, నవీన్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రొయ్యల కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మౌలాలి డివిజన్‌లోని భరత్ నగర్, ఓల్డ్ సఫిల్‌గూడ భరత్ నగర్‌లోని పెద్దమ్మ గుడి వద్ద ఉన్న బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కామల్ల ఐలన్న రొయ్యల కృష్ణమూర్తితో కేక్ కట్ చేయించారు. అనంతరం శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కామల్ల ఐలన్న మాట్లాడుతూ.. పీడిత ప్రజల పక్షపాతి అన్నారు. పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను సాధించిన భూపోరాట ఉద్యమకారుడని కొనియాడారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని చెప్పే నాయకుడు అని అన్నారు. ఏమాత్రం గర్వం లేని మంచి మనస్సు నేత అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జినుకుంట్ల రమేష్ గౌడ్, కోశాధికారి బత్తిని నర్సింహా గౌడ్, కార్యదర్శులు చేగూరి రామ్ మోహన్ కురుమ, పిట్టల భాస్కర్ నేత, కాసర్ల నాగరాజు, పేపర్ శ్రీనివాస్ నేత, జోగు శ్రీను కురుమ, గోపాల్ గౌడ్, గద్వాల వంశీ ముదిరాజ్, ఎమ్. బాల్ రెడ్డి, జోగు కుమారస్వామి కురుమ, తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ నేతను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఇటీవల అనారోగ్యంతో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్‌ను బుధవారం జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే అశోక్ పూర్తి శక్తితో త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు బుధవారం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని కలిసి వివాహ వేడుకలకు హాజరవ్వాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

నవతెలంగాణ-దుండిగల్

కుల గణనకు ప్రజలు సహకరించాలి





- పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

కుల గణనకు ప్రజలు సహకరించాలని పీఏసీ చైర్మె న్ అరికెపూడి గాంధీ అన్నారు. అధికారులు ఖచ్చితత్వం తో కూడిన సర్వే నిర్వహించాలని.. ఎక్కడ ఏ పొరపాటు జరుగకుండా.. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికా రులను కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం సమగ్ర కులగణన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో.. వివేకానంద నగర్‌లోని సప్తగిరి కాలనీలో గాంధీ కూకట్‌పల్లి డీసీ.కృష్ణయ్య, జీహెచ్‌ఎంసీ అధికారులు ఇంటింటికి స్టిక్కర్ అంటించారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలి సారిగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సమగ్ర కుల గణన చేపట్టడం జరిగిందన్నారు. ఇది చాలా గొప్ప విషయం అన్నారు. ఎన్నో ఏండ్ల కళ నేటితో నెరవేర బోతుందని.. సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. ఈ సమగ్ర కులగణన ద్వారా బడుగు బలహీన వర్గాలకు, వెనుకబడిన తరగతుల కులాల జాబితాను సిద్ధం చేసి, అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.

ప్రజలు కూడా కులగణన కోసం వచ్చిన అధికారు లకు పూర్తిగా సహకరించాలన్నారు. నిజాలు మాత్రమే చెప్పాలని.. అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుం దని.. ప్రతి ఒక్కరు కులగణన కార్యక్రమంలో పాల్గొనలన్నారు. పూర్తి వివరాలు అందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఓపికతో సమగ్రంగా వివరాలు సేకరించాలి : కార్పొరేటర్

ఓపికతో సమగ్రంగా వివరాలను సేకరించి రాబోయే రోజుల్లో వారికి లబ్ధి చేకూరేలా చేయాలని అబండిత అధికారులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు కోరారు. కుల



గణనలో భాగంగా బుధవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్‌లో, సమగ్ర కుటుంబ సర్వేలో కార్పొరేటర్ పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లోని, వార్డ్ ఆఫీస్ బాగ్ అమీర్ నుంచి, తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటా సర్వే) నిర్వహించారు. సర్వే వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ, సిఓ పాపా గౌడ్‌లతో కలిసి, కార్పొరేటర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి గడప, గడపకు వెళ్లి సుమారు 55 అంశాలపై వివరాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఓ పాప గౌడ్, వివిధ విభాగాల సిబ్బంది తదితరులున్నారు.

సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న దుండిగల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ దంపతులు..

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 25 వ వార్డు ప్రణీత్ ప్రణవ్ లీఫ్‌లో తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటా సర్వే) ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ, కమిషనర్ సత్యనారాయణతో కలిసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఇంటికి వెళ్లి సర్వేకు సంబంధిత వివరాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ బాలక్రిష్ణ మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ నగర్ డివిజన్‌లో " కులగణన" ప్రారంభించిన కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని... రాష్ట్రంలో కులగణన నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా బుధవారం సమగ్ర కుటుంబ సర్వేను సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి కృషి కాలనీలో ప్రారంభించారు. అనంతరం కార్పొరే టర్ మాట్లాడుతూ..నేటి నుండి ఈనెల 21 వరకు అధికారులు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేలో భాగంగా మొదటి 3 రోజులు ఇండ్లకు అధికారులు స్టిక్కర్ అంటించనున్నారు. అనంతరం 3 రోజుల తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమగ్ర కుటుంబ సర్వే కోసం మొత్తం 75 ప్రశ్నలతో కూడిన వివరాలు స్వీకరించ నున్నారు. అధికారులు కేవలం ప్రశ్నలు మాత్రమే అడిగి తెలుసుకుంటారని... ఎవరు... ఫోటోలు ఇతర జిరాక్స్‌లు ఇవ్వవలసిన అవసరం లేదని ఆమె డివిజన్ ప్రజలకు సూచించారు.



బస్తీ దవాఖానాల్లో మందులు అందించాలి



- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బస్తీ దవాఖానాలో మందులు అందించాలని వారికి కావలసిన రక్త పరీక్షలు చేయాలి అని కోరుతూ.. వైద్యాధికారులు ఓంకార్, భీమాలను, కూకట్‌పల్లి మండల సీపీఐ(ఎం) నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. బుధవారం సీపీఐ(ఎం) కూకట్‌పల్లి శాఖ కమిటీ, మేడ్చల్ జిల్లా కమిటీ నాయకులు, ఎం.శంకర్, పి.ధర్మారావు, కృష్ణారావులు మేడ్చల్ జిల్లా వైద్యాధికారులను కలిసి, హనుమాన్ నగర్ బస్తీ దవాఖాన, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జంట సర్కిల్లలో ఉన్నటువంటి.. అన్ని బస్తీ దావఖానాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుంచి బస్తీ దవాఖానాల్లో, రోగులకు ఎలాంటి మందు బిల్లలు ఇవ్వడం లేదని.. బిపి, షుగర్ మాత్రలు సైతం అందుబాటులో ఉంచడం లేదని.. రక్త పరీక్షలు చేయడం లేదన్నారు.

దీనిపై వివరణ కోరగా..

గత 8 నెలల నుంచి మందులు స్టాక్ రావడం లేదని.. ఏఎన్‌ఎంల కొరత ఉందన్నారు. ఇట్టి విషయంపై ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియజేస్తున్నామని చెప్పారు. ఇకపై స్టాక్ రిలీజ్ చేసే విధంగాపై అధికారులతో మాట్లాడుతానని, రక్త పరీక్షలు కూడా చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఏఎన్‌ఎం లేని చోట భర్తీ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి శంకర్ తెలిపారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వం ఇచ్చిన రూ.12 వేల హామీని అమలు చేయాలి
- సీఐటీయూ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 12 వేల హామీలను వెంటనే అమలు చేయాలని కుత్బుల్లాపూర్ మండల సీఐటీయూ కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చౌరస్తా ఈఎస్ఐ హాస్పటల్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లు తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సీఐటీయూ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల జీవనం దుర్భరంగా మారి వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం సందర్భంగా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేక మరింత దయనీయంగా ఆటో డ్రైవర్ల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయన్నారు. ఒక పక్కన నో పార్కింగ్ సిగ్నల్ జంపింగ్ పేరుతో వేలల్లో చలాన్లు వస్తున్నాయని, నగరంలో చాలా ప్రాంతాల్లో ఆటో స్టాండ్లు రోడ్డు వెడల్పులలో పోతున్నాయని.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారని వ్యాఖ్యానించారు. ఆటో కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంజయ్య, ఆటో యూనియన్ నాయకులు ఖలీల్ సద్దాం, వినయ్, అస్లాం, సిరాజ్, గోపాల్, సదానంద గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట డీప్యూటీ కమిషనర్ వంశీకృష్ణకు సత్కారం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యత చేపట్టిన వంశీకృష్ణను బుధవారం కూకట్‌పల్లి సీపీఐ కార్యదర్శి జి.కృష్ణ, కె.మనోచారిలకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్ రమేష్ పదవీకాలం పూర్తి కావడంతో.. వంశీకృష్ణ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆయన కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట సర్కిల్ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జి.కృష్ణ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం ఆయా డివిజన్‌లో ప్రజా సమస్య ఆమోదయోగ్యమైన అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు.



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్..

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజాసమస్యల పరిష్కారానికి ముందుంటా..



- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజాసమస్యల పరిష్కారానికి ముందుంటానని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ ప్రకాశం పంతులు నగర్‌లో మంచినీటి పైపులైన్ల సమస్య ఉందని గత రెండు రోజుల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు జలమండలి అధికారులు స్పందించి సిబ్బందిని పంపించి పైపులైన్లు మరమ్మతులు చేయించారు. ఈ మేరకు బుధవారం సదరు పనులను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మొహమ్మద్,కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన మహనీయుడు అంబేద్కర్



- జాతీయ దళిత శ్రీ శక్తి కన్వీనర్ గడ్డం ఝాన్సీ

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తాలో గల చిత్తరమ్మ బస్తీ డబుల్ బెడ్ రూమ్ సమీపంలో భారత రాజ్యాంగ కర్త బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని చిత్తరమ్మ బస్తీ డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమానికి జాతీయ దళిత శ్రీ శక్తి కన్వీనర్ హైకోర్టు లాయర్ గడ్డం ఝాన్సీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని కులాల, వర్గాల వారికి భారత రాజ్యాంగంలో సమన్యాయం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను అన్ని వర్గాలవారు మహనీయుడుని స్మరించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇదే కాలనీకి చెందిన ఉదార స్వభావంతో ధాత గౌతం ముందుకు రావడం అభినందనీయమని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శాఖయ్య, సామెల్, విజయభాస్కర్, అంజన్న, స్వరూప, లక్ష్మి, అరుణ, సరోజ, రాధ, తదితరులు పాల్గొన్నారు.

డీప్యూటీ కమిషనర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ముసాపేట్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ డీప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి పూల మొక్కను అందించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ గౌడ్ కుమార్తె శ్రీమంత వేడుకలో ఎమ్మెల్యే మాధవరం..

కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 1 లో గల హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్‌లో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్ కుమార్తె శ్రీమంత వేడుకకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, కంచంపల్లీ నాగరాజు, రవీందర్ రెడ్డి, జస్వంత్, రమణ, సురేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానము దేవతా పాకశాల ప్రారంభిస్తున్నా ఎమ్మెల్యే..

కేపీహెచ్‌బీ డివిజన్ 4 వ ఫేజ్‌లో గల శ్రీ సిద్ధి వినాయక భ్రమరాంబ మల్లిఖార్జున దేవాలయము నందు అయ్యప్ప సన్నిధానము దేవతా పాకశాలను బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, అడుసుమల్లి వెంకటేశ్వర రావు, రాజేష్ రాయ్, సాయి బాబా, భవాని , శేఖర్ రెడ్డి, రామయ్య, శ్యాము సుందర్ తదితరులు పాల్గొన్నారు.





నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నూతన విద్యార్థి సంఘం ఎన్నిక



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం స్టూడెంట్ యాక్షన్ కమిటి (సాక్) పేరిట నూతన విద్యార్థి సంఘాన్ని కళాశాల చైర్మెన్ జక్కుల నర్సింహా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ నూతన బృందానికి అధ్యక్షుడిగా వేణు సందీప్, ఉపాధ్యక్షుడిగా మణి సాయి, కార్యదర్శిగా అఖిల్ గౌడ్, కోశాధికారిగా దినేశ్, కోడింగ్ శాఖకు లోకేశ్ కుమార్, సాంస్కృతిక శాఖకు సిరి, యోహాన్, క్రీడా శాఖకు మహాలక్ష్మీ సత్ అన్వేష్, సామాజిక సేవలకు గాను ధనుష్, సోషల్ మీడియాకు మేఘ శ్యామ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా ఇలాంటి కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కమిటీల ఏర్పాటు వల్ల విద్యార్థులలో సామాజిక స్పృహ, సామాజిక బాధ్యత వంటి లక్షణాలు పెంపొందుతుతాయని తద్వారా సమాజ హితులు అవ్వగలరని కళాశాల ప్రిన్సిపాల్ డా.లోకనాథం తెలిపారు. సాక్ డీన్ ప్రొ.వెంకట్రావు మాట్లాడుతూ ఈ అసోసియేషన్స్ వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని వారి వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మునుపటి సంవత్సరం ఈ శాఖలకు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులుకు అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జక్కుల నర్సింహారెడ్డి, కళాశాల కార్యదర్శి, జక్కుల త్రిశూల్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి జక్కుల సంగీత రెడ్డి, కోశాధికారి జక్కుల త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం, సాక్ డీన్ ప్రొ. వెంకట్రావు, సమావేశకర్త శ్రీమతి శైలజ రెడ్డి, పలు విభాగాధిపతులు, విదార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-దుండిగల్

లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. అభయాష్ ఎడుటెక్ కూకట్‌పల్లి వారి సౌజన్యంతో బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో గల జిల్లా పరిషత్ పాఠశాల లైబ్రరీకి కథల పుస్తకాలు, పిల్లల మేధస్సుకు ఉపయోగపడే అనేక పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ కె.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ స్టూడెంట్స్ అందరూ పుస్తక పఠనం కచ్చితంగా అలవాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా కరెంట్ అఫైర్స్ మీద ఎప్పుడు అప్డేట్‌లో ఉండాలని తెలిపారు. అభయాష్ ఎడుటెక్ కూకట్‌పల్లి జనరల్ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్‌ని ఎక్కువగా వినియోగించకుండా పుస్తకం చదవడం వలన కలిగే అనేక ఉపయోగాలు గురించి తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నయ్య మాట్లాడుతూ దాతలు ఇచ్చిన అవకాశాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని మేధో సంపత్తిని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభయాస్ ఎడుటెక్ బ్రాంచ్ మేనేజర్ ప్రబీను, అనిల్, జెవివి నాయకులు మల్లయ్య చారి, శంకర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్ క్లినిక్ హైదరాబాద్ ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ రోడ్డు నెంబర్ 1 లో నూతనంగా ఏర్పాటు చేసిన సెల్ క్లినిక్ హైదరాబాద్‌ను బుధవారం మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బాలాజీనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, రవీందర్ రెడ్డి, జేశ్వాంత్, భాస్కర్ రావు, సుశీల్ కుమార్, పృథ్విరాజ్, ఫిర్దోస్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల ఇంటింటి కుటుంబ సర్వేను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సీతారాంపురం ఆరో వార్డులో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో పల్లవి, ఆర్డీఓ సాయి రామ్, కంటోన్మెంట్ బోర్డు హెల్త్ సూపర్డెంట్ దేవేందర్, ఎమ్మార్వో అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అజయ్ కుమార్, శ్రీకాంత్, శరత్, గౌతమ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజు బోరబండలో కులగణన సర్వే



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌లో కులగణన సర్వేలో భాగంగా బుధవారం కార్పొరేటర్ బాబా ఫసిఉద్దీన్‌తో కలిసి జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, డీపీఓ వెంకటకృష్ణ స్వయంగా పాల్గొని ఇంటి గోడలపై స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బోరబండలో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని, తమ కార్యకర్తలను వినియోగించుకొని, సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్యకర్తల సమిష్టి కృషి వల్ల అసెంబ్లీ ఎన్నికలలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారీ మెజార్టీ వచ్చిందని ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అన్నారు బుధవారం ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు పాల్గొని మాట్లాడారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ నాయకులు కార్యకర్తల కృషి అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అభివృద్ధి పని అడిగినా బడ్జెట్ లేదంటూ సమాధానం చెబుతున్నారని విమర్శించారు. కార్యకర్తలు డివిజన్‌లోని పలు సమస్యలు ఇతర విషయాలని ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో నాయకులు నరేందర్ గౌడ్, కర్రే జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, మక్కల నర్సింగ్ రావు, సయ్యదేజాజ్, ఇర్ఫాన్ భాయ్, హరినాథ్ లలిత గడ్డం నర్సింగరావు అనురాధ మట్టి శ్రీనివాస్ బుర్రి యాదగిరి మిరాజ్ భాయ్ మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు నిర్ణయం హర్షణీయం



నవతెలంగాణ-ఓయూ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ అదేవిధంగా క్రీడా రిజర్వేషన్లు 3 శాతం పెంచినందుకు బుధవారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డీఎస్సీలో 1600కు పైగా పీఈటీ పోస్టులను పీడీ పోస్టులను వేసిన ఆయనకి స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ఉన్న వ్యాయామ విద్య వ్యవస్థను తెలంగాణ గవర్నమెంట్ పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ఉన్నతమైన ఆలోచనలతో మొత్తం ప్రక్షాళన చేయాలని, వ్యాయామ విద్య ఉపాధ్యాయులను 1600 పైగా పీఈటీ, పీడీ ఖాళీలను భర్తీ చేయాలని స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలిపింది. ఇతర రాష్ట్రాలలో ఎటువంటి స్పోర్ట్స్ బ్యాక్ గ్రౌండ్ లేకుండా సర్టిఫికెట్లు తీసుకొని వచ్చి చాలామంది నాన్ స్పోర్ట్స్ వారు ఉద్యోగాలు సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. దీనివల్ల క్రీడాకారులకు చాలా అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఫౌండర్ శాగంటి రాజేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సలికంటి వినోద్, ఎస్ఎస్ఎఫ్ ఓయూ నాయకులు రమేష్, ప్రసాద్, ప్రశాంత్, మహేష్, సమ్మయ్య, వెంకటేష్, తిరుమలేష్, జంపన్న పాల్గొన్నారు.

ఓయూ టీపీసీ ఆధ్వర్యంలో వీసీకి వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వీసీ ప్రొ.కుమార్, రిజిస్ట్రార్ ప్రొ.నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేందర్ నాయక్‌లను బుధవారం ఓయూటీపీసీ ఆధ్వర్యంలో వేరు వేరుగా సత్కరించారు. ప్రతినిధి బృందం ఓయూ సీడీసీ డీన్ ప్రొఫెసర్ రేగా రాజేంద్రలు వారిని కలిసి అభినందనలు తెలిపి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకులకు పేస్లిప్పుల జారీ చేయాలని, సీఎల్‌ల పెంపు(రెగ్యులర్ టీచర్ల సెలవులతో సమానంగా సెలవులు మంజూరు), వైద్య, ప్రసూతి సెలవులు, ఒక్క రోజు విరామం లేకుండా 12 నెలల వేతనాల చెల్లింపు చేయాలని కోరారు. యూజీసీ నిబంధనల ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్ల కాంట్రాక్ట్‌కు కూడా సీఏఎస్ అర్హతను పరిగణనలోకి తీసుకుని కాంట్రాక్ట్ టీచర్ కు రూ.25 లక్షల పదవీ విరమణ ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, 7వ పీఆర్సీ యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలనే చిరకాల డిమాండ్ వంటి పెండింగ్ అంశాలపై వారికి వినతిపత్రాలు అందజేశారు. వీసీ, రిజిస్ట్రార్, ఓఎస్డీలు సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు డా.పరశురామ్, వైస్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి, డా.ఆర్.రవికుమార్, డాక్టర్ బాలకోటి, డాక్టర్ మోడెం రవి రమేష్, డాక్టర్ విజయ్ కాంత్, డాక్టర్ అర్జున్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ పరమేష్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.తిరుపతి, శ్రీనివాస్ అంబటి పాల్గొన్నారు.

'యూజీసీ పే స్కేల్స్ ఇవ్వాలి '



నవతెలంగాణ-సిటీబ్యూరో/ఓయూ

ఉద్యోగ భద్రతతో కూడిన యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, వేం నరేందర్ రెడ్డిని కాంట్రాక్ట్ అధ్యాపకులు బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గత 8 నెలల నుంచి రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల అంతా వారికి యూజీసీ పే స్కేల్స్‌ను అమలు చేయాలని కోరుతూ అనేక రకాల ఉద్యమాలు చేస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా బుధవారం మేడిపల్లి సత్యం చొప్పదండు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వివిధ యూనివర్సిటీల ప్రతినిధి బందం వేం నరేందర్ రెడ్డిని కలిసి వారికి వెంటనే యూజీసీ పేస్కేల్ ఇవ్వాలని కోరారు. అనేక సంవత్సరాలుగా అన్ని రకాల అర్హతలు ఉండి విశ్వవిద్యాలయాలనే నమ్ముకుని బోధన, పరిశోధనలపై ఉన్న ఆసక్తి మేరకు విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న వారికి యూజీసీ నిబంధనల ప్రకారం స్కేల్స్ అమలు చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల్లో వారికి స్కేల్స్ లేకపోవడం వల్ల రీసెర్చ్ పూర్తిగా కుంటుపడిందని వాపోయారు. యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీఆర్‌టీ తదితర ఫండింగ్ ఏజెన్సీల నుంచి మేజర్ రీసర్చ్, మైనర్ రీసెర్చ్ ప్రాజెక్టులకు వీరిని అనుమతించడం వలన రీసెర్చ్ జరుగుతుందని తద్వారా విశ్వవిద్యాలయ ఖ్యాతి పెరుగుతుందని తెలిపారు. యూజీసీ స్కేల్స్ అమలు చేయకపోవడం వల్ల ప్రాజెక్టులకు అనుమతించబడట్లేదని పేర్కొన్నారు. పీహెచ్డీ స్కాలర్ అర్హత రావాలంటే తప్పకుండా యూజీసీ పేస్కేల్ అమలు చేయాలని కోరారు. దానికి నరేందర్ రెడ్డి స్పందిస్తూ ఈ నెల ఆఖరి వరకు తప్పకుండా స్కేల్స్ అమలు చేయించే ప్రయత్నం చేస్తామన్నారు.అందుకు కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ సీమర్ల విజయేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ రేష్మారెడ్డి, డాక్టర్ వేల్పులకుమార్, డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'జీహెచ్ఎంసీ'లో మేయర్ ఆకస్మిక తనిఖీ

- అధిక సంఖ్యలో ఖాళీ కుర్చీల దర్శనం
- టిఫిన్ చేయడానికి వెళ్లారని కొందరు, ఫీల్డ్ లెవెల్‌లో ఉన్నారని మరికొందరు
- వారు ఎక్కడున్నారో ఫోన్‌లో అడిగి తెలుసుకున్న మేయర్





నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మేయర్ తనిఖీ చేసిన సమయంలో జీహెచ్ఎంసీ సిబ్బంది పూర్తిస్థాయిలో విధిలకు హాజరుకాకపోవడం, కుర్చీలు ఖాళీగా ఉండటాన్ని మేయర్ ప్రశ్నించారు. కొందరు టిఫిన్‌కు వెళ్లారని, మరికొందరు ఫీల్డ్ లెవెల్‌లో ఉన్నారని తోటి ఉద్యోగులు సమాధానం ఇవ్వడంపై మేయర్ అసహనం వ్యక్తం చేశారు. సీట్లో లేనివారికి ఫోన్ చేసి మీరెక్కడు ఉన్నారని ప్రశ్నించారు. ముందుగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు సకాలంలో హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు సిబ్బందిని ఏ సమయానికి వస్తున్నారు. సమయపాలన పాటిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. కొన్ని సెక్షన్లలో కుర్చీలు ఖాళీగా ఉండటంతో ఇంకా ఆఫీస్‌కు రాలేదా అంటూ పక్కవారిని ప్రశ్నించడంతో అతను టిఫిన్ చేయడానికి వెళ్లారని సమాధానం ఇచ్చారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలన చేయాలని అడిషనల్ కమిషనర్ అడ్మిన్ నళిని పద్మావతిని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి ఆలస్యం వచ్చిన వారికి ఏ చర్యలు తీసుకున్నారో నివేదిక పంపాలన్నారు. ఇప్పటికే అన్ని విభాగాలకు సర్క్యులర్ పంపించడం జరిగిందని, ఇప్పటి వరకు టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ఎలాంటి నివేదిక పంపలేదని, మేయర్‌కు అడ్మిన్ అడిషనల్ కమిషనర్ వివరించారు. ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ సెక్షన్‌కు ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్య పరిష్కారం కాక ఫిర్యాదుదారులు తిరుగుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ సెక్షన్‌లో కొందరు పని పక్కన పెట్టి సెల్ ఫోన్ చూస్తుండడంతో మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంచార్జ్ ఏఎం అండ్ హెచ్ఓపే సమయానికి వస్తున్నారని సిబ్బందిని అడగడంతో జేసి శానిటేషన్ జోక్యం చేసుకొని ముషీరాబాద్ సర్కిల్‌లో ఏఎం అండ్ హెచ్ఓగా పని చేస్తున్నందున అక్కడ పని పూర్తి చేసుకొని మధ్యాహ్నం ఇక్కడకు వస్తున్నారని మేయర్‌కు తెలిపారు. రావడానికి ఒక సమయం అంటూ లేదా అని ప్రశ్నించడంతో మధ్యాహ్నం 2 గంటల వరకు హెడ్ ఆఫీసుకు వస్తారని జేసి వేణుగోపాల్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ తనిఖీలు చేస్తున్నారు? ఎంత మంది పనిచేస్తున్నారని ఇంచార్జ్ అసిస్టెంట్ కమిషనర్ ముత్యం రాజును అడగడంతో 23 మంది మాత్రమే పని చేస్తున్నారని, కొందరికి ఇతర సర్కిళ్లకు కూడా ఇచార్జ్ బాధ్యతలు ఉన్నట్టు తెలిపారు. ఒక్కరిద్దరు ఫీల్డ్ లెవెల్‌లో ఎక్కడ ఉన్నారో ఫోన్ చేయండి అని అడగడంతో శేరిలింగంపల్లి ఫుడ్ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్ చేయగా సరైన సమాధానం చెప్పక పోవడంతో మేయర్ అతనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెడ్ ఆఫీస్‌కు వచ్చి కలవాలని ఆదేశించారు. అనంతరం వెటర్నరీ విభాగంలో పరిశీలించారు. కార్యాలయానికి సిబ్బంది సకాలంలో హాజరవుతున్నారా అంటూ ప్రశ్నించడంతో సిబ్బంది కార్యాలయానికి తొందరగానే వస్తున్నామంటూ చెప్పారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఇంతకు ముందు కూడా రెండు సార్లు అన్ని విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆయా విభాగాల సిబ్బంది ఉదయం 10:30 వరకు రావాలని, గ్రేస్ టైం మరో 10 నిమిషాలు ఉంటుందని, 10:40 నిమిషాల వరకు సిబ్బంది ఆఫీస్‌లో ఉండాలని ఆదేశించారు. ఒక మాసంలో మూడు లేట్‌గా వస్తే ఒక క్యాజువల్ లీవ్ కట్ చేయడం జరుగుతుందని, క్యాజువల్ లీవ్ లేనట్లైతే ఈ.ఎల్ కట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల నివేదిక అందజేయాలని జీహెచ్ఎంసీలోని అన్ని విభాగాలకు మేయర్ ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు.

బోధనను ప్రత్యక్షంగా విన్నప్పుడే సంపూర్ణ అవగాహన

- ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్



నవతెలంగాణ-ఓయూ

బోధనా రంగంలో ఎంతో సాంకేతికత వచ్చినప్పటికీ, తరగతి గదిలో టీచర్ బోధించే విషయాన్ని ప్రత్యక్షంగా విన్నప్పుడు మాత్రమే సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందని ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ అన్నారు. ఆర్ట్స్ కాలేజ్‌లో బుధవారం ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ అధ్యక్షతన జరిగిన "విశ్వవిద్యాలయాలకు ఉపాధ్యక్షులుగా ఎంపికైన తెలుగుశాఖ ఆచార్యుల అభినందన సభ" లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనివర్సిటీలో వన్ సైడ్ టీచింగ్ కాకుండా తరగతి గదిలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. ఆ తర్వాత సుదీర్ఘకాలం తెలుగు శాఖలో పనిచేసి ఇటీవలే ఉపాధ్యక్షులుగా నియమితులైన ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు, ప్రొఫెసర్ సూర్య ధనంజయ్‌లను సన్మానించారు. అధ్యక్షత వహించిన ప్రొ. సాగి కమలాకర శర్మ మాట్లాడుతూ.. తెలుగు శాఖ వివిధ విశ్వవిద్యాలయాలకు వీసీలను తయారు చేసే కర్మాగారమని అన్నారు. నిన్న మొన్నటి వరకు తమతో పని చేసిన ఆచార్యులకు ఉన్నత బాధ్యతలు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ప్రొ.కాశీం మాట్లాడుతూ.. వెలుదండ నిత్యానంద రావు మంచి టీచరని, పరిశోధకుడని కొనియాడారు. అదే విధంగా బంజారా తెగలో పుట్టి, పెరిగి తెలుగు సాహిత్యంలో ఇంత గొప్ప స్థాయికి ఎదిగి నేటి మహిళలకు ఎంతో ఆదర్శంగా ఆచార్య సూర్య ధనుంజయ నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. సైదా తలత్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ డా.బీనవేణి రాములు షెఫర్డ్, ఓయూ పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొ. రాములు, తెలుగు పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు డా. ఏలే విజయలక్ష్మి, డా.ఎస్ రఘు, వివిధ శాఖలకు సంబంధించిన ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.



అపోహలను ప్రభుత్వం నివృత్తి చేయాలి



- ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

ప్రభుత్వం తాజాగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే వల్ల ప్రజలకు మేలు చేకురితేనే మంచిదని, ప్రజల్లో ఉన్న అపోహలను ప్రభుత్వం నివృత్తి చేయాల్సి ఉందని ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. 'సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే' ప్రక్రియను బుధవారం సితాఫలమండీలోని టీఆర్‌టీ క్వార్టర్స్‌లో ఆయన ప్రారంభించారు. అంతకు ముందు సితాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్వే నిర్వహణా తీరుతెన్నులపై జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ సుభాష్ రావు నేతత్వంలోని అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని స్పష్టం చేశారు. సర్వే బృందాలు ప్రతి కుటుంబాన్ని సందర్శించాలని సూచించారు. కార్పొరేటర్లు కంది శైలజ, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. సర్వే కార్యక్రమంలో భాగంగా టీఆర్‌టీ క్వార్టర్స్‌లోని వివిధ నివాసాలను ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, అధికారులు సందర్శించి అవగాహన కల్పించారు.

రెండో అతి పెద్ద సంఖ్యలో కురుమలు

- తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో రెండో అతి పెద్ద సంఖ్యలో కురుమలే ఉన్నారని కుల గణనలో యాదవుల్లో తమను కలపడం వల్ల తమ సంఖ్య తక్కువగా చూపుతున్నారని ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కురుమలు మొత్తం 5 లక్షలే ఉన్నారని చెప్తున్నారనీ, కానీ వాస్తవానికి మహబూబ్ నాగర్, రంగారెడ్డి జిల్లాలోని ఐదేసి లక్షల చొప్పున ఉన్నారని తెలిపారు. కుల గణన చేసే సమయంలో అధికారులు గొల్లలో కలుపుతున్నట్టు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో యాదవులు ఎక్కువగా ఉన్నా.. విడిపోయాక ఏపీలో యాదవులు ఎక్కువగా ఉంటే రెండో అతిపెద్ద కులం ముదిరాజ్ తర్వాత కురుమ మాత్రమేనని చదువుకున్న వారు ముందుకు వచ్చి కురుమ అని రాయించాలన్నారు. ప్రభుత్వం కూడా కురుమ రాయించేలా చొరవ తీసుకోవాలని, అందరూ పేరు నమోదు చేసుకోవాలని, కులం పేరు కురుమగా రాయలాని లేదంటే పిల్లలకు భవిష్యత్తులో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 33 జిల్లాల్లో ఏ ఒక్కరినీ వదిలి పెట్టకుండా జిల్లాకు నలుగురు చొప్పున ఏర్పాటు చేసుకుని కులగణన తాము కూడా చేస్తామనీ తదుపరి దాన్ని సీఎంకు అందజేస్తామని, నిరుద్యోగ యువతను నియమించి ఈ ప్రక్రియ సకాలంలోనే పూర్తి చేస్తానన్నారు. 10న సర్వసభ్య సమావేశం ఉందని ఆరోజే నిర్ణయం తీసుకుని కులంపై అభిమానం ఉన్న వారితో సర్వే చేయిస్తామన్నారు. త్వరలోనే తాము పుస్తకాన్ని మీడియా సమక్షంలో విడుదల చేస్తామని బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారి నాగయ్య, ట్రస్ట్ బోర్డు సభ్యుడు దేవర రాజేశ్వర్, భూమన్న, వసుపరి శంకర్, మహిళా అధ్యక్షురాలు బాలమణిలు పాల్గొన్నారు.

'అపోలో' లో మైక్రోవాస్కులర్ రీప్లాంటేషన్' విజయవంతం

- తెలుగు రాష్ట్రాల్లో ఇదే మొదటిసారి
- తీవ్ర గాయాలతో ఉన్న రోగులకు కొత్త ఆశలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారి అత్యంత కష్టమైన 'మైక్రోవాస్కులర్ రీప్లాంటేషన్ శస్త్రచికిత్స'ను విజయవంతంగా పూర్తి చేశారు. ఇంత పెద్ద ప్రాక్సిమల్ లింబ్ రీఅటాచ్‌మెంట్ చేయడం ఇదే తొలిసారి. రోగి 26 రోజులలో కోలుకోనున్నారు. వేళ్ల కదలిక మరింత మెరుగుపరిచేందుకు ఆరు నెలల్లో అదనపు శస్త్రచికిత్సలు చేయనున్నారు. ఈ మైక్రోవాస్కులర్ రీప్లాంటేషన్ శస్త్రచికిత్స ఆధునిక ట్రామా కేర్‌లో అపోలో నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఇది తీవ్ర గాయాలతో ఉన్న రోగులకు ఆశలను చిగురింప చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అపోలో హాస్పిటల్స్ కన్సల్టెంట్ హ్యాండ్, రిస్ట్, రీకన్స్ట్రక్టివ్ మైక్రోసర్జన్ డాక్టర్ జీఎస్ బండారి మాట్లాడుతూ.. మంచిర్యాలకు చెందిన ఏ పవన్ కుమార్ కుడి మోచేయి విరిగి పోయిందని.. ప్రాక్సిమల్ హ్యూమరస్‌లో గ్రేడ్ 3సీ విరిగిన గాయాలతో జూబ్లీహిల్స్ హైదరాబాద్ అపోలో హాస్పిటల్స్‌లో అక్టోబర్ 11న చేరారని తెలిపారు. ఈయన వయస్సు 32.. ఇది భుజం మోచేయిని కలుపుతూ ఉన్న భాగం. రీప్లాంటేషన్ కోసం కీలకమైన 4 నుంచి 6 గంటల 'గోల్డెన్ అవర్' సమయం దాటింది. అయినా, అపోలో వైద్య బృందం వేగంగా స్పందించింది. రోగిని నేరుగా ఆపరేషన్ థియేటర్‌కు తరలించి తక్షణం చికిత్స అందించారని తెలిపారు. ఈ శస్త్రచికిత్స మైక్రోవాస్కులర్ రీప్లాంటేషన్‌లో ఒక కీలక ఘట్టం అన్నారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ సీఈవో తేజస్విరావు మాట్లాడుతూ.. ఈ విజయం అపోలో హాస్పిటల్స్ ఆధునిక వైద్య పరిష్కారాలపై ఉన్న అచంచల నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ విజయం ట్రామా చికిత్సలో ప్రమాణాలను నిర్వచిస్తుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సాంకేతిక ప్రగతిని అందించడం గర్వంగా ఉందన్నారు. అపోలో హాస్పిటల్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ బాబు మాట్లాడుతూ.. ఈ రీప్లాంటేషన్ శస్త్రచికిత్సలో తమ విజయానికి మైక్రోవాస్కులర్ విధానాలలో అధునాతన నైపుణ్యాలతో కూడిన అత్యంత ప్రత్యేక బృందాలను రూపొందించడంలో అపోలో అంకితభావం ఫలితమేనన్నారు. ఈ సందర్భంగా రోగి పవన్ కుమార్ మాట్లాడుతూ.. 'మంచిర్యాలలో నాచేయి విరిగిపోయింది. నా చేతిని సురక్షితంగా ప్యాక్ చేసి నన్ను జూబ్లీహిల్స్‌లో ఉన్న అపోలో హాస్పిటల్స్ కు పంపించారు. నా చేతిని తిరిగి పొందుతానన్న ఆశ అయితే లేదు. కానీ అపోలో వైద్యుల సహకారంతో ఈరోజు ఎంతో హ్యాపీగా ఉన్నాను. అతి త్వరలోనే కోలుకుంటానన్న నమ్మకం కలిగింది. డాక్టర్ బండారి, అపోలో హాస్పిటల్స్‌కు కతజ్ఞతలు. నా విన్నపం ఏమిటంటే, చేయి ముక్కలుగా విడిపోయినప్పుడు భయపడకండి. ఆ చేతిని భద్రపరచి, త్వరగా ఆస్పత్రికి చేరుకోవడానికి ప్రయత్నించండి' అని తెలిపారు. డాక్టర్ జీఎస్ బండారి (కన్సల్టెంట్ హ్యాండ్, రిస్ట్, మైక్రోసర్జన్) నేతత్వంలోని శస్త్రచికిత్స బృందం డాక్టర్ గురు ప్రసాద్ (ప్లాస్టిక్ సర్జన్), డాక్టర్ వివేక్ రెడ్డి (ఆర్థోపెడిక్ సర్జన్), డాక్టర్ శారణ్య (అనస్తీటిస్ట్), డాక్టర్ రాజ్ కుమార్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్) సహకారంతో రెండు బృందాలు ఒకేసారి క్లిష్టమైన 8గంటల శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించాయి. ఒక బృందం చేతిని సిద్ధం చేస్తుండగా, మరో బృందం రీ-అటాచ్‌మెంట్ కోసం పని చేసింది. డాక్టర్ సయ్యద్ నౌమాన్ క్వాద్రీ, డాక్టర్ గణేష్ పెర్కే వంటి జూనియర్ వైద్యులు, నర్సులు దారియా, పాయల్, టెక్నీషియన్ నవీన్, క్రిటికల్ కేర్ బృందం సహకారంతో ఈ శస్త్రచికిత్స నిర్వహించారు.



దేశపు మొదటి జీరో కమీషన్ ఫుడ్ డెలివరీ యాప్

నవతెలంగాణ-బేగంపేట్

భారతదేశపు మొట్టమొదటి జీరో కమీషన్ ఫుడ్ డెలివరీ యాప్ అయిన వాయూ హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ప్రారంభమైంది. ఫుడ్ డెలివరీ కోసం జీరో కమీషన్ మోడల్‌కు మద్దతును చూపుతున్న రెస్టారెంట్ యజమానులు, ప్రముఖులతో గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లో ప్రారంభించారు. వాయూ, ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓయన్‌ఎపీ) చొరవతో హైదరాబాద్‌లో ఇది 3000 ప్లస్ రెస్టారెంట్లతో చురుకుగా నిర్వహించడంతో పాటు, రెస్టారెంట్ల కోసం ఆర్డర్‌ను ఉత్పత్తి చేయడానికి, అదనపు ఛార్జీలు లేకుండా వినియోగదారులకు సేవలను అందించడానికి, ప్రోత్సాహాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఓయన్డి ఫుడ్ అండ్ బెవరేజ్ కేటగిరీ లీడ్ రిషి గుప్తా, ఓయన్ డీసీ వర్టికల్, పేటియం, హెడ్ రోహిత్ షా, భారతదేశపు అతి పెద్ద ఏకీకత లాజిస్టిక్ భాగస్వామి అయిన పిడ్జ్ సహ వ్యవస్థాపకుడు రుషీల్ మోహన్ వంటి సంబంధిత వాటాదారులందరికీ ప్రాతినిధ్యం వహించే పలువురు ప్రముఖులు ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. హైదరాబాద్ హెరిటల్స్ ఓనర్స్ కన్ఫెక్షనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అశోక్ రెడ్డి వారి స్వాగత గమనికతో కార్యక్రమం ప్రారంభమైంది. తెలంగాణా స్టేట్ హెరిటల్స్ అసోసియేషన్ నగర విభాగం గౌరవ అధ్యఖులు, వాయూ యాప్‌తో ఉన్న తమ అసోసియేషన్ గూర్చి వివరించారు. దీని తర్వాత వాయూ యాప్ వ్యవస్థాపకులు మందర్ లాండే మరియ్యు, అనిరుధ కోటరే సంయుక్త ప్రసంగంలో యాప్‌ను వివరిస్తూ, రెస్టారెంట్ యజమానులు, వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇది ఎలా నిర్మించారో అని తెలియజేశారు. దీని తర్వాత రిషి గుప్తా, రోహిత్ షా, రుషీల్ మోహన్ వాయూతో అనుబంధంలో వారి సంబంధిత సంస్థల పాత్రలను వివరిస్తూ సంక్షిప్త గమనికలు అందించారు. రాష్ట్ర హెరిటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ వెంకట్ రెడ్డి, కార్యదర్శి సిహెచ్. వేణు గోపాల్, కోశాధికారి యస్ కే రామమూర్తి తదితరులు పాల్గొనడం ద్వారా రాష్ట్రంలోని వాయూ యాప్‌కు వారి సహాయ సహకారాలు అందజేస్తున్నారు.

నేడు పోచారంలో కరెంటు అంతరాయం

నవతెలంగాణ - పోచారం

నవంబర్ 7 మేడ్చల్ మున్సిపల్ పరిధిలో గురువారం కరెంటు అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఇంజినీర్ వి ప్రదీప్ తెలిపారు. టీజీఎస్‌పీడీఎస్ ఎల్ నారపల్లి 11 కెవి నిర్వహణ డీటీఆర్ నిర్వహణ, చెట్లు కత్తిరింపు పనులు కారణంగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 11 కెవి జోడిమెట్ల ఫీడర్ నుండి 33/11 కెవి పోచారం ఎస్-ఎస్ కవర్ చేసే ప్రాంతాలు జోడిమెట్ల ఎక్స్ రోడ్, అన్న నగర్, కాకతీయ నగర్, డాక్టర్స్ అరుంధతి స్వర్ణ గిరి, వైష్ణవి కాలనీలో చౌదరి గూడ గ్రామంలో కరెంట్ అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజినీర్ ప్రదీప్ తెలిపారు

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-ఘట్కేసర్

గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న మహంకాళి ఆలయ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతుని వయసు దాదాపు 35 నుండి 40 సంవత్సరాలు ఉన్నట్టు, మృతుని ఒంటిపై ఆకుపచ్చ రంగు టీ షర్టు, నలుపు రంగు ప్యాంటు, గోధుమ రంగు టవల్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు మృతుడు వికలాంగుడు లేదా యాచకుడు అని పోలీసులు అనుమానిస్తున్నారు మృతుని ఆచూకీ తెలిసినవారు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నెంబర్లు 8712662178, 8712662184, 8712662705కు ఫోన్ చేసి తెలపాలని పోలీసులు తెలిపారు

వెంగళ రావు నగర్ డివిజన్‌లో కుల గణన సర్వే

- కార్పొరేటర్‌తో కలిసి ఇంటి గోడలపై స్టిక్కర్లు వేసిన డిప్యూటీ కమిషనర్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మొదటిరోజు కుల గణన సర్వేలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ దేదీప్య రావుతో కలిసి యూసుఫ్ గూడా సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జెకియా సుల్తానా, డీపీఓ వెంకటకృష్ణ స్వయంగా పాల్గొని ప్రతి ఇంటిపై స్టిక్కర్లు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ కార్యకర్తలు సర్వేలో అధికారులకు సహాయ సహకారాలు అందిస్తారని, తమ కార్యకర్తలను వినియోగించుకొని సర్వేను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.

రవాణాశాఖకు 113 మంది ఏఎంవీలు..



- 8న సీఎం చేతులమీదుగా నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లకు(ఏఎంవీఐ) రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం నియమాక పత్రాలను అందజేయనున్నారు. ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కేంద్ర కార్యాలయ ఆవరణలో ఈ నియమాక పత్రాలు అభ్యర్థులకు అందజేసేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ, రవాణాశాఖ ఉన్నతాధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలావుంటే రెండేండ్ల క్రితం టీఎస్‌పీఎస్సీ రవాణాశాఖలో 113 ఏఎంవీఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా.. కొన్నిరోజుల క్రితం వాటికి సంబంధించిన తుది ఫలితాలను విడుదల చేసి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు పూర్తిచేసింది. ఈనెల 8న సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కొత్తగా ఎంపికైన ఏఎంవీఐలకు ఆయన చేతుల మీదుగా నియమాక పత్రాలు అందజేస్తారు. ఆరు నెలల శిక్షణ అనంతరం వాటిరి పోస్టింగ్ ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఆశాఖ మంత్రితో పాటు కార్యదర్శి, కమిషనర్, జేటీసీలు, ఇతర అధికారులు పాల్గొనున్నారు.





మొదటి రోజు సర్వే ప్రశాంతం

- కొందరు అధికారులు డుమ్మా?

నవతెలంగాణ-బంజారాహిల్స్

మొదటిరోజు కుల గణన సర్వే ప్రశాంతంగా జరిగింది. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ సర్కిల్ 18, ఖైరతాబాద్ సర్కిల్ 17 ల్లో మొత్తం 864 సర్వర్లు, 68 మంది సూపర్వైజర్లు, 10 మంది వరకూ ప్రత్యేక అధికారులు సర్వేలో నియమితులయ్యారు. అందులో 50కి పైగా అధికారులు మొదటి రోజే డుమ్మా కొట్టినట్టు సమాచారం. ఇక బుధవారం జరిగిన సర్వేలో జూబ్లీ హిల్స్ సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో అలాగే బంజారా హిల్స్ ఎమ్మెల్యే దానం నాగేందర్,మేయర్ గద్వాల్ విజయలక్ష్మిల నివాసాల వద్ద సర్వే చేపట్టారు. ఇక ఈ సర్వేను సర్కిల్ 17,18 డీఎంసి 18 తాత్కాలిక డీఎంసీ రజినీకాంత్ రెడ్డి, ప్రత్యేక అధికారి ఉప్పలయ్యలు తనిఖీ చేశారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జె.లలిత్ మెహన్‌కు నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ జె.లలిత్ మెహన్ సెప్టెంబర్‌లో రోడ్డు ప్రమాదానికి గురై రెండు రోజుల క్రితం చనిపోయారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో వారి చిత్ర పటానికి పలువురు అధికారులు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా లలిత్ మోహన్ విద్యాశాఖలో అందించిన సేవలను కొనియాడారు. రోడ్డుపై ప్రయాణించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, టూ వీలర్ వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలనీ, కారులో ప్రయాణించే వారైతే సీట్ బెల్ట్ తప్పని సరిగా ఉండాలని పలువురు అధికారులు సూచించారు. మొబైల్ మాట్లాడుతూ, చూస్తూ డ్రైవింగ్ చేయకూడదనీ, వేగం కన్నా ప్రాణం మిన్న అనీ, డ్రైవింగ్ చేసే క్రమంలో దృష్టి మొత్తం రోడ్డుపైనే కేంద్రికరించి, ప్రశాంతంగా ఉంటూ, వేగాన్ని నియంత్రిస్తూ, నిదానంగా డ్రైవింగ్ చేయాలనీ, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయకుమారి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎల్.రామ్మోహన్, ఐడీఓసీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యం

- అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మహారాష్ట్ర సోలాపూర్ మరాఠా ఎన్నికల్లో ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను గెలిపించుకోవడమే తమ లక్ష్యంగా తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లి వారి గెలుపునకు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించుకుందామని అఖిల భారత రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్, జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు.అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం, తెలంగాణ ప్రాంత రాష్ట్ర రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక ఆధ్వర్యంలో బుధవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్ రాజమొహల్లాలో మహారాష్ట్ర సోలాపూర్ ఎన్నికల ప్రచార కార్యాచరణ సన్నాహక సమావేశం నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్, సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతల, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగంతో పాటు సంఘ నేతలు పాల్గొన్నారు. బొల్ల శివశంకర్, కందగట్ల స్వామిలు మాట్లాడుతూ మహారాష్ట్ర, సోలాపూర్ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల నుండి పద్మశాలి చేనేత బిడ్డలకు పార్టీల టికెట్లు కేటాయించారని పేర్కొన్నారు. మహారాష్ట్ర, సోలాపూర్ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా దేవేందర్ కోటే జాల్నా నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కైలాష్ గోరంట్యల్, సోలాపూర్ నార్త్ నియోజకవం నుండి, ఎన్సిపి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా మహేష్ కోటేలకు టికెట్లు కేటాయించడం జరిగిందన్నారు.ఈ ముగ్గురి అభ్యర్థుల విజయం కోసం తెలంగాణ నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లి వారి గెలుపు కోసం విస్తృత ప్రచారం చేయనున్నామని తెలిపారు. తెలంగాణ బిడ్డలు బతుకుతెరువు కోసం మహారాష్ట్ర, సోలాపూర్ ప్రాంతాలకు తరలివెళ్లి అక్కడ స్థిరపడ్డారని చెప్పారు.స్థిరపడ్డ పద్మశాలి బిడ్డలకు ప్రధాన పార్టీలు టికెట్ కేటాయించారన్నారు.టికెట్లు పొందిన పద్మశాలి బిడ్డలను గెలిపించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.అఖిల భారత



రాజకీయ విభాగం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి, చేనేత పద్మశాలి బిడ్డలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు సాధించుకునే విధంగా ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని, ఇందులో భాగంగా దేశవ్యాప్త పర్యటన చేయనున్నామని వారు వివరించారు.

ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు స్థానిక సంస్థల్లో పద్మశాలీలకు ఎక్కువ సీట్లు కేటాయించే విధంగా రాజకీయ లాబింగ్ చేసి పద్మశాలీలకు ఎక్కువ సీట్లు వచ్చేందుకు కృషి చేయనున్నమని వారు పేర్కొన్నారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో తమ జాతి అభ్యర్థుల ను గెలిపించే బాధ్యత తమపై ఉందన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘంలో విస్తృత సేవలందిస్తున్న మహిళా మణులకు, సోదరులకు బోల్ల శివశంకర్, కందగట్ల స్వామి, వనం దుశ్యాంతల, మాచర్ల రామచందర్, బొమ్మ ప్రవల్లికల చేతుల మీదుగా అఖిల భారత రాజకీయ విభాగ ఉపాధ్యక్షులుగా బిళ్ళ దీపిక, చిలు కూరి మాధవి, కొక్కుల విజయలక్ష్మి, కార్యదర్శిగా భోగ నీరజ, తెలంగాణ ప్రాంతా పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఉపాధ్యక్షులుగా కర్నాటి మాధవి, గుజ్జ శ్రీకాంత్, కార్యదర్శిగా శారద వైద్యం, చింతకింది అనురాధ, గురుకొండ రమాదేవి, సంయుక్త కార్యదర్శిగా కోట రాజేష్, జాయింట్ సెక్రెటరీగా బండారి రోజాలకు నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, కోశాధికారి కొక్కుల దేవేందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జేల్లా మార్కం డేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్, కార్యదర్శి జిల్లా నరేందర్, యువజన విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు చిన్ని రాకేష్, అఖిల భారత మహిళ ఉపాధ్యక్షురాలు బండారు లక్ష్మి, కుసుమ మీనా, విద్య నవ్య కోడే శ్రీనివాసరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లు ఓపికగా సమాచారాన్ని సేకరించాలి

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 30వ తేది వరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందని, ప్రజలందరూ సర్వేకు పూర్తి సహకారం అందించాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇంటింటికి వెళ్లి ఓపికగా సమాచారాన్ని సేకరించాలని సూచించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వేను బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాల యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్, ఎన్.జీ.ఓలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు సర్వేకు సహకారం అందించాలని కోరారు. అంతకుముందు



మంత్రి మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లోని 29,58,277 ఇండ్ల సర్వేకు 20,920 మంది ఎన్యూమరేటర్లను, 1728 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వే సమయంలో ఎన్యూమరేటర్లు ప్రజల అనుమానాలను నివత్తి చేయాలన్నారు. హైదరాబాద్ జంటనగరాల ప్రజలందరూ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎన్యుమరేటర్లకు సర్వేకు సంబంధించిన (పెన్ను, ప్యాడ్, పెన్సిల్, షార్పునర్, సీడీ రైటర్‌తో పాటుగా ఎన్యుమరేటర్ మార్గదర్శి బుక్ లెట్) సామాగ్రి కిట్ లను మంత్రి, మేయర్, డిప్యూటీ మేయర్, కలెక్టర్, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కమిషనర్లు ఎన్యుమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, స్నేహ శబరీష్, అలివేలు మంగతాయారు, చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి,జోనల్ ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ రజినీ కాంత్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT, AT: NALGONDA.
AA/CF/NO/MNL/NLG 28 OF 2024

Between:-
M/s.KAPIL CHITS (TELANGANA) PVT.LTD.Bhongir Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Thummala Vijaya Laxmi, W/o. Satyanarayana, Age above 52 yrs, Occ:House Wife, R/o.H.No.Plot No.101, Road No.10 Balaji Homes, Adarsh Nagar, Uppal, Hyderabad-500039.
2.Thummala Satyanarayana,, S/o. Agamaiah, Age above 59 yrs, Occ: Special Revenue Inspector, R/o. H.No.Plot No.101, Road No.10 Balaji Homes, Adarsh Nagar, Uppal, Hyderabad-500039.
3.Bhongiri Srinivas, S/o. Bikshmaiah, Age above 44 yrs, Occ: Panchayat Secretary, R/o. H.No.1-3-441/3, Banjara Hills, Bhongir Town, Yadadiri bhongir Dist-508116.
4.Neela Istari, S/o.Yadagiri, Age above 48yrs, Occ:V.R.O, R/o. H.No.2-142/1,Begumpet, Rajapeta Yadadiri bhongir Dist-508116.
5.Manne Narasaiah,S/o.Ilaiah, Age above 41yrs, Occ: V.R.O, R/o. H.No.4-108/1, Sai Nagar, Pothaigadda, Mothkur (V & M), Yadadiribhongir Dist-508277.
6.Tanjavoor Govind Shivaji, S/o. Dhana Koti Govind, Age above 57yrs, Occ:Jr. Asst, R/o.H.No. 5-135, Yousuf Nagar, Near S.L.N.S Degree Colleage, Bhongir Town, Yadadiribhongir Dist-508116.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TBGT02R Ticket No.06 Which was sanctioned bearing prior sanction order No.Vide PSC No.205/2018 and date on 26-07-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs. 3,66,607 -00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt.13-11-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT COMPLEX AT: HYDERABAD
I.A.NO. 6262 OF 2024
IN
SR.NO.22 322 OF 2024
IN
UN Reg C.M.A. NO. OF 2024

Amgothu Susheela & Others
..Petitioners/Appellants
AND
Mrs. Proneeth singh pawar
...Respondent/Petitioner
And
1. The Telangana Forest Department Rep. By its Authorized Officer, Aranya Bhavan, Saifabad, HYD.
2. District Forest Officer, Bhadradri Kothagudem District.
3. Forest Divisional Officer, Yellandu Divisional cercle, Bhadradri Kothagudem Dist.
4. All Concerned
... Respondes/respondents

ఇందుమూలముగా పై ప్రతివాదులకు మరియు సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! పైన తెలిపిన కేసు (పిటీషన్)ను పిటీషనర్స్/ అప్పిలెంట్స్, గౌరవ మాన్య శ్రీ చీఫ్ జడ్జి గారి కోర్టు, సిటీ సివిల్ కోర్టు కాంప్లెక్స్, హైదరాబాద్ నందు ఫైల్ చేసి ఉన్నారు. ఈ కేసు తేది.21-11-2024 రోజున పై ప్రతివాదులు మరియు ఇంకా ఎవరికైనా సంబంధం ఉన్నవారు ఉన్ననూ హాజరగుటకు వాయిదా కలదు.

కావున పై ప్రతివాదులు మరియు ఇంకా ఎవరైనా సంబంధం ఉన్నవారు ఉన్ననూ తేదీ. 21-11-2024 రోజున ఉదయం. 10-30 గంటలకు పై కోర్టు వారి ముందు వ్యక్తిగతంగా కానీ, లేదా వారి న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై, వారి అభ్యంతరాలను తెలియ పరచ వలసిందిగా కోరుతున్నాము. లేని యెడల వారి పరోక్షంలో పై పిటిషన్ తీర్మానించ బడుతుందని తెలియ జేస్తున్నాము.

(కోర్టువారి అనుమతితో)

A. Rajkumar,
Advocate
cell: 8919551196.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: CHOUTUPPAL
I.A.No. 172 OF 2022
IN
O.S.No.65 of 2022

Between:
Smt.Alle Bala Bharathi
...Petitioner/Plaintiff
AND
Rudra Ramachandram & others
...Respondents/ Defendants
To
1.Rudra Ayyappa S/o.Rudra Ramachandram, Aged about 38yrs occ: Business, R/o.H.No. 2-87, Mukthapur village, Boodhan Pochampally Mandal, Yadadri-Bhongir District. (Erst while Nalgonda District)
2.Ravva Sujatha W/o.Kailasam D/o.Rudra Ramchandram, Aged about 36 yrs, Occ: House wife, R/o.Hanuman Nagar, Near South Mart. Handloom Market, Choutuppal, Yadadri-Bhongiri Distt.
3.Ramavath Ramulu S/o.Nandu Lal, Aged about 47yrs, occ: Business, R/o.C/o.Kotamma, Muthapur village, Boodhan Pochampally Mandal, Yadadri-Bhongir District (Erstwhile Nalgonda District)
...Respondents/Defendants No.4 to 6

NOTICE

Please take Notice, that the above case is filed by the petitioner/plaintiff against Respondents/ Defendants and the suit for Partition and Separate Possession and for declaration to Declare the Registered Documents as Null and void and not binding on the plaintiff to the Extent of her share in the suit schedule A and B properties in I.A.No 172 of 2022 in O.S.No. 65 of 2022 and the same stands posted to 28.11.2024 for their appearance either by the Respondents/ Defendants No. 4 to 6 personally or through your counsel on the above said date before Hon'ble Junior Civil Judge at Choutuppal and otherwise the case will be decided as per law. Hence this Notice.

//By Order of the Court//
PARNE INDRA REDDY
Advocate
#Plot No.7, Sy.no.208, Near SBI Bank, Abdullapurmet, R.R.District
Ph: 99480 92138

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT SECUNDERABAD
O.S. No. 873 OF 2024

BETWEEN:
1. Sri. RAKESH KUMAR BANSAL S/o. Late. JOGINDER PAL GUPTA, Aged about 65 years, Occ: Business, Aadhar Card : 3623 7523 4620, R/o. Plot no. 34, Road No.9, Dhanalaxmi Co-op Housing Society, Mahindra Hills, East Maredpally, Secunderabad-500026.
2. Smt. Neelam Gupta, D/o. Late. Joginder Pal Gupta, W/o. Subash Chander, Aged about 60 years, Occ: Business, PAN CARD: AGZPG8757B, R/o. Manik Hardware and Mill store Gt Road Batala, Gurdaspur District, Punjab – 143505. Temporary resident of Secunderabad. ...PLAINTIFFS
AND
1. The Tahsildar, Maredpally Mandal, Sec'bad.
2. ALL CONCERNED
...DEFENDANTS

To,
The Defendant No-2
ALL CONCERNED
Sir/Madam,

Please take notice that the Plaintiffs herein has filed the above Suit for Declaration of Plaintiff's as Legal Heirs of the deceased. It is submitted that Late Joginder Pal Gupta expired on 19-06-2022 at his residence # Plot no. 34, Road No. 9, Mahendra Hills, Secunderabad-500026 and Late Saroj Rani Bansal expired on 17-07-2020 at Yashoda Hospital Secunderabad, Telangana State, for their legal status purpose only. The above said case is posted to **26-11-2024** at 10.30 am in the above Court. If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents failing which the case will be heard and decided on merits in your absence.

(By order of the Hon'ble Court)
Sd/- **GANJI SAI KUMAR, ADVOCATE,**
Off. #12-1-1640/1, Shanthinagar, North Lalaguda, Secunderabad-500017 Telangana State. Cell No: 9666288080
Email: ganjiassociates@gmail.com

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE:MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
G.W.O.P.NO.95 OF 2024

BETWEEN:
Mohammed Nafees & others
...Petitioners
A N D
All Concerned & Others
...Respondents
To,
All the Concerned,
All Concerned Please take notice (the general public is here by informed) that, the above named Petitioners are filed the above Case to grant Permission in favor of Petitioner No.1 who is natural guardian and Natural mother of Minor girl by name Areebah Mahreen who is Petitioner No.2 herein, for alienation of her Share Property in the petition schedule property, i.e, All that the half of the undivided share over the House on Southern Portion of Plot No.7 and Northern Portion of Plot No.9, H.No.3-92/A/14, admeasuring 162. 66 Sq.Yards or 136 Sq.mts forming part of Sy.No.45, situated at Narapally Village and Grampan chayath, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, If any person or persons are interest/concerned they may appeared and filed any objections if any, before the above Hon'ble court on 26-11-2024, At.10.30 AM, failing which the matter will decide on the material are available. Schedule of Property:- All that the half of the undivided share over the House on Southern Portion of Plot No.7 and Northern Portion of Plot No.9, H.No.3-92/A/14, admeasuring 162. 66 Sq.Yards or 136 Sq.mts forming part of Sy.No.45, situated at Narapally Village and Grampan chayath, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District
Bounded by:
North: Plot No.7 Northern Portion
South: PlotNo.9 Middle Portion,
East: Neighburs Land in Sy.No.45 /Part, **West:** 30 Feet Wide Road,

//By order of the Court//
CH.GANESH
M.Praveena Reddy
Advocates
H.No.8-12-43/1, TNGO's Colony, Mailardevarpally, R.R.District-77
Ph.No.9441851314

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
OS.NO. 57 OF 2024

Between:
K.Bhimalimgachary and another
...Plaintiffs
AND
V.Dasaratha and others
...Defendants

NOTICE

To,
1. V.Laxman S/o. V.Balanarasaiah, Aged about 58 years, Occ: Business, Both are R/o. H.No: 8-3-164/B/2, Erragadda, Hyderabad
2 K.Nagini D/o. Late K.Sai Baba, Aged 42 years,
3 K.Nandini D/o. Late K.Sai Baba, Aged 41 years,
4 K.Ashwini D/o. Late K.Sai Baba, Aged 39 years,
5. K.Nagaiah S/o. Late K.Sai Baba, Aged 38 years,
6. K.Sridhar S/o. Late K.Sai Baba, Aged 35 years,
7. K.Lakshmi D/o. Late K.Saibaba, Aged 34 years,
8. K/Sharada W/o. Late K.Sai Baba, Aged about 70 years
All are R/o. H.No. 1-8-726/43, New Nallakunta, Hyderabad

Take Notice that the above named plaintiff K.Bhimalimgachary and another have filed the suit for partition and separate possession and injunction in respect of the suit schedule properties on the file of the Hon'ble IV Additional District Judge at Sangareddy against you. That the above case is posted to 31/12/2024 for your appearance and you make it convenient and appear before the Hon'ble IV Additional District Judge at Sangareddy on **31/12/2024 at 10.30 AM** by in person or through Advocate to represent the case or else you will be set ex-parte and the case will be decided in your absence.

//by court order//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy
Cell: 9440081035

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE –Cum III ADDL. CHIEF JUDICIAL MAGISTRATE, R.R.DISTRICT., AT: L.B NAGAR
O.S.No.503 of 2024

Between :
1.Mullangi Sudha Rani W/o.Late M.Chandra Sekhar Reddy Aged about 56 yrs, Occ: Housewife
2.Mullangi Sai Satya Sujith Reddy S/o.Late M.Chandra Sekhar Reddy Aged about 30 yrs, Occ: Student
3.Mullangi Sai Sujitha Reddy D/o. Late M.Chandra Sekhar Reddy, Aged about 28 yrs, Occ: Student, All are R/o.H.No.15-21-88/1, Flat No.1 Laxmisri Towers, Balajinagar, Kukatpally, Hyderabad-500072, Telangana State.
...Plaintiffs
And
1.The Thasidlar, Abdullapurmet Mandal, Ranga Reddy District, T.S. and another Mandal
2. All Concerned. ...Defendants
CLAIM:SUIT FOR DECLARATION
Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Mullangi Chandra Sekhar Reddy S/o.Late.M.Satyanarayana Reddy, who died on 13-02-2024. The above suit is posted on 19-11-2022. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the open land bearing Plot No.30, admeasuring 150 Sq.yds or its equivalent to 125.4 Sq.meters., in Sy.No.295 &; 296 situated at Kuntloor Village, Hayathnagar Revenue Mandal), Ranga Reddy District under Kuntloor Gramapan chayath and registration of Sub District Hyderabad East and bounded by: North: 30' wide Road, South: Plot No.32 & 28, East : Plot No.29, West : Plot No.31

SCHEDULE B PROPERTY

All that Semi finished Flat bearing No.61 (in Ground Floor) along with undivided share of land admeasuring 1035.0 Sq.feet of Super Built up are along with un undivided share of land admeasuring 35.0Sq.yds (out of 799.98 Sq.yds) on Plot No. 88,(Demolished H.No.21-94/1) and Plot No.89 & 90, in Sy.No.1091, situated at Kukatpally Village and Municipality, Balanagar Mandal, Ranga Reddy District, known as 'Laxmi Towers ' and registration and bounded by: North: Plot No.87 South : Plot No.91 East : 30' wide Road, West : Plot No.95, 96 & 97

//By order of the Hon'ble Court//
K.KRISHNAIAH,
Advocate,
#11-5-563, Sri Venkateswara Colony, Opp. L.B.Nagar Municipal Office, Saroornagar, R.R.Dist-35
Mobile No.8501994951

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
IA NO. 1059 OF 2023
IN
OS NO 169 OF 2016

Between:
P.Naveen Reddy
.... Petitioner / Plaintiff
AND
P. Manik Reddy
.... Respondents/ Defendants
To,
46.Sirisha Mude D/o Gangaram Mude,R/o. H.No. 1-7-181/A, Flat No. 201,Bakaram, Musheerabad, Hyderabad. T.S.
56.Sri. AshiliRajappa S/o A. Madeppa, R/o. H.No. 1-2-233/13, Vaishnavi Nagar,Nageshwarrao Nagar Colony, Pochamma Temple, Kothapet, Saroornagar, Rangareddy District, TS.
91.Jain Krishna Murthy S/o Late. J, Amruthappa, R/o H.No. 5-3-43, Ramalayam Road, Kukatpally, Hyderabad.
.... proposed Respondents

That the petitioner /plaintiff has filed the suit for Partition and Separate Possession and consequential relief of cancellation of sale deed against the respondents /defendants and also filed the above IA to implead all of you along with others as Defendant No 31 to 132 in OS NO.169 of 2016.

Please take notice that the case is posted for your appearance on 19-11-2024 , At 10-30 A.M., either personally or through counsel, if you fail to attend before the Hon'ble Court the matter will be heard and decided against all of you by setting you Ex-parte.

// BY ORDER OF THE COURT //
JOSHI NARAYAN RAO,
H.R.ANIL KUMAR
ADVOCATES
SANGAREDDY

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT COMPLEX, AT: HYDERABAD
E.A.No.13 OF 2024
IN
E.P.No.865 OF 2019

Between:
Smt.Aravinda Vavilala W/o Raghavendra J.N Represented by her Special power of attorney V.Gopalakrishna R/o Flat no 302, namitha Grand apartments, Adikmet Road ,Namitha Raj builders Vidya Nagar, Hyderabad
...Petitioner/Decree Holder
AND
1)M/s Namitha Raj Builders & Developers Rep by its Managing partners Smt.Chiluveru Uma Maheshwari & Smt Chiluveru samyuktha
2)Mr.Mir Sikander Ali S/o Mr.Mirbasith Ali age 49yrs occ: Business R/o.H.No 6-2-45/13 Advocates colony A.C.Guzrds Hyderabad
3)Smt.Talakolla karuvathi W/o Raja reddy, Age 44yrs occ: Business/ Flat No.2 chandrodaya residency, Doctors colony L.B.Nagar, Hyderabad
4)Smt.Ganduri Pravallika W/o Mr.Ganguri Prakash Age 42 yrs occ:Business R/o 1-2-164, M.G road (k.k Road) Nalgonda District
5) Smt.Chiluveru Harika D/O A.Venkateswarlu Age 39 yrs Occ:business R/o 1-10-84/A/401 Godha nilyam, Mayur marg, Begumpet, Hyderabad
....Respondents/JDR'S

Please take Notice the above Respondents/JDR's that the above Decree Holder had filed an E.A.13 of 2024 in EP 865 of 2019 against the Judgment Debtors pending on the File of THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE, AT CCC, HYDERABAD.
Please take Notice further that the above case is posted on 06-12-2024 and all the Judgement Debtors are hereby directed to appear before the HON'BLE X ADDITIONAL CHIEF JUDGE, On 06-12-2024 either in Person or through advocate failing which the matter will be determined as per Law.

(BY ORDER OF THE HON'BLE COURT)
G.S.JAGANNATH
K.NAGA SANTOSH
ADVOCATES ,
Plot no. 137, Road No.4, BPM Green Lands Colony, Peerzadiguda, Medipally-500098, Mob:-8247253245 /9885279055

IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT & SESSION JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR
O.S.No.1528 of 2022

Between:
Sri.Jonnada Ravinder and another
....Plaintiffs
And
Smt.Jonnada Vasantha and others
.....Defendants
To,
Jonnada Vasantha W/o Late Venkataiah Aged about 52 yrs Occ: Agriculture, R/o H.No.1-111, Nagarkunta Village, Shabad Mandal, R.R.District.
...Defendant No.1.

Please take Summons that the above said suit has been filed by the Plaintiffs praying the Hon'ble Court to pass a Judgment and Decree in favour of the Plaintiffs and against the Defendants for Partition, Separate Possession, Declaration, Consequenstial Injunction and Perpetual Injunction in respect of the Suit Schedule Property. The Hon'ble Court was please to ordered substitute service of summons upon you by way of paper publication and posted the matter to 03-12-2024 at 10-30 a.m. for your appearance.
Hence it is requested you to appear on the above mentioned date and time before the Hon'ble Court, failing which the matter will be decided in your absence upon material available on record.

(BY ORDER OF THE HON'BLE IX ADDL DISTRICT & SESSION JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR)
A.Nagaraj
K.Shyam Sunder Rao,
Advocates
At. H.No.23-182/2, Road No.11, Madhuranagar Colony, Shamshabad Village and Mandal, R.R.District-501218, 9848271069

సీఎం సహాయనిధికి విరాళం అందజేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం టీజీసీఏబీ, డీసీసీబీ సొసైటి (పీఏసీఎస్) ఉద్యోగస్తుల వేతనం నుండి రూ. 1,51,01,116/- విలువగల చెక్కును టీజీసీఏబీ డైరెక్టర్లు, యూనియన్ నాయకులతో కలిసి సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాండూరు ఎమ్మెల్యే శ్రీ మనోహర్ రెడ్డిల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు సీఎం రేవంత్ రెడ్డికు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం విరాళం అందజేసిన టీజీసీఏబీ, డీసీసీబీ యాజమాన్యానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీసీఏబీ, వైస్ చైర్మెన్ కొత్త కురుమ సత్తయ్య, డైరెక్టర్లు చిట్టి దేవేందర్ రెడ్డి, బొజారెడ్డి, వేంకటేశ్వర రావు, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టీజీసీఏబీ, డీసీసీబీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

● అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవికుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ ఆదేశాల మేరకు అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ ఎల్. రవికుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. రాంగ్‌రూట్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదని వాహనదారులకు సూచించారు. ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించని వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ మంచిది కాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ నాయుడు, ఏఎస్ఐ గణేష్ సింగ్, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలకు బోల్తా పడొద్దు

- టెక్నాలజీని ఉపయోగించుకుని రెచ్చిపోతున్న సైబర్ నేరస్తులు
- నిరంతరం కొత్త ఎత్తులతో ప్రజల జేబులు ఖాళీ చేస్తున్న కేటుగాళ్లు
- కోట్ల రూపాయలు వెనక్కి తెప్పించాం
- సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024లో మంత్రి శ్రీధర్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో/బంజారాహిల్స్

రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగిస్తూ సైబర్ నేరస్తులు రెచ్చిపోతున్నారని, ఈ క్రమంలో సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్ల నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారన్నారు. బుధవారం సోమాజీగూడలోని 'ది పార్క్ హొటెల్' జరిగిన సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024 (హ్యాక్ 2.0)లో జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రారంభించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకంగా మారుతాయన్నారు. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరమని ఆయన చెప్పారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరమన్నారు. సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కషి చేస్తోంది. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందుతోందని, ప్రజా శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనల్ని మోసం చేసేందుకు కేటుగాళ్లు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారని, మాటలు చెప్పి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారని తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే ఎటువంటి ఫోన్ కాల్స్, మెయిల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దని, ఒకవేళ స్పందిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదును ఇట్టే మాయం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలు రికవరీ చేసి బాధితులకు అందజేశామని చెప్పారు.

ఆందోళన కలిగిస్తున్న డిజిటల్ అరెస్టులు : సీపీ సీవీ ఆనంద్

సైబర్ నేరస్థుల ఉచ్చులో ఉన్నత విద్యావంతులే అధికంగా చిక్కుకుంటున్నారని నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయన్నారు. రాష్ట్రంలో 36 రకాల సైబర్ నేరాలు అధికశాతం జరుగుతున్నాయని చెప్పారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఉన్నత విద్యావంతులే నేరస్థుల ఉచ్చులో చిక్కుకుని మోసపోతున్నారన్నారని తెలిపారు. ఇటీవలే 28 మంది సైబర్ నేరగాళ్లను రాజస్థాన్‌లో అరెస్టు చేశారని గుర్తు చేశారు. వారంతా దేశ వ్యాప్తంగా 243 కేసుల్లో నిందితులుగా ఉన్నారని వివరించారు. 28 కేసులు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. సుదూర ప్రాంతాల్లో కూర్చుని సైబర్ నేరస్తులు నేరాలకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి వారిని అరెస్టు చేయడం సవాళ్లతో కూడుకున్న పని అని, అరెస్టు చేయడానికి వెళ్లిన సమయంలో స్థానికులు దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. చాలా సవాళ్ల మధ్య సైబర్ నేరస్థులను తెలంగాణ పోలీసులు పట్టుకొస్తున్నట్టు వివరించారు. ఈ సంవత్సరం రూ.35.8 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామని సీవీ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, టాలీవుడ్ నటుడు అడివి శేష్‌తోపాటు పలువురు హాజరయ్యారు.

అభివృద్ధిలో పథంలో 'ముషీరాబాద్'

● ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చకచక జరుగుతున్నాయన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ,అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షులు బల్లా శ్రీనివాసరెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచకృతి ప్రభాకర్, సీనియర్ నాయకులు ఖదీర్, బోటు శీను, సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

● సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించిన గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన సర్వేను ప్రారంభిం చారు. అధికారులు మొదటి సర్వే వివరాలను కార్పొరేటర్ ఇంటి నుంచే సేకరించారు. అనంతరం కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమానికి అధికారులు అడిగిన ప్రశ్నలకు సరైన వివరాలను అందించి సర్వేకు సహకరించాలని కోరారు. మొదటి విడతగా 6,7,8వ తేదీలలో సర్వే నిర్వహించాల్సిన ఇండ్లకు మార్కింగ్ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిష నర్ ఖాదర్ మొహియుద్దీన్, టాక్స్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

సారస్వత పరిషత్తు పోటీల విజేతల ప్రకటన

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన శ్రీమతి కోదూరి శాంతమ్మ స్మారక కథ, వచన కవిత, పద్య కవిత, చిత్రలేఖనం పోటీలలో విజేతల పేర్లను ప్రకటించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 80 పాఠశాలల నుంచి 750 మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ రచనలను పంపగా పరిషత్తు న్యాయ నిర్ణేతల చేత పరిశీలింప చేసింది. మొత్తం మీద 59 మంది విద్యార్థులకు రూ.500ల చొప్పున నగదు బహుమతిని అందచేస్తామని, మరో 76 మందికి రెండవ శ్రేణిలో ప్రత్యేక ప్రశంస కింద జ్ఞాపికతో సత్కరిస్తామని పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15న నిర్వహించే బాలల సాంస్కృతికోత్సవం రోజున కూడా అప్పటికప్పుడు పాటలు, వక్తృత్వం, పుస్తక సమీక్షా రచన, ఏకపాత్రాభినయం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయనున్నామని ఆయన పేర్కొన్నారు. బహుమతులు రాని వారికి కూడా ఈ పోటీల్లో పాల్గొన్నట్టు ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు.



కులగణన చేపట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేసిన జాతీయ బీసీ సంక్షేమ కన్వీనర్ గుజ్జా కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జా సత్యం, రామారావు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట

'సదర్'ను రాష్ట్ర పండుగగా ప్రకటించడం సంతోషదాయకం

● సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు



నవతెలంగాణ-అంబర్‌పేట

యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీకగా జరుపుకునే సదర్ సమ్మేళనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి, తక్షణమే జీవో జారీ చేయడం పట్ల అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీంద్రనాథ్ యాదవ్‌లు సీఎం, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదవ మహాసభ రాష్ట్ర, జాతీయస్థాయి కార్యవర్గ సభ్యులతో కలిసి మాట్లాడారు. జాతీయ ప్రధాన కార్యదర్శి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి గురించి నిరంతరం ఆలో చించి కులగణను చేపట్టి ఆ రిజర్వేషన్లను సమానంగా అందించాలనే దృఢ సంకల్పంతో ఆలోచించిన బీసీల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ నాథ్ యాదవ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగణను చేపట్టాలని ఒక దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కూటమి పాలిత ప్రాంతాలలో కులగలను చేపట్టే విధంగా ఆయా సీఎం లకు తగిన సూచనలు చేసి కులగలను చేపట్టే విధంగా చేస్తున్నందుకు బీసీలందరూ గర్వించాలన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ దీపావళి మరుసటి రోజు నుంచి జరిగే తెలంగాణ పండుగ యాదవ సాంస్కృతి సాంప్రదా యాలకు ప్రత్యేకంగా నిలిచిన సదర్‌ను రాష్ట్ర పండుగ గుర్తించినందుకు సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి బలబోయిన రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎం.రాజేందర్ యాదవ్, ఎం.మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరి బాబు యాదవ్, కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్య దర్శులు సి.లడ్డు యాదవ్, డి. శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మ హేందర్ యాదవ్, గ్రేటర్ హైదరా బాద్ యువజన అధ్యక్షులు ఎం.విజయ్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మనీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కులగణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిలు సూచించారు. ఈ మేరకు బుధవారం సర్వే బృందంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పిస్తూ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల ప్రజలకు మేలు జరగనుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్వే గ్రూప్‌ల బృందాల వాలంటీర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లైంగికదాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

నవతెలంగాణ-సిటీబ్యూరో

మధురానగర్‌లోని ఓమ్ నగర్‌లో 50 ఏండ్ల మహిళపై సామూహిక లైంగికదాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.పద్మ, వై.వరలక్ష్మి, సహాయ కార్యదర్శి కె.నాగలక్ష్మీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో బాలికల, మహిళలపై రోజు రోజుకూ లైంగికదాడులు పెరుగుతున్నాయని వీటిని నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. నగరంలో విచ్చలవిడిగా బెల్టు షాపులలో మద్యం విక్రయాలు జరు గుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని, గంజాయి, మత్తు పదార్థాల వాడకాలను నిరోధించేలా కఠిన చర్యలు చేపట్టాలని జెండర్ సెన్సిటైసేషన్ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలని ఐద్వా హైద్రాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకే సీట్లు కేటాయించాలి'

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఉమ్మడి కరీంనగర్, ఆది లాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సి. రాజేందర్ అధ్యక్షతన కోర్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు సీట్లు కేటాయించకుండా తీవ్రంగా అన్యాయం చేశాయని, అర్థ బలం, అంగబలం ఉన్న అగ్రకులాల వారికే కేటాయించాయని ఆరోపించారు. కనీసం ఎమ్మెల్సీ ఎన్నికల్లోనైనా బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. బీసీలు ఆర్థికంగా బలంగా ఉన్నారని, బీసీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత నుంచి తీవ్రంగా ఒత్తిడి వస్తుందని, ప్రజాస్వామ్యంలో అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలని, బీసీలను రాజకీయ పార్టీలు ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూస్తున్నాయే తప్పా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయని, సీట్లు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేకంగా కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను నియమించాలని, ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, విద్యా, ఉద్యోగ రంగాల్లో క్రిమిలేయర్ విధానం ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర నాయకులు వేముల రామకృష్ణ, అనంతయ్య, రాజ్ కుమార్, బాలయ్య, మోడీ రాందేవ్, శివ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలు సద్వినియోగించుకోవాలి

● కాంగ్రెస్ గోషామహల్ సీనియర్ నాయకుడు ముంద్రాయి శ్రీనివాస్



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులవివరాలు నమోదు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని కాంగ్రెస్ గోషామహల్ సీనియర్ నాయకుడు ముంద్రాయి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికీ తిరిగి చేపట్టబోయే సర్వేకు ప్రజలు, అన్ని పార్టీల నేతలు, కులసంఘాల వారు సహకరించాలని కోరారు. సర్వేలో స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధికారులతో కలిసి ప్రజలకు సహ కరించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

'రక్తదానం, అవయవ దానంపై అవగాహన కల్పించాలి'

● శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం అలీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నేటి ఆధునిక సమాజంలో రక్తదానం, అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం అలీ సూచించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీ లక్ష్మీ భాయి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం నారాయణగూడ జోన్‌లోని నల్లకుంట, నాచారం పాఠశాలల్లో ఆయన 'రక్తదాన శిబిరం' ప్రారంభించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు రక్తదానం చేశారు. మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా రక్తదానం, అవయవ దానం గొప్పదన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు బాధ్యతగా నిర్వహించి ముందుకు తీసుకెళ్తున్న నారాయణ గూడ జోన్ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ప్రిన్సిపాల్స్, కో-ఆర్డినేటర్స్, వైస్-ప్రిన్సిపాల్స్, డీన్స్, ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'మహిళల అభ్యున్నతికి పాటు పడిన పుల్లూరి వాసవి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం స్వర్గీయ పుల్లూరి వాసవి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. భారత లోక్ దళ్ పార్టీ కార్యకర్తగా పని చేసిన ఆమె అంచెలంచెలుగా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు స్థాయికి ఎదిగిన వాసవి నిరంతరం మహిళల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడ్డారని వక్తలు చెప్పారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన స్వర్గీయ పుల్లూరి వాసవి ప్రథమ వర్ధంతి సభలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు, కార్యదర్శి పి.శ్రీనివాస్, కుమారుడు పుల్లూరి సంకీర్త్ తదితరులు కలిసి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు ఆమె పలు జిల్లాల్లో పర్యటించి, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పెద్దఎత్తున కృషి చేశారని, ఆమె మన మధ్య లేకపోవడం పార్టీకి, తమకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్ అనుకూల, మతతత్వ-ఫాసిస్టు శక్తులను ఓడించండి

● కామ్రేడ్ మంగత్ రామ్ పాస్లా, కామ్రేడ్ ఎం.అశోక్ ఓంకార్



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశాన్ని రక్షించడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని కార్పొరేట్ అనుకూల, మతతత్వ-ఫాసిస్టు శక్తులను ఓడించాలని, ప్రజా అనుకూల విధానాల ఆధారంగా ప్రజా ప్రత్యామ్నాయాన్ని నిర్మించేందుకు కృషి చేయాలనిసీసీసీ కన్వీనర్‌లు కామ్రేడ్ మంగత్ రామ్ పాస్లా, కామ్రేడ్ ఎం.అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని కామ్రేడ్ ఓంకార్ భవన్ లో రెండు రోజుల సమావేశంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) ఎంసీపీఐ (యు), రివల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ఎంపీఐ)లతో కూడిన 'కమ్యూనిస్టు కోర్డినేషన్ కమిటీ' (సీసీసీ) వామపక్ష, ప్రజాస్వామిక, లౌకిక శక్తులన్నింటినీ ఏకం చేయాలని, మతతత్వ-ఫాసిస్టు కార్పొరేట్ బంధాన్ని ఓడించడానికి, ప్రజా ప్రత్యామ్నాయాన్ని నిర్మించడానికి కృషి చేయాలని నిర్ణయించింది. ప్రజా అనుకూల విధానాల ఆధారంగా.. ఈ గమ్యాన్ని చేరుకోవడానికి 7న హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'గ్రేట్ అక్టోబర్ రివల్యూషన్' వార్షి కోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ సెమినార్ నిర్వహించటం జరుగుతుందని వక్తలు తెలిపారు. ఈ సందర్భంగా సీసీసీ కన్వీనర్లు కామ్రేడ్ మంగత్ రామ్ పాస్లా, కామ్రేడ్ ఎం. అశోక్ ఓంకార్ గార మాట్లాడుతూ అమెరికా నాటో దేశాలు ప్రేరేపిస్తున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం రోజురోజుకూ తీవ్రమవు తోందని, ఈ యుద్ధాన్ని ఆపడానికి ప్రపంచవ్యాప్తంగా శాంతికాముకులు ఎంతగానో ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రజా ఆస్తుల ప్రక్షాళన, రైతులు, శ్రామికవర్గం, ఇతర శ్రామిక ప్రజానీకం కష్టాలు. గ్లోబలైజేషన్, మతతత్వ-ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలకు రంగం సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశానికి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ .కె.గంగాధరన్, కామ్రేడ్ కిరణ్జిత్ సింగ్ సెఖోన్ లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మహిపాల్ సత్తి, పర్గత్ సింగ్ (పంజాబ్) తజిందర్ సింగ్ (హర్యానా), గాదగోని రవి (తెలంగాణ), కాటం నాగభూషణం (ఆంధ్ర ప్రదేశ్) అనుభవ దాస్ శాస్త్రి (ఉత్తరప్రదేశ్) మహేందర్ నెహ్రా (రాజస్థాన్) చంద్రమోహన్ ప్రసాద్ (బీహార్) శ్రీ కుమార్, కృష్ణా మాల్ (కేరళ)లు పాల్గొన్నారు.

'ఆటో డ్రైవర్లను అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న కేటీఆర్'

● అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆటో డ్రైవర్లను అడ్డం పెట్టుకుని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశంతోనే ఇందిరా పార్కు వద్ద జరిగిన ఆటో డ్రైవర్ల ధర్నాలో పాల్గొని ఆయన నోట ఆటో డ్రైవర్ల సంక్షేమం అనే మాట దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆటో డ్రైవర్లను, ఆటో సంఘాల నాయకులను గేటు దగ్గరకు రానీయకుండా చేసిన కేటీఆర్, నేడు ప్రభుత్వం, పదవులు లేకపోవడంతో ఆటో డ్రైవర్లు గుర్తుకు వచ్చారా అని కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ చైర్మెన్ కౌశల్ సమీర్, రాష్ట్ర ఆటో విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ ప్రశ్నించారు. ప్రతిపక్షాల వలలో, వారి మాయ మాటలతో ఆటో సంఘాల నాయకులు పడరాదని, ఆటో డ్రైవర్లను అడ్డుపెట్టుకుని కేటీఆర్ తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నించడం సిగ్గుచేట న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అన్ని రకాలుగా న్యాయం చేయడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని, ఈ తరుణంలో ప్రభుత్వంపై బురదజల్లే బీఆర్ఎస్ నాయకుల మాటలు ఎవరూ నమ్మరని వారు స్పష్టం చేశారు.

'విద్యార్థులు విజ్ఞానం వైపు అడుగులు వేయాలి'

● ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

విద్యార్థులు వినోదం వైపు కాకుండా విజ్ఞానం వైపు అడుగులు వేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. నారాయణగూడలోని జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం కింగ్ కోఠిలోని షాలిమార్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజం ఎప్పుడూ విజేతలను మాత్రమే గౌరవించి అభినందిస్తుందన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే క్రమశిక్షణ, సమయపాలన చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ట్రోఫీలను అందజేశారు. అనంతరం కళాశాల చైర్మెన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదివి, రాబోయే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జోసెఫిన్ రెడ్డి, శశికిరణ్ రెడ్డి, నీతా రెడ్డి, మధుసూధన్, సంతోష్ రెడ్డి, మేఘ, శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

రాగులతో అదిరే రుచులు



మన శరీరానికి ఎన్నోరకాల ఆరోగ్యకర ప్రయోజనాలను అందించే సిరి ధాన్యాల్లో రాగులు కూడా చాలా ముఖ్యమైనవి. రాగుల్లో కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉండేందుకు సహాయపడుతుంది. దానిలోని కాల్షియం పిల్లల సక్రమ ఎదుగుదలకు తోడ్పడుతుంది. వయసు పెరిగే వారికి కూడా ఇందులోని కాల్షియం బాగా సహాయపడుతుంది. అలాగే మహిళల్లో ఎముకల పటుత్వానికి రాగులు ఎంతో మంచిది. ఈ చిరుధాన్యంలో కొవ్వు ఉండదు. పీచు, ఐరన్ కూడా ఎక్కువే. రోజువారీ ఆహారంలో వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం పెంచడంలో, బరువు తగ్గించడంలో సాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలోనూ ఇది ఎంతో ఉపయోగపడుతుంది. వెజిటేరియన్లకు మంచి ప్రొటీన్ దొరికే ఆహారం ఇది. ఎన్నో పోషకాలున్న రాగులతో చేసే అల్పాహారాలు కొన్ని నేటి మానవిలో...

స్వీట్ అట్టు...

కావలసిన పదార్థాలు : రాగిపిండి –



500 గ్రాములు, బెల్లం : 25 గ్రాములు, నీళ్ల : తగినంత, నూనె : తగినంత, ఉప్పు : కొద్దిగా. యాలుకలు – రెండు.

తయారీ విధానం :
ముందుగా బెల్లంను నీటిలో కరిగించాలి.. ఈ నీటిలో రాగి పిండి, యాలుకల పొడి వేసి కలిపి బాగా కలపాలి. ఈ మిశ్రమం పలుచగా ఉండేటట్లు సరిచూసుకోవాలి. స్టవ్ వెలిగించుకుని పెనం పెట్టుకోవాలి. అది బాగా కాగిన తర్వాత గరిటతో కలిపి ఉంచిన పిండిని దోశెలా వెయ్యాలి. అట్టును రెండువైపులా కాల్చాలి.. అంతే రాగి స్వీట్ అట్టు రెడీ.. ఎంతో సింపుల్‌గా అయిపోతుంది. మీరు కూడా ట్రై చెయ్యండి.. తియ్యగా ఉంటుంది కాబట్టి పిల్లలూ ఇష్టంగా తింటారు..

పూరి..

కావలసిన పదార్థాలు : రాగి పిండి – 100 గ్రాములు, మైదా : 25 గ్రాములు, నూనె : 120 గ్రాములు, ఉప్పు : తగినంత, నీళ్లు : తగినంత.

తయారీ విధానం : ఒక గిన్నె తీసుకొని మైదా, రాగి పిండిలో ఉప్పు, తగినన్ని నీళ్ళు



పోసి పూరి పిండిలాగా కలుపుకోవాలి. పిండిని అరగంటపాటు నాననివ్వాలి. ఉండల్లా చుట్టుకొని పూరీల్లా చేసుకోవాలి. ఈ పూరీలను బాగా మరిగిన నూనెలో వేయించుకోవాలి.. కాంబినేషన్‌గా పుదీనా చట్నీతో వీటిని తీసుకుంటే రుచి మరింత పెరుగుతుంది.



ఇడ్లీ..

కావలసిన పదార్థాలు : రాగి పిండి – 60 గ్రాములు, మినపపిండి – 20 గ్రాములు, ఉప్పు : తగినంత.

తయారీ విధానం : మినపప్పును నానబెట్టుకొని రుబ్బుకోవాలి. దీనికి రాగి పిండిని కలిపి సమపాళ్ళలో నీటిని కలిపి ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి. దీన్ని రాత్రంతా నాననివ్వాలి. తరువాత రోజు ఇడ్లీ పాత్రలో ఇడ్లీలవలె పోసి 15 నిమిషాలు ఉడకనివ్వాలి. అల్లం చట్నీ, పల్లీ చట్నీలతో తింటే ఇడ్లీలు చాలా బాగుంటాయి. ట్రై చెయ్యండి..

ఉప్మా

కావలసిన పదార్థాలు : రాగి పిండి – ఒక కప్పు, ఆవాలు ఒక స్పూను, జీలకర్ర –




ఒక స్పూను, నూనె – రెండు స్పూన్లు, పల్లీలు – రెండు స్పూన్లు, శనగపప్పు – కొంచెం, పచ్చిమిర్చి – 2, ఉల్లిపాయలు – ఒకటి సన్నగా తరుగుకోవాలి), కరివేపాకు – రెండు రెమ్మలు, కొత్తిమీర – చిటికెడు, ఉప్పు – అవసరమైనంత, నీరు – రెండు కప్పులు, నిమ్మరసం – ఒక స్పూన్

తయారీ విధానం :
ముందుగా స్టవ్ మీద కళాయి పెట్టి అందులో ఒక స్పూన్ నూనె వేయాలి. వేడి అయిన తర్వాత రాగుల పిండిని వేసి సువాసన వచ్చేవరకు వేయించాలి. తర్వాత మరో కళాయిని స్టవ్ మీద పెట్టాలి. అందులో నూనె పోసి వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, శనగపప్పు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. తర్వాత కరివేపాకు, ఉల్లిపాయలు, మిగిలినవి వేసుకుని వేయించాలి. వేగాక అందులో నీళ్ల పోసి నిదానంగా రాగుల పిండి వేస్తూ కలుపుతూ ఉండాలి. ఇప్పుడు మూత పెట్టి 5 నిమిషాలు తక్కువ మంట మీద నీళ్ల ఆరిపోయే వరకు ఉడకనివ్వాలి. నీళ్ళు పూర్తిగా ఆరిపోయాక అందులో నిమ్మరసం, కొత్తిమీర చల్లి దింపితే రాగి ఉప్మా రెడీ.

పకోడీ...

కావలసిన పదార్థాలు:
రాగి పిండి – ఒక కప్పు, శనగపిండి – పావు కప్పు, ఉల్లిపాయలు – రెండు (సన్నగా పొడవుగా తరుగుకోవాలి), పచ్చిమిర్చి –



నాలుగు, కొత్తిమీర – కొద్దిగా, జీలకర్ర – పావు టీస్పూన్, అల్లం – కొద్దిగా, ఉప్పు – రుచికి తగినంత, నూనె – వేయించడానికి తగినంత.

తయారీ విధానం: ఒక పాత్రలో రాగి పిండి, శనగపిండి (బెసన్), ఉప్పు, జీలకర్ర, పచ్చిమిర్చి ముక్కలు, సన్నగా తరిగిన అల్లం ముక్కలు వేసి బాగా కలపండి. నాలుగు స్పూన్ల నూనెను వేడి చేసి ఈ పిండిలో వేసి కలుపుకోవాలి. ఆ తర్వాత కొద్దికొద్దిగా నీరు పోసి ఉండలు లేకుండా మృదువైన ముద్దలా చేసుకోవాలి. ఈ ముద్దలో చిన్న ముక్కలుగా తరిగిన ఉల్లిపాయలు, కొత్తిమీర వేసి మరొకసారి కలుపుకోవాలి. కడాయిలో నూనె వేడి చేసి, ఈ మిశ్రమాన్ని పకోడీల ఆకారంలో వేసి, రెండు వైపులా బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. అంతే వేడి వేడి పకోడీ రెడీ. ■

పసికందులను దగ్గు వేధిస్తుంటే...

ప్రస్తుతం ఇన్ఫెక్షను ఎక్కువయ్యాయి. పిల్లల్ని ఇలాంటి ఇన్ఫెక్షన్లు మరింత ఇబ్బంది పెడుతున్నాయి. పసిపిల్లలకు ఆగకుండా దగ్గు వస్తే వెంటనే పిల్లల స్పెషలిస్ట్‌ను సంప్రదించాలి. డాక్టర్‌ను కలవడానికి మరింత



సమయం పడుతుందనుకున్నప్పుడు కొన్ని చిట్కాలను పాటిస్తే పిల్లలకు ఊరట కలుగుతుంది. ఈ చిట్కాలను కూడా వైద్యులను సంప్రదించే పాటించాలి.

దగ్గు చాలా రకాలుగా వుంటుంది. పొడి దగ్గు, కఫం దగ్గు, ఇలా రకరకాలుగా వుంటాయి. కొన్ని సందర్భాల్లో దగ్గితే రక్తం రావడం, మింగడానికి కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. పసికందులు, లేదా చిన్నారులు దగ్గినప్పుడు కఫం బయటకు వస్తుంది. వారి శరీరం హైడ్రేటెడ్‌గా వుండేలా చూసుకోవాలి. లేదంటే శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఈ పరిస్థితిలో తల్లిపాలనివ్వడం శ్రేయస్కరం.

పసికందు ముక్కులో ఓటీసీ సెలైన్ డ్రాపులు వేయవచ్చు. ఒక ముక్కు రంధ్రంలో రెండు లేదా మూడు సెలైన్ డ్రాపులు వేయాలి. అలాగే వారి ముక్కులో కఫాన్ని క్లీన్ చేస్తూ వుండాలి. దీని కోసం చిన్న సక్షన్ ట్యూబులు వుంటాయ్. ఈ సక్షన్ ట్యూబుల సాయంతో పసిపిల్లల ముక్కులో మ్యూకస్ లేకుండా చూసుకోవాలి.

హ్యూమిడిఫైయర్‌ను ఉపయోగించడం వల్ల పిల్లలకు వేడి గాలి వస్తుంది. ఈ వేడి గాలిని పీల్చడం వల్ల కఫంతోపాటు ఏదైనా వుంటే బయటకు వచ్చేస్తుంది, కరిగిపోతుంది. బాత్‌రూంలో హాట్ వాటర్ షవర్‌ని ఆన్ చేసి 10 నిమిషాలు బాత్‌రూంను క్లోస్ చేయాలి. అప్పుడు బాత్‌రూం లోపల వేడి గాలి మొత్తం నిండిపోయి వుంటుంది. బిడ్డను ఆ బాత్‌రూం లోకి తీసుకొని వెళ్లి చాతిపై నిమరడం వల్ల కఫం బయటకు వస్తుంది.

సిగరెట్ తాగేవారిని పిల్లలకు దూరంగా ఉంచాలి. పిల్లలకు వాడే బట్టలు, పరుపులు నీట్‌గా వుండేలా జాగ్రత్తపడాలి. పిల్లలకు దగ్గు రావడానికి చాలా కారణాలున్నాయి. చలికాలంలో వాతావరణ మార్పుల వల్ల దగ్గు ఎక్కువగా వస్తుంది. కొత్తరకాల వైరస్‌ల వల్ల కూడా దగ్గు వస్తుంది. నుమోనియా కూడా దగ్గు వచ్చేలా చేస్తుంది. కాబట్టి పిల్లలకు దగ్గు వస్తే తక్కువ అంచనా వేయకుండా వెంటనే అప్రమత్తమై వైద్యులను సంప్రదించాలి.

చలికాలంలో పిల్లలకు దగ్గు ఎక్కువగా వస్తుంది. ఈ సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే దగ్గు బారిన పడకుండా వుంటారు. బేబీ మాయిశ్చరైజర్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించాలి. బేబీ చుట్టూ పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలి. బేబీ వున్న రూంలో ఉష్ణోగ్రత తగినట్లు వుండేలా, మరీ ఎక్కువ చలి లేకుండా జాగ్రత్త పడాలి. ■

సామాన్యుల సంగతేంటి?

(మొదటిపేజీ తరువాయి)

చేరిందని, అయినా వాటిని నియంత్రించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. సంఘటిత, అసంఘటిత రంగంలోని ప్రజలు ధరల్ని భరించలేని పరిస్థితి నెలకొందన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన కేంద్రం మీనమేషాలు లెక్కపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధికంగా ప్రజలు ఉపయోగించే టమాటా, ఆలు, ఉల్లి ధరలు వందల రెట్లు పెరిగిపోయాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్రం దారిలోనే నడుస్తోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతులు పండించిన పత్తి, వరి ధాన్యం కొనుగోలు చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించడంలో కేంద్రం నిర్లక్ష్యంగా ఉంటోందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి25 నుంచి 28 తేదీల్లో జరగనున్నాయని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, తెలంగాణ ప్రజల సంక్షోభంపై చర్చించనున్నట్టు చెప్పారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ సంగారెడ్డిలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. మహాసభల సందర్భంగా జనవరి 25న జరిగే బహిరంగసభకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్‌కరత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.సాయిలు, ఎం.నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు రేవంత్ కుమార్, లలిత, కృష్ణ, నాయకులు అశోక్, నరసింహారెడ్డి, సునీతా, మద్దూరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు ఇండ్లకు స్టిక్కర్లు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించారు. రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వేను కొన్ని చోట్ల మంత్రులు, మరికొన్ని చోట్ల జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రణాళిక కోసం సర్వే చేపట్టినట్టు మంత్రులు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ లాంటి ప్రభుత్వ పథకాలకు దూరమవుతారని జరుగుతున్న ప్రచారం అవాస్తవని అన్నారు. ఆధార్ ప్రామాణికం కాదన్నారు. ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో శ్రీధర్‌బాబు ప్రారంభించారు. హైదరాబాద్‌లో మొదటి రోజు ఇంటింటికీ స్టిక్కర్‌లు వేశారు. జూబ్లిహిల్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటికి అధికారులు స్టిక్కర్ అంటించారు. పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సర్వేను పరిశీలించారు. మొత్తంగా మొదటి రోజు సర్వే ప్రశాంతంగా జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని రాంపల్లి దాయర, గోధుమకుంటలో సర్వేను కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పరిశీలించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముందుగా గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు వేస్తున్నారు. సాయంత్రం అధికారులు వచ్చి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నారు. ఎన్యూమరేటర్ ప్రతి ఇంటికీ వెళ్లి సమాచారాలు సేకరిస్తున్నారు. మెదక్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. అటవీ, దేవాదాయ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రులు కొండ సురేఖ, దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి పట్టణం, చిట్కూల్ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాలో సర్వేను అధికారులు తనిఖీ చేశారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎమ్యునరేటర్ సేకరిస్తున్న వివరాలను భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ కలెక్టర్ పరిశీలించారు. ఫారం నింపే సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ కోరారు. నల్లగొండలో సర్వేను కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. మొదటి రోజు ఉమ్మడి జిల్లాలో ఇండ్లకు స్టిక్కర్లు అంటించారు.

సర్వే నిర్వహణలో లోపాలపై కలెక్టర్ ఆగ్రహం

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో సర్వేను కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. గెర్జం గ్రామంలో ఇండ్ల జాబితా సర్వే సరిగా నిర్వహించకపోవడం, స్టిక్కర్లపై సరైన వివరాలు నమోదు చేయకపోవడం, సర్వేకు సంబంధించి మ్యాప్, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు సర్వే నిర్వహించాలో ముందుగా నిర్ధారించకపోవడం, సర్వేలో తప్పులు నమోదు చేయడంతో ఎంపీడీఓ లక్ష్మణ్, ఏఓ కైలాస్, పంచాయతీ సెక్రటరీ సయ్యద్ ఏజాజ్ హస్మికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

'పీఎం విద్యాలక్ష్మి'కి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. పీఎం విద్యాలక్ష్మి పథకం కింద ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన వారు ఆయా సంస్థల్లో చదువుకునేందుకు రుణాలు పొందవచ్చన్నారు. ఈ రుణాలకు కొలేటరల్, గ్యారంటర్ అవసరం లేదని తెలిపారు. దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చని, రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ ఇస్తుందని, ఈ పథకం కింద ఏటా గరిష్టంగా 22 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని అన్నారు. వార్షిక కుటుంబ ఆదాయం రూ.8 లక్షల వరకూ ఉన్నవారికి ఈ పథకం వర్తింస్తుందని తెలిపారు. రూ.10 లక్షల వరకూ 3 శాత వడ్డీ రాయితీ కల్పించనున్నారు. 'పీఎం విద్యా లక్ష్మి' పోర్టల్ ద్వారా విద్యార్థులు నేరుగా రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి ఉన్నత విద్యతకు దూరం కాకూడదనేదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి తెలిపారు.

ఎఫ్‌సీఐకి మూలధన పెట్టుబడికి రూ.10,700 కోట్లు ఈక్విటీ

ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు మూలధన పెట్టుబడి కోసం రూ.10,700 కోట్ల ఈక్విటీని సమకూర్చడానికి ఆమోదం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఊతమివ్వడంతో పాటు దేశవ్యాప్తంగా రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. వ్యూహాత్మక చర్య రైతులకు మద్దతు ఇవ్వడానికి, దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వ స్థిరమైన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు ఆహార ధాన్యాల సేకరణ, వ్యూహాత్మక ఆహార ధాన్యాల నిల్వల నిర్వహణ, సంక్షేమ పథకాల కింద ఆహార ధాన్యాల పంపిణీ, మార్కెట్లో ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణతో దేశ ఆహార భద్రతలో ఎఫ్‌సీఐ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈక్విటీ సమీకరణ ఎఫ్‌సీఐ తన విధిని సమర్థవంతంగా అమలు చేయడంలో నిర్వహణ సామర్థ్యాలను పెంచ డానికి కీలకమైన అడుగని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఎఫ్‌సీఐ తక్షణ ఆర్థిక అవసరాల కోసం స్వల్ప కాలిక రుణాలపై ఆధారపడుతోందని, ఇప్పుడు లభించే ఈక్విటీ సంస్థ వడ్డీ భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీని కూడా తగ్గిస్తుందని అన్నారు.

ప్రజలపై మోడీ సర్కార్‌కు ఆసక్తి లేదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. మోడీ ప్రభుత్వం ప్రజలను రక్షించడానికి ఆసక్తి చూపడం లేదని, అభివృద్ధి చెందిన దేశాలు, కార్పొరేట్ల ఒత్తిడికి లొంగిపోయిందన్నారు. రైతుల తీవ్ర ప్రతిఘటన ఫలితంగా మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. అయితే ఇది అభివృద్ధి చెందిన దేశాలు, బహుళజాతి సంస్థలకు మింగుడు పడటం లేదని తెలిపారు. వారు భారతదేశ వ్యవసాయం, వ్యవసాయ మార్కెట్లను అనేక విధాలుగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాయని వివరించారు. ఇందుకోసం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ)ను ప్రయోగిస్తున్నాయని, నయా ఉదారవాద ఆర్థిక విధానాలు దేశ ప్రజల పోషకాహార స్థితిని ప్రతికూలంగా ప్రభావితం చేశాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారని అధికారిక గణాంకాలు చెబుతున్నాయని గుర్తుచేశారు. దేశంలో ప్రజలకు పోషకాహారం అందించేందుకు కేంద్రం సిద్ధంగా లేదని విమర్శించారు. అందుకే దేశంలో ఆకలి చావులు, గ్రామీణ నిరుద్యోగం పెరుగుతోందన్నారు. అయినా మోడీ ప్రభుత్వంలో చలనం రావటం లేదని దుయ్యబట్టారు. వ్యవసాయం లేకుండా గ్రామీణాభివృద్ధి సాధ్యం కాదని, అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నా.. పట్టించుకోకపోగా, అసలు ఆత్మహత్యలే జరగలేదని చెప్పే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) రైతుల మరణాలను, ఆత్మహత్యలను లెక్కించటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ నేతలు అశోక్ దావలే, విజూకృష్ణన్, హన్నన్ మొల్లా, పి. కృష్ణప్రసాద్, నిలీష్ విలత్ తదితరులు మాట్లాడారు.

అందరికీ సామాజిక న్యాయం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం అందరికీ సామాజిక న్యాయం అందించేందుకు కులగణన చేపట్టినట్టు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన నిర్వహిస్తే ఎవరెంత మంది ఉన్నారో తెలుస్తుందనీ, ఆ వివరాలతో వారికి రాజకీయ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో నిర్వహించిన సర్వే ఎవరి కోసం నిర్వహించారో? ఎందుకోసం నిర్వహించారో? వారికే తెలియాలని ఎద్దేవా వేశారు. బీఆర్‌ఎస్ సమగ్ర కుటుంబ సర్వే లెక్కలకు కాలం చెల్లిపోయిందని, అందులోని సర్వే అంశాలు.. కుల గణన సర్వే అంశాలు భిన్నమైనవని అన్నారు. బీఆర్‌ఎస్ తీరుగా కాకుండా తాము చేపట్టిన కులగణన వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. అయితే కుటుంబాలు, వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచ నున్నట్టు



చెప్పారు. సంపదను, సహజ వనరులను, ఆస్తులను సమానంగా అందరికీ అందించాలన్నదే తమ విధానమనీ, ఇది ఇష్టం లేకే కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సమగ్ర సమాచారం వస్తే.. సంపద ఇంకా ఎంత మందికి అందలేదు అనేది తెలుస్తుందని చెప్పారు. రాజకీయ అవకాశాలు అందాయా..? ఎలాంటి అవకాశాలు వచ్చాయి అనేది సర్వేలో తేలుతుందని స్పష్టం చేశారు. సర్వే కుల వివాదాలను రగిలిస్తుందన్న ఆరోపణలు అర్థరహితమని, తెలంగాణ కులగణన దేశానికి దిక్సూచీ వంటిదని, రోల్ మోడల్ అని ఇప్పటికే రాహుల్ గాంధీ సైతం చెప్పారని గుర్తు చేశారు. సర్వేకు ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉపయోగించుకోవడం విద్యాహక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘించడమే నని మాజీమంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించడం అవగాహనా రాహిత్యమని కొట్టి పారేశారు. బీహార్‌లో కులగణన ప్రక్రియ సత్ఫలితాలిచ్చిందా లేదా అన్నది ఆ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారమన్నారు. దేశంలో అనేక సామాజిక సమస్యలకు కులగణనతో పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు క్యాబినెట్ నిర్ణయించి, అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రవ్యాప్తంగా సర్వే మొదలుపెట్టినట్టు తెలిపారు. ఈ సర్వే భవిష్యత్తులో ప్రణాళికలు రూపొందించేందుకు ఉపయోగపడు తుందని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం, సొంత రాజ్యాంగంలా కులగణన విప్లవాత్మకమైన చర్య అని అభివర్ణించారు. దేశంలో కులం, కులవివక్ష ఉందనేది వాస్తవమన్నారు. ఈ సర్వే రిపోర్టులో బయటపడుతుందని చెప్పారు. ఆ వివక్షను రూపుమాపే క్రమంలో కులగణన దోహదపడుతుందని తెలిపారు.

ప్రత్యేక హోదా పునరుద్ధరించండి

శ్రీనగర్ : ఆర్టికల్ 370 ప్రకారం గతంలో కల్పించిన ప్రత్యేక రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరుతూ జమ్మూకాశ్మీర్ శాసనసభ బుధవారం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. 2019 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో జమ్మూకాశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా...జమ్మూ కాశ్మీర్, లడఖ్...విభజించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోరుతూ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, ఉప ముఖ్యమంత్రి సురీందర్ కుమార్ చౌదరి శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

'జమ్మూకాశ్మీర్ శాసనసభ ప్రత్యేక హోదా, రాజ్యాంగ గ్యారంటీల ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తోంది. అవి జమ్మూకాశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృతి, హక్కులను పరిరక్షిస్తాయి. వీటిని ఏకపక్షంగా తొలగించడంపై ఈ సభ ఆందోళన వ్యక్తం చేస్తోంది' అని ఆ తీర్మానంలో తెలియజేశారు. ప్రత్యేక హోదా, రాజ్యాంగ గ్యారంటీల పునరుద్ధరణ కోసం జమ్మూకాశ్మీర్ ప్రజా ప్రతినిధులతో సంప్రదింపులు ప్రారంభించాలని, రాజ్యాంగ వ్యవస్థలపై దృష్టి సారించాలని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు చేపట్టే ఏ ప్రక్రియ అయినా దేశ ఐక్యతను, జమ్మూకాశ్మీర్ ప్రజల చట్టబద్ధమైన ఆకాంక్షలను పరిరక్షించాలని తెలిపారు. ప్రతిపక్ష బీజేపీ సభ్యుల నిరసనల మధ్య తీర్మానాన్ని సభ ఆమోదించింది. తీర్మానం సభా వ్యవహారాల జాబితాలో లేదని ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రస్తావించారు. జమ్మూకాశ్మీర్ శాసనసభకు ఎన్నికలు జరిగిన తర్వాత అసెంబ్లీ సమావేశం కావడం ఇదే మొదటిసారి. పది సంవత్సరాల విరామం తర్వాత జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. అంతేకాక ఆర్టికల్ 370 రద్దు తర్వాత సభ జరగడం కూడా ఇదే తొలిసారి.

సబ్సిడీ టార్పాలిన్లు అందేనా?

(మొదటిపేజీ తరువాయి)

నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి వారు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబోసి, వాటిని కాంటా వేసే వరకు కనీసం 20 రోజులు పడుతుంది. ఈ సమయంలో వర్షాలు పడితే ధాన్యం తడిసిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం టార్పాలిన్లు ఇవ్వకపోవడంతో ధాన్యం తడుస్తుందన్న భయంతో రూ.2వేల నుంచి రూ.3వేల వరకు అద్దె చెల్లించి తెచ్చుకుంటున్నట్టు రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన మండల వ్యాప్తంగా సుమారు రూ.1.90 కోట్ల నుంచి రూ.2.85 కోట్ల వరకు రైతులపై భారం పడుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సబ్సిడీపై టార్పాలిన్లు అందజేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సబ్సిడీపై ఇవ్వాలి : అగయ్య, రైతు

టార్పాలిన్లు అద్దెకు తెచ్చుకోవడంతో రూ.2500 నుంచి రూ.3వేల వరకు అదనపు భారం పడుతోంది. ప్రభుత్వం సబ్సిడీపై టార్పాలిన్లు ఇస్తే మాకు అనువుగా ఉంటుంది.

సరఫరా కావడంలేదు : మణి, వ్యవసాయ అధికారి

ఐదారేండ్లుగా ప్రభుత్వం నుంచి సబ్సిడీపై టార్పాలిన్లు సరఫరా కావడంలేదు. దాంతో రైతులకు అందించలేకపోతున్నాం. ప్రభుత్వం నుంచి వస్తే రైతులకు అందజేస్తాం.

జనగణనలో కులసర్వేను పరిగణనలోకి తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)



వర్మను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సర్వే విషయంలో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా నిలవనుందని తెలిపారు. బుధవారం నుంచి ప్రారంభమైన సర్వే తీరును, ప్రక్రియను, పూర్తి స్థాయి వివరాలను ఈ సందర్భంగా గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. అనంతరం సీఎం తన సోదరుని కూతురు వివాహానికి గవర్నర్‌ను ఆహ్వానించారు. గవర్నర్‌తో భేటీ అయిన వారిలో సీఎంతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, గుత్తా అమిత్ రెడ్డి ఉన్నారు.

తెలుగు టైటాన్స్ హ్యాట్రిక్

- తమిళ్ తలైవాస్‌పై సూపర్ విక్టరీ
- ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11



నవతెలంగాణ-హైదరాబాద్ : తెలుగు టైటాన్స్ తీన్‌మార్ మోగించింది. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్లో వరుసగా మూడో విజయం సాధించిన తెలుగు టైటాన్స్ పాయింట్ల పట్టికలో నాల్గో స్థానానికి ఎగబాకింది. ఆఖరు కూత వరకు ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో 35-34తో తమిళ్ తలైవాస్‌పై తెలుగు టైటాన్స్ ఒక్క పాయింట్ తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. బుధవారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య తెలుగు టైటాన్స్ జోరు కొనసాగించింది. ఫామ్‌లో ఉన్న తమిళ్ తలైవాస్‌ను బోల్తా కొట్టించింది. కెప్టెన్ పవన్ సెహ్రావత్ (12 పాయింట్లు) సూపర్ టెన్ షోతో అదరగొట్టగా.. మరో రెయిడర్ ఆశీష్ నర్వాల్ (9 పాయింట్లు)తో హైఫైతో చెలరేగాడు. తమిళ్ తలైవాస్ తరఫున రెయిడర్ సచిన్ తల్వార్ (17 పాయింట్లు) మెరిసినా ఆ జట్టుకు పరాజయం తప్పలేదు. సీజన్లో ఆడిన ఏడు మ్యాచుల్లో తెలుగు టైటాన్స్‌కు ఇది నాల్గో విజయం కాగా.. ఆరు మ్యాచుల్లో తమిళ్ తలైవాస్‌కు ఇది మూడో పరాజయం. మరో మ్యాచ్‌లో పట్నా పైరేట్స్‌పై 42-20తో యు ముంబా మెరుపు విజయం సాధించింది.

నేటినుంచి టెట్ దరఖాస్తుల స్వీకరణ

- సమర్పణకు తుదిగడువు 20
- నేడు సమాచార బులెటిన్, సమగ్ర నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఈనెల నాలుగో తేదీన విడుదల చేసింది. ఐదో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించింది. సాంకేతిక సమస్య తలెత్తడంతో గురువారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. వాటి సమర్పణకు తుది గడువు ఈనెల 20 వరకు ఉన్నది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి 20వ తేదీ వరకు రాతపరీక్షలను నిర్వహిస్తారు. సమాచార బులెటిన్, సమగ్ర నోటిఫికేషన్‌ను గురువారం విద్యాశాఖ విడుదల చేయనుంది. అందుకు సంబంధించి https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. రాష్ట్రంలో ఏటా రెండు సార్లు టెట్‌ను నిర్వహిస్తామని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించి జాబ్ క్యాలెండర్‌లోనూ పొందుపరిచింది. ఈ ఏడాది మే 20 నుంచి జూన్ రెండో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను నిర్వహించింది. తాజాగా రెండో టెట్ నోటిఫికేషన్‌ను ఈనెల నాలుగో తేదీన జారీ చేయడం గమనార్హం. మేలో నిర్వహించిన టెట్ పేపర్-1కు 99,961 మంది దరఖాస్తు చేయగా, 85,996 (86.03 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. 13,962 మంది గైర్హాజరయ్యారు. హాజరైన వారిలో 57,725 (67.19 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. పేపర్-2కు 1,86,428 మంది దరఖాస్తు చేస్తే, 1,50,491 మంది పరీక్ష రాయగా, 49,894 మంది గైర్హాజరయ్యారు. హాజరైన వారిలో 51,443 (34.18 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు.

ఆదర్శంగా స్పోర్ట్స్ పాలసీ

- స్పోర్ట్స్ వర్సిటీలో కోర్సులపై సమగ్ర చర్చ
- క్రీడలపై శాట్ చైర్మెన్ సమీక్షా సమావేశం



నవతెలంగాణ-హైదరాబాద్ : తెలంగాణ నూతన క్రీడా పాలసీ దేశానికే ఆదర్శంగా ఉండనుందని, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు ఎటువంటి సిఫారసులతో అవసరం లేకుండా నేరుగా నగదు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందనున్నారని శాట్ చైర్మెన్ కే. శివసేనా రెడ్డి అన్నారు. క్రీడా పాలసీ, క్రీడా రంగం అభివృద్ధిపై బుధవారం గచ్చిబౌలిలోని శాట్ చైర్మన్ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహా శాట్ క్రీడల ప్రత్యేక ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్, శాట్ వీసీ ఎండీ సోనిబాలా దేవి సహా ఉన్నతాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. గత పదేండ్లుగా కుంటుపడిన క్రీడా రంగాన్ని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సీఎం కప్ నిర్వహణ, క్రీడా పాలసీలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్పోర్ట్స్ యూనివర్శిటీలో ఏయే కోర్సులు ఉండాలనే అంశంపై సమావేశంలో అభిప్రాయాలను తీసుకున్నారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్‌ను వేదికగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఈ సందర్భంగా సమావేశంలో శివసేనా రెడ్డి గుర్తు చేశారు.

ముగిసిన టీటీ టోర్నమెంట్



హైదరాబాద్ : నాలుగు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన తెలంగాణ రాష్ట్ర ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. హైదర్‌గూడలోని సెయింట్ పాల్ స్కూల్‌లో జరిగిన ఈ పోటీల్లో వైట్‌టైగర్ టేబుల్ టెన్నిస్ అకాడమీ ప్లేయర్ మైరా జైన్ అండర్-11 బాలికల విభాగంలో చాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో అవియాపై 7-11, 11-9, 15-17, 11-7, 14-12తో మైరా జైన్ ఐదు సెట్ల మ్యాచ్‌లో విజయం సాధించింది. అండర్-15 గర్ల్స్‌లో అనిహ ఆనంద్, అండర్-15 బాయ్స్‌లో పి శ్రీ అనీశ్ విజేతలుగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు కృష్ణ కుమార్ మహేశ్వరి విజేతలకు బహుమతులు అందజేశారు.

19న నాదల్ వీడ్కోలు మ్యాచ్

తరలిరానున్న టెన్నిస్ దిగ్గజాలు



మాడ్రిడ్: టెన్నిస్ మాజీ వరల్డ్ నంబర్ వన్ ఆటగాడు, స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ వీడ్కోలు మ్యాచ్‌కు తేదీ ఖరారైంది. ఈ ఏడాది జరిగే డేవిస్ కప్ ఫైనల్స్‌తో నాదల్ తన సుదీర్ఘ కెరీర్‌ను ముగించనున్నాడు. ఈ విషయాన్ని టోర్నమెంట్ డైరెక్టర్ ఫెలిసియానో లోపెజ్ బుధవారం వెల్లడించాడు. స్వదేశంలో జరుగబోయే డేవిస్ కప్ ఫైనల్స్ 8వ సీజన్ నాదల్‌కు ప్రొఫెషనల్ ప్లేయర్‌గా ఆఖరి మ్యాచ్. అక్కడి మలగాలో నవంబర్ 19న ఈ టోర్నీ మొదలు కానుంది. ఆరు రోజుల పాటు సాగే డేవిస్ కప్ ఫైనల్స్‌లో రఫా చివరిసారిగా దేశం తరఫున బరిలోకి దిగుతున్నాడు. దాంతో, అతడి విజయం సాధించాలని అభిమానులంతా కోరుకుంటున్నారు. టెన్నిస్ యోధుడైన నాదల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి అతడికి ఘన వీడ్కోలు పలకాలని ఫెదరర్, జకోవిచ్, ముర్రేలతో పాటు పలువురు టెన్నిస్ స్టార్లు హాజరుకానున్నారని వెల్లడించాడు. నాదల్ అక్టోబర్‌లోనే టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పాడు. చివరి టోర్నీగా డేవిస్ కప్ ఫైనల్స్ ఆడుతానని అప్పుడే తెలిపాడు. కెరీర్‌లో 22 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల సాధించాడు.

ఆధిక్యత దిశలో ఉత్తరాఖండ్ జట్టు

వికెట్ నష్టానికి 232 పరుగులు



విజయనగరం : విజయనగరం జిల్లాలోని స్థానిక చింతలవలస క్రికెట్ అకాడమీలో బుధవారం ప్రారంభమైన రంజీ మ్యాచ్ లో ఉత్తరాఖండ్ ఆధిక్యంలో దూసుకెళుంది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఉత్తరాఖండ్ జట్టు ఒక వికెట్ కోల్పోయి 232 పరుగులు చేసింది. తొలిరోజు 87 ఓవర్లు ఆడిన ఉత్తరాఖండ్ జట్టు 232 పరుగులు చేసింది. ఈ జట్టు లో ఓపెనర్ అవినాష్ సుధ 86 పరుగులు చేసి ఔట్ కాగా మరో ఓపెనర్ పిఎస్ కందురి 107 పరుగులతో నాటౌట్ గా క్రీజ్ లో ఉన్నాడు. సమరాత్ 30 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. ఆరుగురు బౌలర్లను ఉపయోగించిన ఆంధ్ర జట్టు వికెట్ తీయడంలో విఫలమయ్యారు. ఆంధ్ర జట్టు లో లలిత్ మోహన్ 26 ఓవర్లు వేసి వికెట్ తీసి 83 పరుగులిచ్చాడు.



టాప్-10లో జైస్వాల్, పంత్‌కు చోటు

ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రాణించిన జైస్వాల్, పంత్ తమ తమ ర్యాంకింగ్స్‌ను మెరుగుపరుచుకోగా.. నిరాశపరిచిన విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ర్యాంకింగ్స్‌లో వెనుకబడ్డారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) బుధవారం ప్రకటించిన పురుషుల టెస్టు బ్యాటర్స్ ర్యాంకింగ్స్‌లో విరాట్ ఏకంగా 8 స్థానాలు కోల్పోయాడు. ఒకప్పుడు నంబర్ వన్ ర్యాంక్‌లో ఉన్న రన్ మెషిన్ ఇప్పుడు ఏకంగా 22వ ర్యాంకుకు పడిపోయాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 26వ స్థానంలో నిలిచాడు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో రాణించిన టీమిండియా బ్యాటర్లు యశస్వీ జైస్వాల్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ తమ తమ ర్యాంక్‌లను మెరుగుపరచుకున్నారు. యశస్వీ 804 రేటింగ్ పాయింట్లతో 4వ ర్యాంక్‌లో నిలువగా.. పంత్ 750 పాయింట్లతో ఆరో ర్యాంక్‌లో నిలిచాడు. టెస్ట్ బ్యాటర్ల జాబితాలో టీమిండియా నుంచి యశస్వీ, పంత్ ఇద్దరే టాప్-10లో చోటు దక్కించుకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ మాజీ సారథి జో రూట్ 903 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. కేన్ విలియమ్సన్ 804 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా.. పాకిస్థాన్‌పై ట్రిపుల్ సెంచరీతో మెరిసిన హ్యారీ బ్రూక్ 3వ ర్యాంక్‌కు ఎగబాకాడు. భారత పర్యటనలో రాణించిన న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ డారిల్ మిచెల్ 7స్థానంలో నిలువగా.. పాకిస్థాన్ స్టార్ సాద్ షకీల్ 9వ ర్యాంక్, ఆస్ట్రేలియా ఆటగాళ్లలో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 8 వ ర్యాంక్, మార్నస్ లబూషేన్ 10వ ర్యాంక్ సొంతం చేసుకున్నారు.

సాకర్ మైదానంలో ఆటగాడిపై పిడుగు

ఒకరి మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు



లిమా(పెరూ): పెరూలో విషాదం చోటుచేసుకుంది. ఫుట్‌బాల్ స్టేడియంలో పిడుగు పడడంతో ఒక ఆటగాడు అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యాడు. ఆటగాడిపై పిడుగు నేరుగా పడడాన్ని ప్రత్యక్షంగా చూసిన అభిమానులు ఒక్కసారి తీవ్ర షాక్‌కు గురయ్యారు. పెరూలోని హువాన్ కాయో ప్రాంతంలో సాకర్ మ్యాచ్ నిర్వహించారు. అయితే, మ్యాచ్ మధ్యలో వర్షం పడడంతో రిఫరీ మ్యాచ్‌ను నిలిపివేశాడు. ఆటగాళ్ల తమ డగౌట్‌కు వెళుతుండగా, పెద్ద శబ్దంతో పిడుగుపడింది. దాంతో ఓ ఆటగాడు, రిఫరీ కుప్పకూలిపోయారు. రిఫరీకి తీవ్రగాయాలు కాగా, ఆటగాడుపై నేరుగా పిడుగు పడడంతో అక్కడిక్కడే మరణించాడు. మరో నలుగురికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ(ఎపిఎస్డీఎంఎ) తన సోషల్ ద్వారా షేర్ చేసింది.

నవచిత్రం

వాస్తవ ఘటనలతో 'జాతర'


దీయా రాజ్, శివ బాలాజీ

సతీష్ బాబు రాటకొండ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహించిన సినిమా 'జాతర'. దీయా రాజ్ హీరోయిన్.
గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 8న థియేటర్స్‌లోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.
హీరో, దర్శకుడు సతీష్ బాబు మాట్లాడుతూ, 'వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ కథ రాశాను. ఊరి కట్టుబాట్లు, ఆ తంతులు, అందులో జరిగే ఘటనల గురించి చూపించాం. ఈ చిత్రానికి నిర్మాతలు బ్యాక్ బోన్‌లా నిలబడ్డారు. నటుడిగా, దర్శకుడిగా ఇది నాకు మొదటి సినిమా. మా చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.
'సతీష్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. సినిమా కూడా బాగా తీశారు. సినిమా మీ అందరికీ నచ్చుతుంది' అని నిర్మాత శివ శంకర్ రెడ్డి చెప్పారు. నాయిక దీయా రాజ్ మాట్లాడుతూ, 'నాకు ఇందులో మంచి పాత్ర ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్' అని తెలిపారు. ఈ వేడుకలో పాల్గొన్న దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, శివబాలాజీ, ధ్రువవాయు, విశ్వకార్తికేయ చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్


చేతన్ కృష్ణ

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించిన సినిమా 'ధూం ధాం'. ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మించిన ఈచిత్రానికి సాయి కిషోర్ మచ్చా దర్శకుడు.
ఈ నెల 8న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో హీరో చేతన్ కృష్ణ మీడియాతో మాట్లాడుతూ, "ఫస్ట్ ర్యాంక్ రాజు, బీచ్ రోడ్ చేతన్, రోజులు మారాయి, గల్ఫ్' సినిమాల తర్వాత సకుటుంబంగా ఎంజాయ్ చేసేలా ఓ సినిమా చేయాలని అనుకున్నాను. నేను కోరుకున్న కథని గోపీమోహన్ అందించారు. తండ్రి కోసం కొడుకు, కొడుకు కోసం తండ్రి ఎక్కడి దాకా అయినా వెళ్తారు అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాం. సెకండాఫ్ మొత్తం పెళ్లి ఇంట సందడితో సాగుతుంది. ఇదే మా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుంది. అంతేకాదు థియేటర్లు అన్నీ నవ్వులతో నిండిపోతాయి. గోపీ సుందర్ ఛాట్ బస్టర్ సాంగ్స్ చేశారు. దర్శకుడు సాయికిషోర్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. నేను హీరోగా మంచి పొజిషన్‌లో ఉండాలని నాన్న కోరుకుంటారు. అందుకే ఈ సినిమాను గ్రాండ్‌గా తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ వాళ్లు మా సినిమాని రిలీజ్ చేయడం హ్యాపీ' అని అన్నారు.

ప్రేక్షకులకు కృతజ్ఞతలు


శివకార్తికేయన్, సాయి పల్లవి


శివకార్తికేయన్, సాయి పల్లవి జంటగా రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన చిత్రం 'అమరన్'. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి కమల్ హాసన్, ఆర్.మహేంద్రన్ నిర్మించారు.
సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ఠ మూవీస్ బ్యానర్ ద్వారా విడుదల చేశారు. దీపావళి కానుకగా విడుదలైన ఈ చిత్రం ఘన విజయాన్ని సాధించించి. ఇప్పటికీ సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న సందర్భంగా 'అమరన్' బ్రేవ్ హార్ట్ బ్లాక్‌బస్టర్ పేరుతో మేకర్స్ సక్సెస్‌మీట్ నిర్వహించారు.
ముఖ్యఅతిథిగా పాల్గొన్న హీరో నితిన్ మాట్లాడుతూ, 'దీపావళికి వచ్చిన మూడు సినిమాలను పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. 'విక్రమ్, అమరన్' సినిమాల్లో మమ్మల్ని పార్ట్ చేసిన కమల్ హాసన్‌కి, మహేంద్రన్‌కి థ్యాంక్స్. ఒక దేశభక్తి సినిమాలో లవ్, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌ని బ్లెండ్ చేయడం అంత ఈజీ కాదు. డైరెక్టర్ రాజ్ కుమార్ చాలా అద్భుతంగా ఈ సినిమాని తీర్చిదిద్దారు. క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషనల్ సీన్స్ రియల్లీ హార్ట్ టచింగ్' అని అన్నారు. 'మా మూవీని థియేటర్స్‌లో చాలా గొప్పగా రిసీవ్ చేసుకుంటున్నారు. చాలా మంది సినిమా చూసి ఎమోషనల్ అవుతున్నారు' అని హీరో శివ కార్తికేయన్ చెప్పారు. 'ఇలాంటి సినిమాలో నటించడం చాలా గర్వంగా ఉంది' అని నాయిక సాయిపల్లవి తెలిపారు.

'లగ్గం టైమ్' ఎప్పుడంటే?


రాజేష్ మేరు, నవ్య చిత్యాల


సరికొత్త కథలతో సినిమాలను నిర్మించాలనే లక్ష్యంతో 20th సెంచరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అనే నూతన నిర్మాణ సంస్థ టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది.
ఈ బ్యానర్‌లో తెరకెక్కుతున్న తొలి చిత్రానికి 'లగ్గం టైమ్' అని టైటిల్ పెట్టినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను 'భీమ్లా నాయక్' దర్శకుడు సాగర్ కె చంద్ర ఆవిష్కరించారు. సినిమాపై ఫస్ట్‌లుక్ చాలా క్యూరియాసిటీని రైజ్ చేస్తోందని, ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలని ఆయన అభిలషించారు.
రాజేష్ మేరు, నవ్య చిత్యాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో నెల్లూరు సుదర్శన్, ప్రీతి సుందర్, ప్రణీత్ రెడ్డి తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రజోత్ కె వెన్నం కథ అందించడమే కాకుండా డైరెక్ట్ చేస్తున్నారు. ఈ చిత్ర మ్యూజిక్ రైట్స్‌ను ఆదిత్య మీడియా కొనుగోలు చేసింది. పెళ్లి నేపథ్యంలో సాగే ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే ఓ మంచి కథతో రానుందని, ఫ్యామిలీ మెంబర్స్‌తో ఎంజాయ్ చేసేలా సినిమా తీస్తున్నామని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కథా రచయిత, దర్శకుడు: ప్రజోత్ కె వెన్నం, నిర్మాత: కె. హిమ బిందు, సంగీతం- సినిమాటోగ్రఫీ : పవన్ గుంటుకు.

కేవలం రూ.75కే ప్రీమియర్ షో


రాకేష్ వర్రే

రాకేష్ వర్రే టైటిల్ రోల్ పోషించిన చిత్రం 'జితేందర్ రెడ్డి'. విరించి వర్మ దర్శకుడు. ఈ చిత్రం ఈనెల 8న విడుదలకు రెడీగా ఉంది.
ఈ సందర్భంగా మీడియాతో హీరో రాకేష్ మాట్లాడుతూ, "ఎవరికీ చెప్పొద్దు' సినిమా తర్వాత పవర్‌ఫుల్ కంటెంట్‌తో సినిమా చేయాలనుకున్నాను. అందుకే ఈ సినిమా చేశాను. ఈ సినిమాని మే నెలలోనే రిలీజ్ అనుకున్నాం. కొన్ని కారణాల వల్ల సినిమా వాయిదా పడుతూ వచ్చింది. ఇప్పుడేమో సినిమాని బ్యాన్ చేస్తాం అని అంటున్నారు. కనీసం సినిమాలో ఏం ఉందో కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. జితేందర్ రెడ్డి ఒక ఫైటర్. అయన అభిమానులు ఈ సినిమా చూస్తారు. ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం నాకుంది. అందుకే కేవలం 75 రూపాయలతో ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నాం' అని అన్నారు.
'ఈ సినిమాని డైరెక్ట్ చేయడం లక్కీగా ఫీల్ అవుతున్నాను. జితేందర్ రెడ్డి కథ విన్నాక, ఈ సినిమాకి చాలా పెద్ద స్పాన్ ఉందనిపించింది. ఇది నిజంగా మా నిర్మాత సోదరుడి వాస్తవ జీవితం' అని దర్శకుడు విరించి వర్మ తెలిపారు.
నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,'ఇలాంటి సినిమా తీశానని తృప్తి నాకు ఉంది. నేను ఏదైతే చెప్పాలని అనుకున్నానో దాన్ని మీ అందరికీ చూపించే ప్రయత్నం చేశాను. జితేందర్ రెడ్డి జీవితం ఒక చరిత్ర. జగిత్యాలలో ప్రీమియర్ వేశాం. చూసిన వాళ్ళలో చాలా మంది కన్నీళ్ళు పెట్టుకున్నారు' అని చెప్పారు.

పవర్‌ఫుల్ కథతో 'హతవిధి'


లల్లీ మధుమిత

ఇషా క్రియేషన్స్ పతాకంపై లల్లీ మధుమిత నటించి, నిర్మించిన చిత్రం 'హతవిధి'. 'అఫెండర్' అనేది ట్యాగ్ లైన్.
రాహుల్ జి గౌలికర్ దర్శకత్వంలో విభిన్న కథ-కథనాలతో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.
లల్లీ మధుమిత - హరినాథ్ హీరో, హీరోయిన్లుగా, సుమన్, భానుచందర్, ఆమని, సమీర్, దేవీప్రసాద్ ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్ర ఫస్ట్ లుక్ రిలీజ్ వేడుకను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.
నిర్మాతలు సాయి వెంకట్, టి. రామసత్యనారాయణ, తెలంగాణ బి.సి. కమీషన్ మాజీ చైర్మన్ వి.కృష్ణమోహన్‌రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా లల్లీ మధుమిత మాట్లాడుతూ,'ఎన్నో భారీ వ్యయంతో రూపొందించిన ఈ చిత్రం మా ఫస్ట్‌లుక్ మాదిరిగానే అద్భుతంగా వచ్చింది. త్వరలోనే రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తాం' అని తెలిపారు. 'నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ప్రాణం పెట్టి పనిచేయడం వల్లే సినిమా చాలా బాగా వచ్చింది' అని దర్శకుడు రాహుల్ జి గౌలికర్ అన్నారు.

దొరకునా ఇటువంటి ప్రేమ..



వర్ధన్ గుర్రాల, హమరేశ్, శాంతి తివారి, నిత్యశ్రీ ముఖ్య పాత్రల్లో హరీశ్ నాగరాజు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ట్రెండింగ్ లవ్'. దొరకునా ఇటువంటి ప్రేమ అనేది ట్యాగ్‌లైన్. తన్వీ ప్రొడక్షన్స్, ఆర్‌డిజి ప్రొడక్షన్స్ పతాకాలపై సంయుక్తంగా నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి సోనుగుప్తా, రూపేశ్ డి గోయల్ నిర్మాతలు.
ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను నటి, నిర్మాత కొణిదెల నిహారిక రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,'సమాజంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను ఎలివేట్ చేసేలా ఈ సినిమా టైటిల్ ఉంది. సినిమాలోని కొన్ని కట్స్ చూశాను. చాలా బావున్నాయి. ఈ టీమ్‌కి చక్కని విజయం దక్కాలి' అని అన్నారు. 'టాలెంట్ ఉన్న ఎంతో మందికి కేరాఫ్ అడ్రస్‌గా పింక్ ఎలిఫెంట్ సంస్థ మారింది. అందుకే నిహారికను నేను టాలీవుడ్ బంగారం అంటుంటాను. ఈ సినిమాతో మా అందరికీ మంచి పేరు వస్తుంది' అని దర్శకుడు హరీశ్ నాగరాజు చెప్పారు.
మధుర ఆడియో ఈ చిత్ర ఆడియో హక్కులను సొంతం చేసుకుంది.

సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్


జో శర్మ, సంబీత్ ఆచార్య

'తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసేలా సిల్వర్ స్క్రీన్‌పై మును పెన్నడూ చూడని థ్రిల్లింగ్ సబ్జెక్టుతో 'M4M'. (మోటీవ్ ఫర్ మర్డర్ అనేది ట్యాగ్‌లైన్) చిత్రాన్ని తెరకెక్కించాం అని దర్శక, నిర్మాత మోహన్ వడ్లపట్ల అన్నారు. తెలుగుతో పాటు ఐదు భాషల్లో ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.
ఈ నేపథ్యంలో ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఒకే ఒక కిల్లర్ క్యారెక్టర్‌తో ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది.
ఈ సందర్భంగా దర్శక, నిర్మాత మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ, 'సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ కథతో తెరకెక్కించిన ఈ చిత్రం ఇండస్ట్రీలో ఏ ఫెదర్ ఇన్ క్రౌన్ అవ్వబోతోంది. సస్పెన్స్ థ్రిల్లర్, మర్డర్ మిస్టరీ జోనర్లో ఇదొక కలికితురాయిగా నిలుస్తుందనే నమ్మకం ఉంది. టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు అమెరికాలోనూ ఈ సినిమా ప్రమోషన్స్ మొదలయ్యాయి. వసంత్ మ్యూజిక్, ఆనంద్ పవన్ ఎడిటింగ్, సంతోష్ షానమోని కెమెరా పనితనం.. హాలీవుడ్ రేంజ్‌లో వచ్చాయి' అని అన్నారు. మోహన్ మీడియా క్రియేషన్స్, జో శర్మ మెక్‌విన్ గ్రూప్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రంలో జో శర్మ, సంబీత్ ఆచార్య ముఖ్య పాత్రధారులు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

రాష్ట్ర ప్రభుత్వాని బదనాం చేసే కుట్ర

- మాజీ ఎంపీ వి. హనుమంతరావు ఆందోళన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో విగ్రహాల ధ్వంసం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్ర జరుగుతున్నదని మాజీ ఎంపీ హనుమంతరావు చెప్పారు. తద్వారా కాంగ్రెస్ సర్కారును అస్థిరపరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విగ్రహాల విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. బీజేపీ నేతలు మతతత్వ రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

14న తల్లిదండ్రులు, టీచర్ల సమావేశం

- పాఠశాల విద్యాశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 14న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఈవి నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని పిల్లలకు సంతోషకరమైన బాల్యాన్ని ఇచ్చే భరోసా పేరుతో నిర్వహించాలని వివరించారు. రాష్ట్రంలోని ఆర్జేడీలు, డీఈవోలు ఈనెల 14న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని అన్ని పాఠశాలల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులను ఈ సమావేశానికి ఆహ్వానించాలని కోరారు. వంద శాతం తల్లిదండ్రుల హాజరు ఉండేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విద్యాప్రమాణాల పెంపు గురించి వారితో చర్చించాలని వివరించారు. పాఠశాలలను సమాజంతో సంబంధం ఉండేలా చూడాలనీ, తల్లిదండ్రులను అందులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. విద్యార్థుల నమోదును పెంచేందుకు వారి సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి, కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల వృద్ధిలోనూ భాగస్వాములను చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు, పట్టణ ప్రాంతాల్లో ఇతర పనులకు తల్లిదండ్రులు వెళ్తారనీ, వారికి అనువైన సమయాన్ని కేటాయించి సమావేశాన్ని నిర్వహించాలని తెలిపారు. తల్లిదండ్రుల అభిప్రాయాలను నమోదు చేయాలనీ, ఆ సమాచారాన్ని తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పాఠాలను ఇంటివద్ద చదివే విధంగా విద్యార్థులను ప్రోత్సహించేలా వారిలో అవగాహన కల్పించాలని కోరారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం

- దాసు సురేష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో మితిమీరిన ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలను లెక్కగట్టి శాస్త్రీయంగా వాటిని ప్రక్షాళన చేసే దిశగా ముందుకు కొనసాగడానికే కులగణనను నిర్వహిస్తున్నామన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. బ్రిటిష్ పాలనలో దేశంలోని ఒక శాతం సంపన్నుల వద్ద నిల్వ ఉన్న దేశ సంపద 21 శాతం కాగా ప్రస్తుతం ఒక శాతం సంపన్న వర్గాల వద్ద 22.6 శాతం ఉందని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో అవకాశాలన్ని అగ్రవర్ణాలకే దక్కుతున్నాయని చెప్పారు. అసమానతలను తగ్గించకపోతే అంతర్ యుద్ధానికి దారి తీసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణన కార్యక్రమాన్ని దేశంలో అన్ని రాజకీయ పార్టీలు స్వాగతించాలని కోరారు. దేశవ్యాప్తంగా బీసీలు రాహుల్ గాంధీకి అండగా నిలువనున్నారని తెలిపారు. పౌర సమాజం కూడా రాహుల్‌కు వెన్నుదన్నుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

అమిత్ షాతో పవన్ భేటీ



న్యూఢిల్లీ : రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చర్చించారు. ఈ మేరకు బుధవారం అమిత్ షా నివాసంలో ఆయనతో పవన్‌కల్యాణ్ భేటీ అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఐదు నెలలు కావస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. లడ్డూ వివాదంతో మొదలైన రచ్చ, సనాతన ధర్మ పరిరక్షణ వరకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు జోక్యంతో తాత్కాలికంగా ఈ అంశం సర్దుమణిగింది. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో చిన్నారులు, మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్న నేపథ్యంలో పవన్‌కల్యాణ్ పిఠాపురం పర్యటనలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సంచలనమయ్యాయి. ఇప్పటి వరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి, కానీ పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలతో కూటమిలో ఉన్న వారి నుంచే రాష్ట్రంలోని శాంతి భద్రతలపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి ఈ అంశాలపై పవన్‌కల్యాణ్ చర్చించినట్లు తెలిసింది. తొలుత గన్నవరం నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న పవన్‌కల్యాణ్ అక్కడ నుంచి నేరుగా ఎపి భవన్‌కు చేరుకున్నారు. అక్కడ కొద్ది సేపు ఉన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తాను డిప్యూటీ సిఎం అయిన తరువాత తొలిసారి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలుస్తున్నానని, ఇది మర్యాదపూర్వక భేటీ అని అన్నారు. అనంతరం అక్కడ నుండి అమిత్ షా నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు భేటీ అనంతరం అక్కడ నుంచి నేరుగా ఢిల్లీ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అక్కడ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు బయలుదేరారు.ం

అల్లు అర్జున్‌పై కేసు కొట్టివేత



అమరావతి : సినీ హీరో అల్లు అర్జున్, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిపై నంద్యాల పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు కొట్టేసింది. పోలీసులు యాంత్రికంగా కేసు నమోదు చేశారని తప్పుపట్టింది. వారిపై ఎఫ్ఐఆర్ కొనసాగింపు చట్ట వ్యతిరేకం అవుతుందని చెప్పింది. అందుకే ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరిస్తున్నట్లు విఆర్‌కె కృపాసాగర్ బుధవారం చెప్పారు. అర్జున్ తన స్నేహితుడు రవిచంద్ర ఇంటికి వెళ్లడం వ్యక్తిగత విషయమని, ఆ సమయంలో అక్కడ అభిమానులు గుమికూడారని, వారిని ఎవరూ ఆహ్వానించలేదని చెప్పారు. దీనిపై తహశీల్దారు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయడం చెల్లదన్నారు. జనం వల్ల ఎలాంటి ఆటంకాలు ఏర్పడటం లేదా ఎవరైనా గాయపడటం వంటివి జరగలేదన్నారు.

ఈ ఏడాది మే 11న ఎన్నికలప్పుడు నాటి ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్‌రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వెళ్లినప్పుడు జనం బాగా గుమికూడారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగిందని వారిపై నంద్యాల రూరల్ డిప్యూటీ తహశీల్దార్ పి రామచంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు మే 11న కేసు నమోదు చేశారు. దీనిని కొట్టేయాలంటూ వారిద్దరూ దాఖలు చేసిన పిటిషన్లను అనుమతిస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది.

ఏపీలో దద్దరిల్లిన కలెక్టరేట్లు

- విద్యారంగ సమస్యలపై ఉద్యమించిన విద్యార్థులు
- అనంతపురం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలువురి అరెస్టు
- స్పందించకపోతే 'చలో అసెంబ్లీ' : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు



విజయవాడ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు రోడెక్కారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, పెరిగిన ధరలకనుగుణంగా మెస్‌ఛార్జీలు రూ.3 వేలకు పెంచాలని, జిఒ నంబర్ 77 రద్దు చేయాలని, పిజి విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతపురం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఎస్ఎఫ్ఐ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి జీపుల్లో ఎక్కించారు. పలువురిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. 20 మందికి 41 నోటీసులు ఇచ్చారు. అనంతరం విడుదల చేశారు. పార్వతీపురంలో ఏడుగురు ఎస్ఎఫ్ఐ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

అనంతపురంలో వందలాది మంది విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. విద్యార్థులను, ఎస్ఎఫ్ఐ నాయకులను బలవంతంగా రోడ్డుపై ఈడ్చుకుంటూ తీసుకెళ్లి పోలీసులు జీపుల్లో ఎత్తిపడేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధు, ఓతూరు పరమేష్‌తో పాటు పలువురు నాయకులను అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని, దీనిని అమలు చేయాలని కోరితే బలవంతంగా అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.3,480 కోట్ల విద్యా వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాల్లో మోడల్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని, తల్లికి వందనం కింద ఇస్తామన్న రూ.15 వేల వెంటనే విడుదల చేయాలని కోరారు. డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులతో కలిసి 'చలో అసెంబ్లీ' చేపడతామని హెచ్చరించారు.

పార్వతీపురం మన్యం జిల్లా ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీ చేపట్టిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో, వారు రోడ్డుపై బైఠాయించారు. ఎస్ఎఫ్ఐ నాయకులతో పోలీసులు వాగ్వివాదానికి దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. తోపులాటలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. నలుగురైదుగురు విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయారు. కలెక్టరేట్‌లోకి ఐదుగురిని మాత్రమే అనుమతినిస్తామని పోలీసులు చెప్పడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు అంగీకరించలేదు. అధికారులు బయటకు వచ్చి తీరాలని పట్టుబట్టారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ విద్యార్థుల వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండు వారాల్లో స్థానిక సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ధర్నా అనంతరం పోలీసులు ఏడుగురు ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసి అనంతరం విడిచిపెట్టారు.

గుంటూరులో నిర్వహించిన ర్యాలీ, కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడారు. యూనివర్సిటీల్లోని ఖాళీ అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన పల్నాడు జిల్లా నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. పల్నాడులో కలెక్టరేట్ వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ధర్నాకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న రూ.3,480 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కాకినాడ, అమలాపురంలో కలెక్టరేట్ వద్ద విద్యార్థులు ధర్నా చేపట్టారు. అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. నర్సీపట్నంలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కడప, అన్నమయ్య, తిరుపతి, ఏలూరు కలెక్టరేట్ల వద్ద ధర్నా చేశారు. విజయనగరంలో ఆర్‌టిసి కాంప్లెక్సు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 113 మండలాల్లో, 19 కలెక్టరేట్ల విద్యార్థులు ధర్నా చేశారు.

ప్రశ్నించే గొంతుని అణచివేయడం సరికాదు : ఎస్ఎఫ్ఐ

అరెస్టులు చేయడాన్ని, అనంతపురంలో నోటీసులు ఇవ్వడాన్ని, పార్వతీపురంలో కేసులు నమోదు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. ఇది ప్రశ్నించే గొంతులను అణచివేయడమేనని, ఇది సరికాదని పేర్కొంది.

పోరాట విజయం

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత నెల 28, 29, 30 తేదీల్లో మండల కేంద్రాల్లో, బుధవారం కలెక్టరేట్ల వద్ద ఆందోళనలతో ప్రభుత్వం స్పందించింది. పెండింగ్ బకాయిలను యాజమాన్యం ఖాతాల్లో వేస్తామని రాష్ట్ర కేబినెట్ ప్రకటించింది. ఎప్పుడు జమ చేసేదీ స్పష్టత ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ కోరారు. ఇప్పటికే విద్యార్థులు కళాశాల ఫీజులు చెల్లించి ఉంటే వాటిని విద్యార్థులకు తిరిగి చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే మరో దఫా ఉద్యమానికి పిలుపునిస్తామని తెలిపారు.

గీతం విద్యార్థినికి రూ.60 లక్షల గరిష్ట వార్షిక వేతనం

- కొనసాగుతున్న ప్రాంగణ నియామకాలు
- రూ.51 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్‌కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరోసారి ప్రాంగణ నియామకాల్లో మేటిగా నిరూపించుకుంది. ప్రతిష్టాత్మక బహుళజాతి సంస్థల భాగస్వామ్యంతో 2024-25 విద్యా సంవత్సరానికి అత్యధిక గరిష్ట వార్షిక వేతనం రూ.60 లక్షలతో ఒక విద్యార్థిని ఎంపిక కాగా, మరో ఇద్దరు రూ.51 లక్షల గరిష్ట వార్షిక వేతనానికి ఎంపికయ్యారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థిని యర్రం అనూష అట్లాసియన్‌లో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించుకుని, రూ.60 లక్షల వార్షిక వేతనాన్ని పొందనున్నారు. అంతేగాక తన తోటి విద్యార్థిని కొర్రపాటి సమీనాతో కలిసి మైక్రోసాఫ్ట్‌లో రూ.51 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఎంపికైంది. ఈ ప్లేస్‌మెంట్ సీజన్‌లో గీతం విద్యార్థుల విజయం, వారి కృషిని మాత్రమే కాకుండా, బలమైన పరిశ్రమ-విద్యా సంబంధ అనుబంధాలను, అధిక నాణ్యత గల విద్యను అందించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతను తెలుపుతోంది. ఇతర బహుళ జాతి సంస్థల ప్రాంగణ నియామకాల్లోనూ విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు.

నియామకాలు ఆనందాన్నిచ్చాయి : డాక్టర్ మమతా రెడ్డి, కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్

ఈ ఏడాది తమ ప్రాంగణ నియామకాలను అట్లాసియన్, మైక్రోసాఫ్ట్, సిలికాన్ ల్యాబ్స్, పెగా సిస్టమ్స్ వంటి ప్రముఖ బహుళ జాతి కంపెనీలతో ప్రారంభించడం ఆనందంగా ఉందని కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి ప్రస్తుత ప్లేస్‌మెంట్ సీజన్‌పై స్పందించారు. విద్యార్థులు తమ అసాధారణ నైపుణ్యాలను, పరిశ్రమల అవసరాలను తీర్చగలిగే సంసిద్ధతను నిరంతరం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఈ అద్భుతమైన ప్రాంగణ నియామకాల అకడమిక్ ఎక్సలెన్స్ పట్ల యూనివర్సిటీ అంకితభావాన్ని, అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్‌లో విజయవంతమైన కెరీర్ కోసం ఎప్పటికప్పుడు విద్యార్థులను సిద్ధం చేయడంలో దాని నిబద్ధతను చాటి చెబుతున్నాయన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ప్రాంగణ నియామకాల్లో సిలికాన్ ల్యాబ్‌కు రూ.22 లక్షల వార్షిక వేతనంతో ఒక విద్యార్థి ఎంపికయ్యారు. పెగా సిస్టమ్స్‌లో ఏడుగురు విద్యార్థులకు రూ.15.48 లక్షలు, డెలివరూ.. ముగ్గురుకి రూ.12.07 లక్షలు, ఒరాకిల్ ఐదుగురికి రూ.10 లక్షలు, రిలయన్స్ జియో బీపీ ఒక విద్యార్థికి రూ.9 లక్షలు, డెలాయిట్ పీపీవో ఐదుగురికి రూ.8.64 లక్షలు, ఏషియన్ పెయింట్స్ ముగ్గురుకి రూ.8.5 లక్షలు, ఐసీఐసీఐ బ్యాంక్ 14 మందికి రూ.8.29 లక్షలు, నౌకరీ.కామ్ ఒకరికి రూ.7 లక్షలు, పీజీఎస్ ముగ్గురికి రూ.8 లక్షలు, కీలూప్ ఆరుగురికి రూ.7.2 లక్షలు, వయాప్లస్ ఐదుగురికి రూ.7 లక్షలు, హెచ్ అండ్ ఆర్ బ్లాక్ నలుగురికి రూ.5.27 లక్షలు, మ్యూసిగ్మా 17 మందికి రూ.5 లక్షలు, ఈవై జీడీఎస్ 49 మందికి రూ.4.83 లక్షలు, యాక్సెంచర్ 92 మందికి రూ.4.5 లక్షలు, టెక్ మహీంద్రా 85 మందికి రూ.4 లక్షల చొప్పున వార్షిక వేతనాన్ని అందించే ఒప్పందంతో ఎంపికలు జరిగాయి.

నిజమైన ప్రజాస్వామ్యాలు భిన్నంగా పనిచేస్తాయి

- ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్ తీరుపై భారత్ విమర్శలు



న్యూయార్క్ : అసత్యాలు, తప్పుడు ప్రచారానికి పాల్పడేందుకు పాక్ ప్రతినిధి బృందం మరోసారి ఐక్యరాజ్య సమితి ఉన్నత వేదికను ఉపయోగించుకుందని భారత్ తీవ్రంగా విమర్శించింది. జమ్మూ కాశ్మీర్ అంశాన్ని పాకిస్తాన్ మరోసారి ఈ వేదికపై లేవనెత్తడంపై భారత్ తీవ్రంగా ప్రతిస్పందించింది. పార్లమెంట్ సభ్యుడు రాజీవ్ శుక్లా మాట్లాడుతూ, పాక్ ప్రతినిధి బృందానికి ఇదొక అలవాటుగా మారిపోయిందని, భారత్ గురించి తప్పుడు, అసత్య సమాచారం వ్యాప్తి చేస్తోందని విమర్శించారు. ఇటువంటి అసత్యపు ప్రామాణికాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయాలని చూస్తోందని విమర్శించారు. "ఒక విషయం స్పష్టం చేయాల్సి వుంది. నిజమైన ప్రజాస్వామ్యాలు భిన్నంగా పనిచేస్తాయి. ఇటీవల స్వేచ్ఛగా, సక్రమంగా జరిగిన ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్ ప్రజలు రికార్డు సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని గుర్తుచేశారు. ఎవరెంతలా తప్పుడు ప్రచారం చేసినా క్షేత్ర స్థాయిలో వాస్తవాలేవీ మారిపోవని వ్యాఖ్యానించారు. జమ్మూ కాశ్మీర్ గురించి ఎప్పుడూ పాకిస్తాన్ అబద్ధాలను ప్రచారం చేస్తూ వుంటుంది. ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన మూడు దశల ఎన్నికల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య సంస్థల పట్ల తమకు గల విశ్వాసాన్ని పునరుద్ఘాటించారని చెప్పారు. విచ్ఛిన్నకరమైన రాజకీయ ఎజెండా కోసం ఇటువంటి అత్యున్నత వేదికను ఉపయోగించుకోవడానికి బదులుగా మరింత నిర్మాణాత్మకంగా ఈ వేదికను ఉపయోగించుకోవాలని ఆయన పాక్ ప్రతినిధి బృందానికి విజ్ఞప్తి చేశారు. ఐక్యరాజ్య సమితిలోని గ్లోబల్ కమ్యూనికేషన్స్ విభాగం చేపట్టే కార్యకలాపాలు, చొరవలకు భారత్ మద్దతు వుంటుందని శుక్లా పునరుద్ఘాటించారు. ఐక్యరాజ్య సమితి కార్యకలాపాలు, లక్ష్యాల గురించి చైతన్యం కలిగించడం ఈ కమ్యూనికేషన్స్ విభాగం ముఖ్య ఉద్దేశ్యంగా వుంటుంది. ఐక్యరాజ్య సమితి కార్యకలాపాలకు మద్దతును కూడగట్టేందుకు డిజిటల్, సాంప్రదాయ వేదికలతో సహా పలు వేదికలను ఉపయోగించుకుని ప్రచారం చేస్తూ వుంటుంది. ఈ తప్పుడు సమాచారపు వైరస్‌పై తామందరం కలిసి కట్టుగా పోరాడతామని శుక్లా ప్రకటించారు. మరింత సానుకూలమైన, విశ్వసనీయమైన, మెరుగైన ప్రపంచం కోసం పాటుపడతామన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు, జడ్జీల ప్రాసిక్యూట్‌కు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

- మనీలాండరింగ్ నిరోధక చట్టం ఇందుకు అతీతమేమీ కాదు : మాజీ ఐఏఎస్ బీపీ ఆచార్య కేసులో సుప్రీం తీర్పు
- తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులతో ఏకీభవించిన ధర్మాసనం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నప్పుడు ఆరోపించబడ్డ నేరాలకు ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయమూర్తులను ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) లాగే, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) వర్తిస్తుందని తేల్చి చెప్పింది. అందువల్ల ప్రభుత్వ ఉద్యోగులపై పీఎంఎల్ఏ కేసుల దర్యాప్తునకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందేనని పేర్కొంది. రాష్ట్ర మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి లబ్ది చేకూరేలా అప్పటి ఐఏఎస్ అధికారి బిభూ ప్రసాద్ ఆచార్య వ్యవహరించినట్టు ఆరోపణలు ఉన్నాయి. భూమి కేటాయింపుల్లో అధికార దుర్వినియోగం, అనధికార రాయితీలు, ఆస్తులను తక్కువ అంచనా వేయడం, దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర ఆర్థిక నష్టం జరిగినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపించింది. అలాగే పైలావాదేవీలను సులభతరం చేసేందుకు ప్రముఖ వ్యక్తులతో ఆచార్య కుట్ర పన్నారంటూ మనీలాండరింగ్ యాక్ట్ కింద కేసు ఫైల్ చేసింది. పీఎంఎల్ఏ కింద విచారణలో భాగంగా స్పెషల్ జడ్జి ఈడీ దాఖలు చేసిన కంప్లైంట్‌ను పరిగణనలోకి తీసుకుంది. అయితే ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆచార్య తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా సీఆర్‌పీసీ సెక్షన్197 కింద ప్రభుత్వ ఉద్యోగిని ప్రాసిక్యూషన్ చేయాలంటే ముందస్తు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని ఆచార్య తరపు న్యాయవాదులు వాదించారు. అయితే పీఎంఎల్ఏ, సెక్షన్ 65, 71 కింద తమకు ప్రత్యేక అధికారాలు ఉన్నందున ఎలాంటి అనుమతులు అవసరం లేదని ఈడీ వాదించింది. సుదీర్ఘ వాదనల తరువాత 2019 జనవరి 21న తెలంగాణ హైకోర్టు ఆచార్యకు ఊరట కల్పిస్తూ, స్పెషల్ జడ్జీ ఉత్తర్వులను రద్దు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఈడీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ పై బుధవారం జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పీఎంఎల్ఏ యాక్ట్ తమకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తోందని ఈడీ తరపున వాదనలు కొనసాగించారు. ప్రయివేట్ లాభం కోసం అధికారాలను దుర్వినియోగం చేశారని, తద్వారా సెక్షన్ 197 అందించే రక్షణను తాము నిరాకరిస్తున్నట్టు వాదించారు. మనీలాండరింగ్‌కు సంబంధించి పీఎంఎల్ఏ నిబంధనలు ప్రత్యేకమైనందున విచారణకు ముందస్తు అనుమతి లేదని వాదించారు. ఈ వాదనలతో విభేదించిన ధర్మాసనం, తెలంగాణ హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఈడీ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

భూ కబ్జాలకు పాల్పడితే కఠిన శిక్షలు

- ముసాయిదా బిల్లుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం
- సిఆర్‌డిఎ 8,352 చదరపు కిలోమీటర్లకు పునరుద్ధరణ
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు
- కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పురుద్ధరణ
- డ్రోన్ విధానానికి ఓకే



అమరావతి: రాష్ట్రంలో భూ కబ్జాలకు పాల్పడే వారికి ఇకపై కఠిన శిక్షలు పడనున్నాయి. ఈ మేరకు రూపొందించిన ఎపి ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం 1982 నాటి చట్టాన్ని రద్దు చేసి ,దాని స్థానంలో నూతన బిల్లును తీసుకురావాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. భూ కబ్జాలకు పాల్పడే వారికి 10నుంచి 14 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు కబ్జా చేసిన స్థలం విలువతో పాటు నష్టపరిహారాన్ని వసూలు చేసేలా నూతన బిల్లును రూపొందించినట్లు తెలిపారు. దీంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ-సిఆర్‌డిఎ) పరిధిని పూర్వస్థాయికి తీసుకురావాలన్న ప్రతిపాదనను కూడా క్యాబినెట్ ఆమోదించినట్లు మంత్రి చెప్పారు. తొలుత సిఆర్‌డిఎ పరిధిని 8,352 కి.మీగా తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించగా, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 1,069.55 కి.మీకు కుదించిన విషయం తెలిసిందే. తాజా మంత్రివర్గ సమావేశంలో వైసిపి ప్రభుత్వం తీసుకున్న ఆ నిర్ణయాన్ని రద్దు చేసి తిరిగి పూర్వపు స్థాయికి (8,352 కి.మీకు)సిఆర్‌డిఎను విస్తరించాలని నిర్ణయించారు. దీనితో సత్తెనపల్లి మున్సిపాల్టీతో పాట పల్నాడు జిల్లాల్లోని ఆరు మండలాలకు చెందిన 92 గ్రామాలు, బాపట్లజిల్లాలోని 5మండలాలకు చెందిన 62 గ్రామాలు తిరిగి సిఆర్‌డిఎ పరిధిలోకి రానున్నాయి. అదేవిధంగా డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహించే పీఠాపురం నియోజకవర్గ అభివృద్ధికోసం పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి చెందిన కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీని పునరుద్ధరించాలన్న ప్రతిపాదనను క్యాబినెట్ ఆమోదించింది, ఎపి డ్రోన్ పాలసీ 4.0కి మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. రాష్ట్రాన్ని డ్రోన్ హబ్‌గా మార్చేందుకు కర్నూలులో డ్రోన్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎపి డేటా సెంటర్ పాలసీ 4.0ని కూడా మంత్రి మండలి ఆమోదించింది.

మరిన్ని నిర్ణయాలు

- 2014-19 మధ్య కాలంలో జరిగిన 4.45లక్షల అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ.331కోట్లు చెల్లింపు. వడ్డీ చెల్లించాలన్న డిమాండ్ పరిశీలన.
- ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ మొత్తం ఇకపై కళాశాల యాజమాన్యాల అకౌంట్లలో జమ
- 50 ఎకరాల భూముల వరకు ఎపిఐఐసి కేటాయించే విధానం పునరుద్ధరణ


ఏపీలో డీఎస్‌సీ నోటిఫికేషన్ వాయిదా

అమరావతి: ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డిఎస్‌సి నోటిఫికేషన్ వాయిదా పడింది. 16,347 పోస్టుల భర్తీకి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. పోస్టుల రిజర్వేషన్‌కు సంబంధించి ప్రక్రియ పూర్తికాకపోవడంతో నిలిచినట్లు సమాచారం. ఎస్‌సి వర్గీకరణ చేసుకునే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఎస్‌సి వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మాదిగ పోరాట రిజర్వేషన్ సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కలిసి.. ఎస్‌సి వర్గీకరణ చేసి డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరినట్లు తెలిసింది. ఈ అంశంపై విద్యాశాఖతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సిఎం భావిస్తున్నట్లు సమాచారం.

బిజినెస్

ద్రవ్యోల్బణం పెరగొచ్చు

- ఆర్‌బీఐ ఆందోళన



ముంబయి : దేశంలో ద్రవ్యోల్బణం పెరుగనుందని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) అంచనా వేసింది. సెప్టెంబర్‌లో 5.5 శాతంగాయ నమోదు కాగా.. అక్టోబర్‌లో ఇది మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ హెచ్చరించారు. బుధవారం శక్తికాంత మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా ఆర్థిక పరిస్థితుల్లో అస్థిరత నెలకొందన్నారు. కానీ భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకు ఆర్‌బీఐ సమర్థంగా పని చేస్తోందన్నారు. ప్రస్తుత కాలంలో ప్రధానంగా రెండు అంశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఒకటి అమెరికా ఎన్నికల ఫలితాలు కాగా.. మరొకటి ఆర్థిక విధాన మద్దతుకు సంబంధించి చైనా నుంచి ప్రకటనలు వెలువడడటమన్నారు. ఆర్థిక వృద్ధికి ప్రతికూల అంశాల కంటే సానుకూల అంశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. భారత వృద్ధి రేటును పెంచడానికి ఆర్‌బిఐ 70కి పైగా అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుందన్నారు.

ఎంజి విండ్సర్ రికార్డ్ అమ్మకాలు

న్యూఢిల్లీ : జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా తన నూతన కారు ఎండి విండ్సర్ అమ్మకాల్లో రికార్డ్‌ను నమోదు చేసినట్లు తెలిపింది. 2024 అక్టోబర్‌లో 3,116 యూనిట్ల విండ్సర్ అమ్మకాలు చేయగా.. తమ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ కార్లు 30 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది. గతేడాది ఇదే మాసంతో పోల్చితే 31 శాతం వృద్ధితో మొత్తంగా 7,045 యూనిట్ల కార్లను విక్రయించినట్లు తెలిపింది. ఎంజి మోటార్ మార్కెట్లోకి వచ్చిన తర్వాత ఇదే రికార్డ్ విక్రయాలని తెలిపింది.వా

బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి నుంచి కన్షప్షన్ ఫండ్

ముంబయి : బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి బజాజ్ ఫిన్‌సర్వ్ కొత్తఈగా కన్షప్షన్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఇది ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ అని ఆ సంస్థ పేర్కొంది. ఈ కొత్త ఫండ్ నవంబర్ 8న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతుందని.. 22న ముగుస్తుందని తెలిపింది. విస్తృత మార్కెట్‌లతో పోలిస్తే ప్రాథమిక అంశాలు బలంగా ఉన్నందున పెట్టుబడికి ఇది సరైన సమయని బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ నిమేష్ చందన్ పేర్కొన్నారు.

మళ్లీ 80వేల ఎగువన సెన్సెక్స్

ముంబయి : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధిస్తున్నారనే వార్తలతో దేశీయ స్టాక్ మార్కెట్లు కొనుగోళ్ల మద్దతుతో దూసుకుపోయాయి. బుధవారం బిఎస్ఇ సెన్సెక్స్ మళ్లీ 80 వేల మార్కును దాటింది. తుదకు 901.50 పాయింట్లు పెరిగి 80,378కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 271 పాయింట్లు పెరిగి 24,484 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. నిఫ్టీ ఐటి సూచీ దాదాపు నాలుగు శాతం మేర లాభపడింది.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ రియల్‌టైం ట్రాకింగ్ సేవలు

ముంబయి : విదేశాలకు పంపిన డబ్బు కోసం స్విఫ్ట్‌తో కలిసి రియల్ టైం ట్రాకింగ్ సేవలను అందిస్తున్నట్లు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తెలిపింది. ఇది భారత బ్యాంకింగ్‌లోనే తొలిసారి ఆవిష్కరణ అని పేర్కొంది. బ్యాంక్ మొబైల్ అప్లికేషన్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఇది భారతీయ బ్యాంకింగ్ పరిశ్రమలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఆ బ్యాంక్ బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ చిన్మయ్ దోబ్లే పేర్కొన్నారు. సౌకర్యవంతమైన, సమర్థవంతమైన బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడంలో తమ బ్యాంక్ నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు.

ఇజ్రాయిల్ రక్షణమంత్రికి ఉద్వాసన !

ఆకస్మికంగా ప్రకటించిన నెతన్యాహు

- ఆ స్థానంలో విదేశాంగమంత్రి ఇజ్రాయిల్ కట్జ్ నియామకం
- ఇద్దరి మధ్య నమ్మకం కొరవడిందని వ్యాఖ్యలు
- నెతన్యాహు నివాసం వెలుపల నిరసనలు
- ఇజ్రాయిల్‌పై ఆయుధ ఆంక్షలు: ఐక్యరాజ్య సమితికి 52 దేశాల వినతి



గాజా, బీరుట్, జెరూసలేం : పశ్చిమాసియా వ్యాప్తంగా గాజా, లెబనాన్, ఇరాన్‌లపై వరుసగా దాడులు కొనసాగిస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్న వేళ ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రధాని బెంజామిన్ నెతన్యాహు ఆకస్మికంగా ప్రకటించారు. మంగళవారం రాత్రి ఈ మేరకు ప్రకటన వెలువడింది. కొత్త రక్షణ మంత్రిగా విదేశాంగ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ నియమితులు కానున్నారు. గతంలో నెతన్యాహు ప్రత్యర్థి, ఇటీవల ప్రభుత్వంలో తిరిగి చేరిన గైడెన్ సార్ విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా రక్షణ మంత్రిని తొలగించిన వెంటనే నెతన్యాహు నివాసం వెలుపల ఆందోళనకారులు నిరసనలు చేపట్టారు. గాలంట్‌ను తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేలాదిమంది వీధుల్లోకి వచ్చి, రహదారులను దిగ్బంధించారు.

గాజాపై సాగుతున్న దాడుల విషయంలో నెతన్యాహు, గాలంట్ మధ్య తరచుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూ వుండేవి. అయినా గాలంట్‌ను తొలగించే విషయం కాస్తంత వెనుకంజ వేస్తూ వచ్చారు. అయితే తమిద్దరి మధ్య విశ్వాస సంక్షోభం, గణనీయమైన అంతరాలు నెలకొన్నాయని డిస్మిస్ చేసిన సందర్భంగా నెతన్యాహు ప్రకటించారు. "యుద్ధం మధ్యలో వున్నపుడు, గతంలో కంటే ఎక్కువగా పూర్తి స్థాయిలో విశ్వాసం నెలకొనాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. యుద్ధం మొదలైన తొలినాళ్ళలో తమిద్దరి మధ్య అటువంటి విశ్వాసం నెలకొందని, కానీ దురదృష్టవశాత్తూ, కాల క్రమేణా చివరికి వచ్చేసరికి ఈ విశ్వాసం ముక్కలైపోయిందని ఆయన పేర్కొన్నారు. గతేడాది అక్టోబరు 7న దాడుల తర్వాత గాజాపై దాడులు ప్రారంభించిన సమయంలో ఇజ్రాయిల్ నాయకత్వం అంతా సమిష్టిగానే పనిచేసింది. కానీ యుద్ధం ఏడాది కాలంగా కొనసాగుతూ రావడం. పైగా లెబనాన్‌కు పాకడంతో కీలకమైన విభేదాలు తలెత్తాయి. హమాస్‌పై మిలటరీ ఒత్తిడి కొనసాగించాలన్నది నెతన్యాహు ఉద్దేశంగా వుండగా, గాలంట్ మాత్రం మరింత ఆచరణాత్మకమైన వైఖరిని అనుసరిస్తూ వచ్చారు. దౌత్య ఒప్పందం కుదుర్చుకోవాల్సిన పరిస్థితులను మిలటరీ సృష్టించిందని, కాబట్టి ఒప్పందం కుదుర్చుకుని బందీలను స్వదేశానికి తెచ్చుకోవాలని గాలంట్ చెబుతూ వచ్చారు. ఇజ్రాయిల్ భద్రతే ఎప్పటికీ తన జీవిత ధ్యేయంగా వుంటుందని గాలంట్ మంగళవారం నాటి రాత్రి విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

గాజా, లెబనాన్‌ల్లో కొనసాగుతున్న దాడులు

ఉత్తర గాజాలోని బెయిట్ లాహియా పట్టణం, సెంట్రల్ గాజాలోని నుస్రత్ శరణార్థ శిబిరంపై బుధవారం ఉదయం నుండి వరుసగా దాడులు కొనసాగుతున్నాయి. మరోవైపు దక్షిణ లెబనాన్‌లోని టైర్ జిల్లాలో బర్జా పట్టణం సహా పలు పట్టణాలు, గ్రామాల్లో ఇజ్రాయిల్ మిలటరీ దాడులు కొనసాగిస్తోంది. తీర ప్రాంత పట్టణమైన బర్జాలో 20మంది మరణించారని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

52 దేశాల లేఖ

ఇజ్రాయిల్‌పై ఆయుధ ఆంక్షలు విధించాలని ఐక్యరాజ్య సమితిని 52 దేశాలు కోరాయి. ఈ మేరకు టర్కీ నేతృత్వంలో 52 దేశాలు, అరబ్ లీగ్, ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఒఐసి) సంస్థలు భద్రతా మండలికి ఒక లేఖ అందచేశాయి. ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరాలను తక్షణమే నిలిపివేయాలని కోరాయి. అంతర్జాతీయ చట్టాలను పదే పదే ఉల్లంఘిస్తున్న, మానవతా సాయం చట్టాన్ని ఉపేక్షిస్తున్న ఇజ్రాయిల్‌పై చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఇజ్రాయిల్‌పై తక్షణమే చర్యలు తీసుకుని అమాయకులైన ప్రజలను కాపాడాలని ఆ దేశాలు కోరాయి. ఈ మేరకు 52 దేశాలు సంతకాలు చేసిన లేఖను టర్కీ అందచేసింది.

ఇంజినీరింగ్ కాలేజీల ఆగడాలకు చెక్!



సీట్ల పెంపు, కోర్సుల కన్వర్షన్‌కు అడ్డుకట్ట సర్కారు సమాలోచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాల ఆగడాలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇష్టారాజ్యంగా ఇంజినీరింగ్ సీట్లను పెంచుకోవడం, కోర్సుల కన్వర్షన్ చేసుకోవడానికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నది. సీఎస్ఈ వంటి డిమాండ్ ఉన్న కోర్సుల్లో సీట్లను పెంచుకోవడం, మెకానికల్, సివిల్ వంటి కోర్ కోర్సుల్లో సీట్లను తగ్గించుకోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నది. ఈ పద్ధతిలో మార్పు రావాలని సమాలోచన చేస్తున్నది. ఇంజినీరింగ్ కాలేజీల్లో సీఎస్ఈతోపాటు కోర్ కోర్సులను కూడా నడపాలని భావిస్తున్నది. అప్పుడే అన్ని రకాల పరిశ్రమలకు ఉపయోగకరమనీ, విద్యార్థులకూ అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న భావనతో ఉన్నది. అయితే సీట్ల పెంపు, కోర్సుల కన్వర్షన్ ప్రక్రియను జేఎన్టీయూ హైదరాబాద్ నిర్వహించిందన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చింది. కాలేజీలు దరఖాస్తు చేసుకోగానే జేఎన్టీయూ హైదరాబాద్‌లో ఎన్‌వోసీలు ఇచ్చిందని భావించింది. ఆ ప్రక్రియకు చెక్ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఫార్మసీ విభాగంలో అనుసరిస్తున్న పద్ధతినే ఇంజినీరింగ్ కోర్సులకూ వర్తింపచేయాలని ఆలోచిస్తున్నది. అయితే ఇంజినీరింగ్ సీట్లపై గతేడాది ఏఐసీటీఈ ఆంక్షలను సడలించింది. ఒక కోర్సులో ఎన్ని సీట్లయినా పెంచుకునేందుకు కాలేజీలకు అవకాశం కల్పించింది. దీంతో యాజమాన్యాలు ఇదే అదనుగా భావించి సీఎస్ఈ కోర్సులో సీట్లను పెంచుకుని, కోర్ కోర్సుల్లో సీట్లను మూసివేతకు దరఖాస్తు చేసుకున్నాయి. డిమాండ్ ఉన్న సీఎస్ఈలో సీట్లు పెరగడంతోపాటు డిమాండ్ లేని కోర్ కోర్సుల్లో సీట్లుండే అవకాశం లేదు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఈ ప్రక్రియ తీవ్ర దుమారాన్ని రేపింది. కాలేజీ యాజమాన్యాలు తొమ్మిది వేల సీట్లకు దరఖాస్తు చేసుకుంటే జేఎన్టీయూ హైదరాబాద్ ఎన్‌వోసీ ఇచ్చింది. ఏఐసీటీఈ కూడా అందుకు అనుమతించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రక్రియకు అడ్డుకట్ట వేసింది. జేఎన్టీయూ హైదరాబాద్ ఎన్‌వోసీ ఇచ్చినా, ఏఐసీటీఈ అనుమతి ఇచ్చినా సీట్ల పెంపునకు ప్రభుత్వం అంగీకరించలేదు. కాలేజీ యాజమాన్యాలు హైకోర్టు, సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. కోర్టు ఆదేశాలతో అదనపు సీట్లు వచ్చాయి. ప్రవేశాల ప్రక్రియ ముగియడంతో ఎక్కువ మంది విద్యార్థులు వాటిలో చేరలేదు. అయితే వచ్చే విద్యా సంవత్సరం అదనపు సీట్లు భర్తీ అయ్యే అవకాశమున్నది.

ఏఐసీటీఈ అనుమతి కోసం 25 నుంచి దరఖాస్తులు

వచ్చే విద్యాసంవత్సరం (2025-26)లో ఇంజినీరింగ్ కాలేజీలు, కోర్సులకు అనుమతుల కోసం ఏఐసీటీఈ షెడ్యూల్‌ను ఇప్పటికే విడుదల చేసింది. రాష్ట్రంలోని కాలేజీలు ఈనెల 25 నుంచి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. డిసెంబర్ తొమ్మిది వరకు తుది గడువు ఉన్నది. జరిమానాతో వచ్చే ఏడాది జనవరి 18 నుంచి ఫిబ్రవరి రెండు వరకు కాలేజీ యాజమాన్యాలు ఏఐసీటీఈకి దరఖాస్తు చేసుకోవాలి. వచ్చే విద్యాసంవత్సరంలో ఇష్టారాజ్యంగా ఇంజినీరింగ్ కాలేజీలకు సీట్ల పెంపు, కోర్సుల కన్వర్షన్‌కు ఎన్‌వోసీలు జారీచేయకుండా జేఎన్టీయూ హైదరాబాద్‌ను ప్రభుత్వం అప్రమత్తం చేసే అవకాశమున్నది. ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఇష్టమొచ్చినట్టు అనుమతులిచ్చే పద్ధతి లేదు. ముందుగా ప్రభుత్వం, వర్సిటీ ఎన్‌వోసీలు ఇస్తేనే ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతులిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నది. ఇదే విధానాన్ని ఇంజినీరింగ్ సీట్ల పెంపు, కోర్సుల కన్వర్షన్‌కు వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేస్తున్నట్టు తెలిసింది.

విద్యార్థులకు మంచి భోజనం పెట్టలేరా?

- ప్రభుత్వానికి మాజీమంత్రి హరీశ్‌రావు ప్రశ్న

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గురుకుల పాఠశాలల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడంపై మాజీ మంత్రి టీ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 60 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలైన ఘటన మరువకముందే, తాజాగా మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరో ఘటన జరగటం దారుణమని విమర్శించారు. 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన ఘటన బాధ కలిగిస్తున్నదని చెప్పారు. వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం శోచనీయ మన్నారు. విద్యార్థుల ప్రాణాలంటే ప్రభుత్వానికి పట్టింపు లేదా అని ప్రశ్నించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదని ఆరోపించారు. చదువుకోవడానికి పాఠశాలలకు వెళ్తే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రావడం అత్యంత హేయమని తీవ్రంగా ఆక్షేపించారు.

పెండింగ్ వేతన సవరణను సెటిల్ చేయాలి

- ఫ్యామిలీ పెన్షన్‌ను 30 శాతానికి పెంచాలి : ప్రభుత్వ రంగ బీమా కంపెనీ జాయింట్ ఫోరం ధర్నాలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఫ్యామిలీ పెన్షన్‌ను 30 శాతానికి పెంచాలనీ, 2022 ఆగస్టు ఒకటో తేదీ నుంచి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను వెంటనే సెటిల్ చేయాలని నేషనల్, న్యూ ఇండియా, ఓరియంటల్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీల్లో పనిచేస్తున్న ఆఫీసర్లు, ఉద్యోగుల జాయింట్ ఫోరం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్‌జీఐఈ ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, జీఐఈఏఐఏ హైదరాబాద్ బ్రాంచి ప్రధాన కార్యదర్శి శివశంకర్, జీఐపీఏ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్‌రెడ్డి, హెచ్ఆర్‌జీఐఈఏ ప్రధాన కార్యదర్శి వై.సుబ్బారావు, ఓఐసీఓఏ అధ్యక్షులు సబింద్రసింహా, ఎన్ఐసీఓఏ అధ్యక్షులు శశికాంత్, ఎన్ఐఏఓఏ అధ్యక్షులు ఎ.నారాయణరావు, తదితరులు ప్రసంగించారు. యాజమాన్యం వాటాను ఎన్‌పీఎస్ ఉద్యోగులకు 14 శాతం పెంచాలనీ, పెన్షన్ అప్డేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. ఉద్యోగులందరికీ 1995 పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలను బలోపేతం చేసి పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కులగణనపై అనవసర వాదనలు వద్దు

- ఏలేటికి మహేష్‌కుమార్‌గౌడ్ సూచన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కులగణనపై అనవసర వాదనలు తీసుకరావద్దని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ బీజేపీపక్ష నేత మహేశ్వర్‌రెడ్డికి సూచించారు. రోజు రోజుకు ఏం మాట్లాడుతున్నారో మీకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఈమేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ నేత బండి సంజయ్‌కుమార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటే ఆయన్ను పదవి నుంచి తొలగించారని విమర్శించారు. ఆ తర్వాత ఆ పదవిని అగ్రవర్ణాలకు కట్టబెట్టారని విమర్శించారు. పార్టీ అధ్యక్షులు, బీజేఎల్పీ నేత అగ్రవర్ణాల వారికే ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీది ఏ కులమని అడగటం కాదు...దమ్ము ధైర్యం ఉంటే ఆ మాట మోడీని అడగాలని ఏలేటికి సవాల్ విసిరారు. 2025లో చేపట్టే జనగణనలో ఓబీసీ గణన అంశం కూడా చేర్చమని అడగాలని సూచించారు. అప్పుడు రాహుల్ గాంధీది ఏ కూలమో తెలుస్తుందని చెప్పారు. బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే తపన రాహుల్‌గాంధీకి ఉందన్నారు. బీజేఎల్పీ పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియక ఆయన తికమకగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అందరూ ఒప్పుకునే నాయకుడు రాహుల్ గాంధీ అని గుర్తు చేశారు.

తెలంగాణలో వంద అడుగుల ఎన్టీఆర్ విగ్రహం

- టీడీ జనార్ధన్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రముఖ సినీ నటుడు, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వందల అడుగుల విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, మీడియా ఇన్‌చార్జి టీడీపీ ప్రకాష్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లోని తనను కలిసిన విలేకర్లతో వారు మాట్లాడారు. ఎన్టీఆర్ విగ్రహానికి హైదరాబాద్‌లో స్థలాన్ని ఇంకా గుర్తించలేదనీ, గుర్తించిన తర్వాత అన్ని వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. విగ్రహం ఏర్పాటు చేయాలని పార్టీ సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు వారు చెప్పారు.

విదేశాల్లో ఉద్యోగాల పేరిట

- మోసగించిన ఇద్దరు ఛీటర్ల అరెస్ట్ : సీఐడీ వెల్లడి

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

విదేశాల్లో ఉద్యోగాలిప్పిస్తామంటూ పలువురిని మోసగించిన అబ్రాడ్ వీసా కంపెనీకి చెందిన ఇద్దరిని సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. సీఐడీ డీజీపీ షికా గోయెల్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన కమలాకర్‌కు మాల్టా దేశంలో ఉద్యోగం కల్పిస్తామంటూ కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన అబ్రాడ్ వీసా సంస్థ నిర్వాహకులు గంటా అనిల్, గంటా సునీల్ లు హామీ ఇచ్చారు. ఈ మేరకు కమలాకర్ నుంచి రూ.8 లక్షలను జాబ్ ప్రాసెసింగ్ ఫీజు పేరిట వసూలు చేశారు. దీంతో వారిచ్చిన ఉద్యోగ పత్రాలను తీసుకొని మాల్టా వెళ్లిన కమలాకర్‌కు.. చుక్కెదురైంది. అసలు అక్కడ నిర్వాహకులు చెప్పిన విధంగా ఎలాంటి సంస్థా లేకపోగా.. నకిలీ వీసాపై వచ్చారంటూ అక్కడి అధికారులు కమలాకర్‌ను వెనక్కి పంపించారు. దీంతో కమలాకర్ తనకు జరిగిన మోసంపై కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఆ కేసు తర్వాత సీఐడీ ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగానికి బదిలీ అయింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన సీఐడీ అధికారులు.. అబ్రాడ్ వీసా సంస్థ.. కమలాకర్‌నేగాక మరికొందరినీ విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసగించిందని కనిపెట్టారు. ఒక్కో బాధితుడి నుంచి రూ.5 లక్షల మేరకు జాబ్ ప్రాసెసింగ్ ఫీజు పేరిట వసూలు చేసి మోసగించిందని దర్యాప్తులో తేల్చారు. దీంతో గంటా సునీల్ కుమార్‌తో పాటు శ్రీవాత్సవ అనే మహిళను అరెస్ట్ చేశారు.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయభేరి

ప్రపంచ గమనం

నెల్లూరు నరసింహారావు

డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా విజయాన్ని సాధించాడు. గత అధ్యక్ష ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయిన నాలుగేండ్ల తర్వాత ఊహాతీత రీతిలో ఆయన పునరాగమనం చేశాడు. దీన్ని ట్రంప్ విజయం అనటం కంటే డెమోక్రాటిక్ పార్టీ ఘోర పరాజయం అనటం సబబుగా ఉంటుంది. దేశ ప్రజలను నిట్టనిలువునా చీల్చిన ఎన్నికల ప్రచారం తర్వాత 78 ఏండ్ల ట్రంప్ అధ్యక్ష పదవిని గెలవడానికి అవసరమైన 270 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లను సాధించాడు. దీంతో బుధవారం వైట్ హౌస్ తిరిగి అతని స్వాధీనమైంది. మొత్తం ఓట్ల పరంగా చూసుకుంటే ట్రంప్‌కు హారిస్ కంటే 50 లక్షలకు మించిన ఆధిక్యం ఉంది (ఈ వ్యాసం రాసే సమయానికి ఓట్ల లెక్కింపు పూర్తి కాలేదు).

"అమెరికా మాకు అపూర్వమైన, శక్తివంతమైన ఆదేశాన్ని ఇచ్చింది" అని ట్రంప్ బుధవారం తెల్లవారుజామున ఫ్లోరిడాలోని పామ్ బీచ్ కౌంటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్సాహంతో ఉరకలేస్తున్న తన మద్దతుదారులను ఉద్దేశించి అన్నాడు.

గత ఎన్నికల్లో మోసం జరిగిందని అతను చేసిన వాదనలు, 2020 ఓటమిని తిప్పికొట్టడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా జనవరి 6, 2021న అమెరికా రాజధానిపైన దాడి చేయడానికి మద్దతుదారులను నడిపించిన తర్వాత ట్రంప్ రాజకీయ జీవితం ముగిసినట్టు కనిపించింది. అయితే అతను తన రిపబ్లికన్ పార్టీలోని సవాళ్ళను అధిగమించి ప్రజలను, కునారిల్లుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ, అక్రమ వలసల చుట్టూ సమీకరించి డెమోక్రాటిక్ అభ్యర్థి కమలా హారిస్‌ను ఓడించాడు.

రిపబ్లికన్ పార్టీ అమెరికా సెనేట్‌లో మెజారిటీని గెలుచుకుంది. అయితే ప్రస్తుతం రిపబ్లికన్‌లు స్వల్ప మెజారిటీని కలిగి ఉన్న ప్రతినిధుల సభ నియంత్రణ కోసం జరిగిన పోరాటంలోనూ విజయానికి కేవలం 15స్థానాల చేరువలో ఉన్నారు (ఫలితాలు వెలువడవలసిన స్థానాలు 50కి పైగా ఉన్నాయి). అలాగే 11 గవర్నర్ పదవులకు జరిగిన ఎన్నికల్లో 8 గవర్నర్ పదవులను రిపబ్లికన్లు కైవసం చేసుకున్నారు. ట్రంప్ విజయం తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రధాన స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. డాలర్ విలువ 2020 తర్వాత ఇంతగా ఎన్నడూ పెరగలేదు.

రాయిటర్స్/ఇప్సోస్ ఒపీనియన్ పోల్స్ ప్రకారం, ఓటర్లు ఉద్యోగాల కల్పన, ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడం అమెరికా ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన



సమస్యగా గుర్తించారు. అత్యధిక స్టాక్ మార్కెట్లు, వేగంగా పెరుగుతున్న వేతనాలు, తక్కువ నిరుద్యోగం ఉన్నప్పటికీ అధిక ధరల కారణంగా చాలా మంది అమెరికన్లు నిరాశకు గురయ్యారు. అధ్యక్షుడు జో బైడెన్‌కు పరిపాలనలో సామర్థ్యం కొరవడటంతో ఎక్కువ మంది ఓటర్లు ఈ సమస్యను పరిష్కరించడానికి హారిస్ కంటే ట్రంప్‌ను విశ్వసిస్తున్నారని చెప్పారు.

హిస్పానిక్స్ సాంప్రదాయకంగా డెమోక్రటిక్ ఓటర్లు తక్కువ ఆదాయం గల కుటుంబాలు ద్రవ్యోల్బణంతో తీవ్రంగా దెబ్బతినటంతో అవి ట్రంప్ ఎన్నికల విజయానికి ఆజ్యం పోశాయి. గ్రామీణులు, శ్వేత జాతీయులు, కళాశాలయేతర విద్యావంతులైన వారు ట్రంప్ మద్దతుదారులుగా మారారు. తక్కువ ఆమోదం రేటింగ్ ఉన్నప్పటికీ ట్రంప్ విజయం సాధించాడు. రెండుసార్లు అభిశంసనకు గురై, నాలుగుసార్లు నేరారోపణకు గురయ్యాడు. మేలో, పోర్న్ స్టార్‌కు డబ్బు చెల్లింపులను కప్పిపుచ్చడానికి వ్యాపార రికార్డులను తప్పుదారి పట్టించినందుకు ఆయనను న్యూయార్క్ జ్యూరీ దోషిగా నిర్ధారించింది.

డోనాల్డ్ ట్రంప్ విజయం అమెరికా వాణిజ్య విధానం, వాతావరణ మార్పు విధానాలు, ఉక్రెయిన్‌లో యుద్ధం, అమెరికన్ల పన్నులు, వలసలపై ప్రధాన ప్రభావాలను కలిగి ఉంటుంది. అతని టారిఫ్ ప్రతిపాదనలతో చైనాతోను, అమెరికా మిత్రదేశాలతో కూడా వాణిజ్య యుద్ధాలు చెలరేగుతాయి. అయితే కార్పొరేట్ పన్నులను తగ్గించడానికి, సరికొత్తగా కోతలను అమలు చేయడానికి అతను ఇచ్చిన హామీలు అమెరికా రుణాన్ని పెంచగలవని ఆర్థికవేత్తలు అంటున్నారు.

దేశంలో అక్రమంగా వలస వచ్చిన వారిని లక్ష్యంగా చేసుకుని సామూహిక బహిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని ట్రంప్ ప్రచారం చేశాడు. తాను నమ్మకద్రోహులుగా భావించే సివిల్ సర్వెంట్లను తొలగించే అధికారాన్ని కోరుకుంటున్నట్టు ఆయన చెప్పాడు. అతని ప్రత్యర్థులు అతను న్యాయ శాఖ, ఇతర ఫెడరల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను రాజకీయ ఆయుధాలుగా మార్చుకుంటారని భయపడుతున్నారు.

2017-2021 వరకు వైట్‌హౌస్‌ను ఆక్రమించిన ట్రంప్‌ను ఓడించడానికి లేదా ఆర్థిక వ్యవస్థ, ఇమ్మిగ్రేషన్ గురించి ఓటర్ల ఆందోళనలను తగ్గించడానికి, తగిన మద్దతును పొందడంలో అభ్యర్థిగా వైస్ ప్రెసిడెంట్ హారిస్ 15 వారాల ప్రచారంలో విఫలమయింది. ట్రంప్ నియంత్రణ లేని అధ్యక్ష అధికారాన్ని కోరుకుంటున్నాడని, ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఉందని హారిస్ హెచ్చరించింది. ఎడిసన్ రీసెర్చ్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, దాదాపు మూడొంతుల మంది ఓటర్లు అమెరికన్ ప్రజాస్వామ్యం ముప్పులో ఉందని భావించారు. అయితే వివిధ వివాదాస్పద విషయాలు ప్రజలను పూర్తిగా పోలరైజ్ చేశాయి.

చట్టపరమైన సమస్యలు, వివాదాలు ఉన్నప్పటికీ, వైట్ హౌస్ నుంచి నిష్క్రమించిన తర్వాత రెండవసారి గెలిచిన రెండవ మాజీ అధ్యక్షుడు ట్రంప్ మాత్రమే. మొదటివాడు గ్రోవర్ క్లీవ్‌ల్యాండ్. అతను 1885, 1893లో అధ్యక్షునిగా పనిచేశాడు. హుష్ మనీ కేసులో ట్రంప్ దోషిగా తేలిన రెండు నెలల తర్వాత, పెన్సిల్వేనియాలో జూలైలో జరిగిన ప్రచార ర్యాలీలో అతని కుడి చెవికి బుల్లెట్ తగిలి రాజకీయ హింస గురించి భయాందోళనలను పెంచింది. అతనిపైన ఫ్లోరిడా గోల్ఫ్ కోర్స్‌లో సెప్టెంబరులో మరో హత్యాయత్నం విఫలమైంది. జూలై షూటింగ్ జరిగిన ఎనిమిది రోజుల తర్వాత, 81 ఏండ్ల బైడెన్ ట్రంప్‌తో చర్చ సందర్భంగా పేలవమైన ప్రదర్శన కారణంగా కమలా హారిస్ డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మారింది.

హారిస్ కొన్ని వారాల వ్యవధిలో ప్రచారాన్ని మౌంట్ చేయడానికి పోటీ పడటంతో నిరాశాజనకమైన డెమోక్రాట్‌లను పునరుజ్జీవింపజేసింది. ఒపీనియన్ పోల్స్‌లో ట్రంప్ ఆధిక్యంలో ఉన్న ఘనతను తుడిచివేసేటప్పుడు ఆమె మూడు నెలల కంటే తక్కువ వ్యవధిలో 1 బిలియన్ కంటే ఎక్కువ వసూలు చేసింది. ట్రంప్ కోసం ఓటర్లను సమీకరించేందుకు 100 మిలియన్ల కంటే ఎక్కువ ఖర్చు చేసిన ప్రపంచంలోని అత్యంత ధనవంతుడు ఎలన్ మస్క్ జోక్యంతో హారిస్ పాక్షికంగా ఆర్థిక సమస్యను ఎదుర్కొంది. ట్రంప్ అనుకూల సందేశాలను విస్తరించడానికి మస్క్ తన సోషల్ మీడియా సైట్ ఎక్స్‌ని ఉపయోగించాడు.

ప్రచారం ముగియడంతో, ట్రంప్‌ను తిరిగి ఎన్నుకోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అమెరికన్లను హెచ్చరించడంపై హారిస్ ఎక్కువగా తన దృష్టిని సారించింది. అసంతృప్తి చెందిన రిపబ్లికన్‌లను చేరదీసింది. ట్రంప్‌ను "ఫాసిస్ట్"గా అభివర్ణించిన అతని మాజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, రిటైర్డ్ మెరైన్ కార్ప్స్ జనరల్ జాన్ కెల్లీతో సహా పలువురు మాజీ ట్రంప్ అధికారుల వ్యాఖ్యలను ఆమె హైలైట్ చేసింది. ఎన్నికల మోసం, వలస వ్యతిరేక ప్రచారం, తన రాజకీయ ప్రత్యర్థులపై రాక్షసత్వానికి సంబంధించిన తప్పుడు వాదనలను బట్టి ట్రంప్ విజయం అమెరికన్ సమాజంలో చీలికలను విస్తృతం చేస్తుందని ఓటరు ప్రవర్తన, పార్టీ రాజకీయాలపై అధ్యయనం చేసే ఎమోరీ విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ అలాన్ అబ్రమోవిట్జ్ అన్నాడు.

తన పదవీకాలంలో ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌ను పునర్నిర్మిస్తామని ట్రంప్ ప్రతిజ్ఞ చేశారు, ఇందులో తాను నమ్మకద్రోహులుగా భావించే సివిల్ సర్వెంట్లను తొలగించడం, తన రాజకీయ శత్రువులపై దర్యాప్తు చేయడానికి ఫెడరల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను ఉపయోగించడం, అటువంటి ఏజెన్సీలను స్వతంత్రంగా ఉంచే దీర్ఘకాల విధానాన్ని ఉల్లంఘించడం వంటివి ఉన్నాయి.

2024 ఓటును కాంగ్రెస్ జనవరి 6, 2025న ధృవీకరించిన తర్వాత, ట్రంప్, అతని ఇన్‌కమింగ్ వైస్ ప్రెసిడెంట్, సెనేటర్ జేడీ వాన్స్, జనవరి 20న ప్రారంభోత్సవం రోజున పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. రెండేండ్ల సుదీర్ఘ ప్రచారంలో ట్రంప్ తన అడ్మినిస్ట్రేషన్ సిబ్బందిని నియమించడంలో వ్యక్తిగత విశ్వాసానికి ప్రాధాన్యత ఇస్తానని సంకేతాలిచ్చాడు. అతను మస్క్, మాజీ అధ్యక్ష అభ్యర్థి రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్, ఆసక్తిగల మద్దతుదారులకు తన పరిపాలనలో పాత్రలను వాగ్దానం చేశాడు.